
నవయుగ

జనవరి '48



ఆంధ్ర యువజన **నవయుగ** [illegible] మాస పత్రిక

సంపుటి 1 — 1948 జనవరి — సంచిక 11

★ సంపాదకీయం

అనంతపూరు విద్యార్థులపై లాఠీచార్జి

గుంటూరు విద్యార్థులపై పోలీసులు జరిపిన అమానుష లాఠీచార్జీల విషయం ఆంధ్రవిద్యార్థి, యువజన లోకం మరువకముందే అకారణంగా అన్యాయంగా అనంతపురంలో విద్యార్థులపై పోలీసులుపడి చావమోదినట్లు, కొందరు విద్యార్థులకు ప్రాణాపాయమైన దెబ్బలు తగిలినట్లువార్తలువచ్చాయి ఈలాఠీచార్జీవెనుకనున్న చరిత్ర ఏమిటి ?

అనంతపురంలో డిశంబరు 6,7,8 తేదీలలో స్థానికంగా ఫుట్‌బాలు పందెములు జరుపబడ్డాయి. ఈ పందెములలో మద్రాసు టీము, కాలేజీ విద్యార్థుల టీములు పోటీలలో ఆడు సందర్భంలో మధ్యవర్తి (umprie) స్థానిక విద్యార్థి టీముకు అన్యాయం జేయుట జరిగింది. చూట్టూయున్న వేలకొలది ప్రేక్షకులు, విద్యార్థులు మధ్యవర్తి యొక్క యీ పక్షపాతాన్ని విరశించారు. విద్యార్థుల టీమ్‌కు న్యాయం కలుగజేయ మన్నారు. ఈ పోటీలను నడుపుతున్న క్లబ్బు కార్యదర్శి (Atheltic Club Secretary) అతనికి అండ నిలబడే కాలేజీ డ్రిల్లు మాస్టరు పోలీసులను ఆటస్థలంలోనికి రప్పించి విచ్చలవిడిగా విద్యార్థులను లాఠీలతో మోదించారు తాము జేసిన అన్యాయాన్ని బట్టబయలు జేసినందుకు ఉన్న ఉక్రోషాన్నంతటినీ పోలీసుల సాయంతో యీ మురా తీర్చుకొన్నారు.

ఈఘటన పట్టణంలోనేగాక అనంతపురం జిల్లా అంతటిలోను తీవ్రసంచలనాన్ని కల్గించింది. అనవసరంగా ఎట్టిహెచ్చరికా లేకనే చేయబడ్డ ఈ లాఠీచార్జీకి కారకులైన వాండ్లను శిక్షించవలయునని విద్యార్థులు ఆందోళన ప్రారంభించారు. వెనుకటి విభేదాలను మరచి ఐక్యకార్యాచరణ సమితి నొకదానిని ఏర్పరచి అందులో విద్యార్థి ఫెడరేషను,విద్యార్థి కాంగ్రెసు కార్యకర్తలు భుజంభుజంకలిపి కృషి చేస్తున్నారు, విద్యార్థులయొక్క యీఐక్యాందోళనను జిల్లాలోని అన్నిపార్టీల నాయకులు బలపర్చారు, నేరస్థులను శిక్షింపమనిప్రకటించారు.

తమ న్యాయమైన కోర్కెలీడేరేవరకు విశ్రమించమని విద్యార్థులు శపథం పూనారు. ప్రభుత్వం యీ లాఠీచార్జీ ఉదంతమునకు కారకులయినవారిని శిక్షించుటకు అనధికార కమిటీని ఏర్పరచవలయునని, కాలేజీ డ్రిల్లుమాస్టరును, క్లబ్బుసెక్రటరీని శిక్షించవలయునని పట్టణ విద్యార్థులేగాక వివిధపార్టీల నాయకులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు

నేడు విద్యాలయాలలో నిరంకుశాధికారుల ప్రోద్బలంతోను, తప్పుడురిపోర్టులతోను పోలీసులను విచ్చలవిడిగా ప్రయోగించడం, తద్వారా విద్యాలయాల పవిత్రతనే నిర్మూలించడం జరుగుతోంది. ఇప్పటికైనా మద్రాసు ప్రభుత్వము కదలి అనంతపూరు లాఠీచార్జీకి కారకులైన వ్యక్తులను శిక్షించాలని, క్లబ్బు సెక్రటరీ, డ్రిల్లు మాస్టర్లకు తగిన శిక్షను విధించాలనీ కోరుతున్నాం.

న్యాయంకోసం; అన్యాయాన్ని ఎదిర్చి ఐక్యతతో ఆందోళన జేయుచున్న అనంతపురం విద్యార్థి సోదరుల ఐక్యాందోళనను బలపర్చి ప్రభుత్వం యీ సమస్యపై వెంటనే కదలునట్లు ఆందోళన జేయవలసినదిగా ఆంధ్ర విద్యార్థి, యువకులకు విజ్ఞప్తి జేయుచున్నాము.

"పీపుల్సుఏజ్" పై నిషేధాజ్ఞ

భారత కమ్యూనిస్టుపార్టీ వార పత్రిక 'పీపుల్సుఏజ్' మతకలహాలకు సంబంధించిన ఏ వార్తలనూ ప్రకటించరాదని బొంబాయి ప్రభుత్వం ఒక ఆంక్షను జారీజేసింది ఈ నిర్బంధాజ్ఞను జారీజేస్తూ రాష్ట్రంలో "శాంతి రక్షణలను" దృష్టియందిడుకొని యిట్టి చర్య తీసుకొనబడవలసి వచ్చినదని; 'పీపుల్సు ఏజ్' పత్రిక వ్యాసాలు, వార్తలు మతద్వేషాన్ని రెచ్చగొట్టేవిగా నున్నవనీ బొంబాయి ప్రభుత్వ మారోపించింది.

"శాంతి, భద్రతల" పేరుతో సోదర పత్రిక ప్రచురణ హక్కులను తిరస్కరించిన బొంబాయి ప్రభుత్వ చర్యను పత్రికా స్వాతంత్ర్యంపై గొడ్డలిపెట్టుగా భావిస్తున్నాము. 'పీపుల్సు ఏజ్' పత్రికయొక్క బద్ధ విరోధులు కూడా యీ పత్రిక మతకలహాల వ్యాప్తికి తోడ్పడే వార్తలను ప్రకటిస్తుందని నిందించలేరు. దేశంలో మరి యేయితర పత్రికకన్నగూడ 'పీపుల్సుఏజ్' పత్రిక మతతత్వవాదుల చర్యలను, మతకలహాల వెనుక దాగియున్న సంస్థానాధీశుల, పెట్టుబడిదారుల, లంచగొండ్ల పాత్రలను నిత్యం ప్రజలకు బహిర్గతంచేస్తూ వచ్చింది. 'పీపుల్సు ఏజ్' పత్రిక దేశంలో మరియేయితర పత్రికా ప్రకటించని వివరాలతో మతతత్వవాదులు, సంస్థానాధీశులు, సామ్రాజ్యవాదులకు బంట్లు అభివృద్ధికరమైన నెహ్రూప్రభుత్వాన్ని కూలద్రోయుటకు పన్నిన కుట్రలను బయటపెట్టింది ఇదే కాలంలో 'పీపుల్సు ఏజ్' పత్రిక దేశంలో మతసామరస్యం కొరకు శక్తికొలదీ కృషిజేస్తూ యితర పత్రికలకు ఆదర్శప్రాయమైంది.

'పీపుల్సు ఏజ్' నిత్యం యీ స్వలాభపరుల, ప్రజావ్యతిరేకుల చర్యలను ప్రజలముందుంచటం ప్రభుత్వయంత్రంలోని అభివృద్ధినిరోధకులను ఉగ్రులనుజేసింది. 'పీపుల్సు ఏజ్' పత్రిక ప్రకటన నిరాటంకంగా సాగుటయన్న తమ అస్థిత్వానికే భంగమని యీమురా గుర్తించింది, తమ పలుకుబడినంతా అధికారంలోనున్న కాంగ్రెస్ మంత్రివర్గంపై వినియోగించి ఆచరణలో 'పీపుల్సు ఏజ్'ని నిషేధించినంత పనిజేయు నేటిఆంక్షను ప్రభుత్వముచే పత్రికా నిర్వాహకులకుయీవర్గంఅందింపచేయగల్గింది, తద్వారా తమ ప్రజావ్యతిరేక చర్యలను ప్రజల

(మిగతా 8 వ పేజీలో)

" మాతృదేశానికి మీరే మహత్తర సంపత్తి -

యుగోస్లావియా బాల

యుగోస్లావియాలో మేము చూచిన వాటిల్లో చెప్పుకోదగిన దృశ్యం 'పయినీరు నగరం' ఒకటి ఇది బెల్‌గ్రేడుకు (యుగోస్లావియా ముఖ్యపట్టణం) పదిమైళ్ళల్లో నిర్మింపబడింది. దీనిని నడిపేవారంతా పిల్లలే! పదిమంది ఉపాధ్యాయుల, యువజన నాయకుల నాయకత్వం క్రింద వీరు పనిచేస్తారు. వీరంతా ఏడేళ్ళనుంచీ పద్నాలుగేళ్ళలోపు బాలబాలికలే! (ఈవయస్సులో ఉన్నవారినే పయినీర్లంటారు) వేసవి సెలవుల్లో బెల్‌గ్రేడులోని వివిధ పాఠశాలలనుంచి 270–300 మంది బాలబాలికలు జట్లు జట్లుగావచ్చి యిక్కడ కాలక్షేపం జేస్తూంటారు. ఒక్క ధనవంతుల బిడ్డలు మాత్రం కొద్దిగ డబ్బు చెల్లించుకోవాల్సి వుంటుంది, మిగతావారెవ్వరూ దమ్మిడీకూడా కట్టనక్కర్లేదు తల్లిదండ్రులు తమ బిడ్డల్ని చూసుకోవాలంటే ప్రతి గురు, శనివారాల్లోనూ రావచ్చు..

1947 సెప్టెంబరు 5 వ తేదీన మేమీ నగరము చూశాం. నగరంలోకి ప్రవేశించటానికి గేటు దగ్గరకు వచ్చామో లేదో అప్పుడే మమ్మల్ని ఇద్దరు 'పోలీసు'లడ్డుకొట్టారు ఆ యిద్దరూ ఎవరో తెలుసా! తొమ్మిదేళ్ళ వయస్సున్న ఇద్దరు బాలబాలికలు, మమ్మల్ని చూడగానే ఆ యమ్మాయి గబగబా లోపలికి పరుగెత్తి చిటికలో తిరిగి వచ్చి మేము లోపలికి పోవచ్చని చెప్పింది. గేటుకు ఎడమప్రక్కన దగ్గరలో ఒక రంకుల రాట్నము వుంది దానికి ఎదురుగా పోస్టాఫీసు. అక్కడినుంచి ఒక్క యుగోస్లావియా దేశానికేగాక, ఇతరదేశాలకుకూడా మేం ఉత్తరాలు వేసుకోవచ్చని సగర్వంగా చెప్పింది. పన్నెండేళ్ళపిల్ల పోస్టుమాష్టరుగారు! నేను ఒకకార్డు కొని ప్రేగ్‌లోవున్న విమలకు వ్రాశాను నాపర్యటనానంతరం తిరిగి బెల్‌గ్రేడ్ వచ్చేసరికి నా ఉత్తరానికి జవాబు వచ్చింది. తర్వాత మేము 'పయినీర్ సిటీ' వార్తాపత్రిక చూశాం అచ్చువేయటానికి రెండు చేతియంత్రాలూ, కూర్పుకు అవసరమైన ఇతరసామగ్రి అంతా వున్న ప్రెస్ వుంది కూర్పు, ముద్రణా అంతా పిల్లలే! దీనిపై ప్రెస్ కార్మికయువకులు అజమాయిషీ తీసుకుంటారు. పత్రికలో ప్రధాన వ్యాసాలన్నీ పిల్లలే వ్రాస్తారు అక్కడినుంచి ఈనగర నిర్వాహకుల కార్యాలయానికి వెళ్ళాం. ఇక్కడ నగరనాయకులంతా రౌండుటేబిలు సమావేశమయ్యారు వీరందరినీ ఆ నగరవాసులు ఎన్నుకున్నారు. వీరంతా ఆనగరానికి సంబంధించిన సమస్యలపై తీవ్రంగా చర్చించి ప్లానులు వేస్తున్నారు బల్లమీద పిల్లలు వర్కుషాపులలో తయారుచేసిన నమూనా ఆటవస్తువులూ, ట్రాక్టర్లూ, విమానాలూ ఉన్నాయ్ ఈపట్టణానికి కావలసిన పరికరాలన్నీ 'రకోలిక్ కర్మాగారం' నుంచి వస్తాయ్. యుగోస్లావియా చరిత్రలో మొట్టమొదటి సారిగా ఈఫ్యాక్టరీయే ట్రక్కులు తయారుచేస్తోంది ఈనగరానికి ఒక బహిరంగ ప్రదర్శనాలయం వుంది ఇక్కడ వారానికి రెండుసార్లు ప్రదర్శనాలిస్తారు నగరం నడిబొడ్డులో 500 మంది ప్రేక్షకులకు సరిపోయే అందమైన 'వైజ్ఞానిక

రచన
సత్యపాల్ డాంగ్

భవనం' ఉంది సినిమా, నాటకం, డ్యాన్సులు, పాటలూ మొదలైన వివిధవైజ్ఞానిక కార్యకలాపాలూ ఇక్కడ జరుగుతుంటాయి ఒకగోడమీద "పిల్లలకు గొప్పమిత్రుడైన మార్షల్ టిటో వర్థిల్లాలి!" అని వ్రాసిన పెద్దప్లేకార్డు ఉంది. హాలునుంచి సహపంక్తిభోజనశాలకు ఒక దర్వాజావుంది. ఒక్క వంటతప్ప, వడ్డనమొదలైన భోజనపు ఏర్పాటులన్నీ పిల్లలేచూసుకుంటారు. 'బియోగ్రాడ్' అనే పెద్ద ఓడనమూనా ఒకటి చూశాం. ఈఓడని వియన్నావద్ద మిత్రమండలి చాలాకాలం ఆపటంవల్ల ఎంతో నష్టపడింది. ఈనమూనా బెల్‌గ్రేడ్ షిప్‌యార్డు నుంచి ఈ నగరానికి బహుమానంగా వచ్చింది మేము ఇట్లా తిరుగుతున్నాం. ఒకచోట 50 మంది బాలబాలికలు నవ్వుతూ కేరుతూ పాటలుపాడుకుంటూ నృత్యం చేస్తున్నారు. నిరభ్యంతరంగా మమ్మల్ని కూడా వాళ్ళతో కలుపుకున్నారు. అడ్యాన్సు చేయటంలో మేం తప్పటడుగు వేస్తుంటే వాళ్ళు ఆనందంతో గంతులేసేవారు

అక్కడఉండే వాళ్ళుగాక బయటనుంచి ఎప్పుడూ వందలకొద్దీ పిల్లలువచ్చి ఆనగరం చూచి పోయేవాళ్ళు. ఆపిల్లలకు వారితోపాటు వచ్చిన ఉపాధ్యాయులన్నీ వివరించిచెప్పేవారు.

ఈ నగరం కట్టింది 47జూన్‌లోనే. భవిష్యత్తులో వారికి చాలా ప్లానులున్నాయి. తొందరలోనే ఒక రేడియో స్టేషన్. వాతావరణాన్ని సూచించే స్టేషనూ, ఒకరైలుమార్గమూ నిర్మిస్తారని మాతో చెప్పారు. మేము చూసేటప్పటికే రైలుమార్గం దాదాపు పూర్తి అయింది ఈ రైల్వే లైను పొడుగు 6½కిలో మీటర్లు మూడు స్టేషన్లున్నాయి స్టేషన్ మాస్టర్లూ, టిక్కెట్టు కలెక్టర్లూ, ఇంతెందుకు? ఒక డ్రైవర్లని మినహాయిస్తే మిగతావాళ్ళంతా పిల్లలే. ఆరైలుమార్గం ప్రారంభోత్సవం సెప్టెంబరు 21 న జరిగింది అప్పుడక్కడ మేము లేకపోయినందుకు చాలా విచారించాం. అయితే 'జాగ్రబ్'లో అదివరకే నడుస్తున్న పిల్లల రైలు మేం చూడగలిగాం ఆరైలుకు మూడు 3 వ తరగతి పెట్టెలున్నాయి మూడు స్టేషన్ల మధ్య రోజుకు 6 సార్లు తిరుగుతుంది ఈ రైలు మొదటిస్టేషన్‌కి ప్రతిఘటనోద్యమంలో ప్రాణాలొడ్డిన వీరయోధుడి నామకరణంచేశారు. మామూలుగా ఉండే వెయిటింగ్‌రూముగాక దీనికొక రీడింగురూముకూడా ఉంది మిడిల్ స్కూలు పాతవిద్యార్థి 'వాక్‌బలాన్' స్టేషన్‌పై అధికారి దగ్గిరగ్రామాలకు పెద్దవాళ్ళుకూడా ఈరైలులో ప్రయాణం చేయవచ్చు బుకింగ్ లోనూ,సీట్లు చూపటంలోనూ ముందుప్రాధాన్యం పిల్లలకే. మేము ఆతర్వాత స్టేషన్‌కు ప్రయాణం చేసేటప్పుడు పిల్లలంతా సీట్లల్లో - పెద్దవాళ్ళు నిలబడి ఉండడంచూశాం 11 ఏళ్ళపిల్ల టిక్కెట్టు కలెక్టరు మా టిక్కెట్లు చెక్‌చేసింది. పెద్దవాళ్ళు టిక్కెట్టు లేకుండా పట్టుబడితే 15 దీనార్లు, పిల్లలయితే 2 దీనార్లు (యుగోస్లావ్ నాణెం) జరిమానా చెల్లించాలి. రైలుమీద వచ్చే ఆదాయమంతా వచ్చేసంవత్సరం రైల్వే ఆవరణంలో 'పయినీర్ నగరం' నిర్మించటానికి ఉపయోగిస్తారు. రైల్వేకి సొంత టెలిఫోన్ ఉంది. అదీ పిల్లలే నడుపుతారు దళాలు దళాలుగా రైల్వేలో పనిచేయటం పిల్లలకు నేర్పుతారు. 'సాయంత్రపు పాఠశాల' విద్యార్థులు ఉదయం, 'ఉదయపు పాఠశాల' విద్యార్థులు సాయంత్రం ఈరైల్లో పనిచేస్తారు.

బెల్‌గ్రేడ్‌లోని పయనీర్ నగరంనుండి విచ్చేసిన తర్వాత ప్రతి పౌరుని దినసరికార్య

మహోజ్జ్వల భవిష్యత్తుకు హామీ యిస్తాం!”

బాలకలకు టిటో సందేశం

క్రమంలో ఇతర విషయాలతోబాటు 'ఇల్లు బాగు చేసుకోవటం' సమిష్టిగా చదవటం, చరిత్ర, భూగోళాలమీద ఉపన్యాసాలు, తోటలకు షికార్లు ఉంటాయి

వినోదానికీ విద్యకూ కేంద్రమయిన ఈ నగరం యుగోస్లావియాలో కొత్తతరం పిల్లలు తయారౌతున్నారనటానికి ఒక ఉదాహరణ మాత్రమే!


“మన మాతృభూమికి మీరు విలువయిన సంపత్తి మీకు విలువయిన జీవితంవాగ్దానం చేస్తాం కాని మీరు చదవాలి. మీరీ ఇల్లువదలి పోయేటప్పుడు విజ్ఞానం సంపాదించి దేశానికి సహాయం చేయడానికి సంసిద్ధులుగా వెళ్ళాలి” అని మార్షల్ టిటో 1946 జనవరిలో పిల్లలయెడ యుగోస్లావియా ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ 'నాలీసాడ్' 'పిల్లలఇంటి' వద్ద ఉపన్యసించాడు.

పిల్లలు పుట్టక పూర్వంనుంచీకూడా పిల్లల మేలును గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది. గర్భిణీస్త్రీకి పూర్తిజీతంతో 3 నెలల సెలవు, ప్రసవించిన తర్వాత ప్రతి రెండు గంటలకూ అరగంట పిల్లల పోషణకు సెలవు ఇస్తారు ప్రతిరోజూ ఒక లిటర్ పాలకు సరిపడా పిల్ల ఎదిగేవరకూ సోషల్ ఇన్సూరెన్సుఫండునుంచి ధనం యిస్తారు. 112,830 మంది పిల్లల్ని పోషించే 1565 స్కూళ్ళు, భోజనశాలలు, ఇంకా ఇతర వసతులు కల్పించే అనేకసంస్థలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా యింకా చాలామంది పిల్లలకు వసతులు కొరతగానే ఉన్నాయి. 28,847 మంది పిల్లలకుతమ కుటుంబాలవద్దనే వుంచే ఏర్పాట్లు చేశారు. వీరి పోషణకు నెలకు 500 దీనార్లు, బట్టలకు సంవత్సరానికి 1,600 దీనార్లు ప్రభుత్వం వీరి సంరక్షణకు ఇస్తుంది.

ఒక్క 1946 లోనే 27,010 మంది పిల్లలు, సముద్ర పర్వత ప్రాంతాలవద్ద తమ వేసవి శెలవులు గడిపారు. ఖర్చంతా ప్రభుత్వానిదే.

ప్రతివారికీ ఉచిత నిర్బంధ ప్రాథమికవిద్య నిస్తుంది ప్రభుత్వం. యుగోస్లావియాలో చాలా పిల్లల భవనాలున్నాయి. అందులో ఒకటి మేము 'జాగ్రిబ్' లో చూశాం. మేము వెళ్ళిన సమయంలో ఇంకా స్కూలుకు వెళ్ళటానికి తగిన వయస్సులేని పిల్లలు (అందులో చాలా మంది అనాధులు) 99 మంది ఉన్నారు వారి చదువుసంధ్యలన్నీ చూడటానికి 21 మంది నర్సులుగాని, ఉపాధ్యాయులుగాని ఉన్నారు. అక్కడ ఒకతోటా, ఆటగదులూ, వైద్యశాల ఉన్నాయి ఎవరిపడక వారికేఉంది ఎవరికుందు వారికే అమర్చిన స్నానాలగదులున్నాయి.

ఈపిల్లలకు రోజుకు 5 సార్లు మంచిఆహారము ఇస్తారు ఈభవనం ఒక కొండమీద ఉంది. నగరానికిఇది 8 కిలోమీటర్ల దూరం. అంద



ర చ యి త

మైన రెండంతస్థులమీద యుద్ధానికి పూర్వం ఈభవనం ఎవరిదో తెలుసా! 'స్వతంత్ర క్రోషియా' సృష్టించిన 'పెల్లా' అనే ఫాసిస్టు నాయకునిది. ఇది యుగోస్లావియా పాతకొత్తల తారతమ్యాలకు చిహ్నం.

పిల్లల జాగ్రత్త విషయంలో, ప్రభుత్వానికి వివిధ ప్రజాసంస్థలు, ముఖ్యంగా ఫాసిస్టు వ్యతిరేక మహిళాసంఘం, యుగోస్లావ్ యువజన సంఘం చాలాసహాయం చేస్తున్నాయి. బెల్‌గ్రేడ్‌లో 'పయనీర్‌నగర్', జాగ్రబ్‌లో పిల్లల రైల్వేలు 'పీపుల్సుయూత్', సంస్థయువజన దళాల సహకారశ్రమలతోనే నిర్మించబడినాయి 'పయనీర్‌సంఘం' అనేపిల్లల సంఘానికి చేయూత నివ్వటం, వారికి దారిచూపటమే 'పీపుల్సుయూత్' ప్రధానబాధ్యతలలో ఒకటి.

6—14 సంవత్సరాలమధ్య పిల్లలంతా 'పయినీర్ల యూనియన్' లో చేరవచ్చు దాని కిప్పుడు అనేకవేల సభ్యత్వం ఉంది జాగ్రిబ్ పయినీర్ రైల్వేలవద్ద మేమొక బాలసము హాన్ని కలుసుకుని చాలా ప్రశ్నలువేశాం. వట్టి దుర్మార్గులూ, క్రూరులూ, ఎప్పుడూ చదువులో వెనకబడే బడుద్ధాయిలూ తప్ప మిగతావారంతా మాసంఘంలో చేరవచ్చు, అనిచెప్పారు 'పయనీర్లసంఘం' నిబంధనావళి ప్రకారం మొదటి విధి ఏమిటంటే తన సభ్యులలో చదువంటే తృష్ణకలిగించటం, సైన్సు, విజ్ఞాన రంగాలలో పూర్తిజ్ఞానాన్ని పొందటం, అని. దీనికోసం పయినీర్ల సంఘంఆటపాటలు, శరీరవ్యాయామం సైన్సు, కళలకు సంబంధించిన దళాలద్వారా పిల్లలకు వారిఅవసరాలను తీరుస్తుంది. పిల్లల ఆత్మవికాసంలో, శారీరకాభివృద్ధిలో తల్లిదండ్రులకు, పాఠశాలలకు ఆ రకంగా ఉపయోగ పడుతుంది. పిల్లల నినాదాలలో ఒకటేమిటో తెలుసా! “చెడుమార్గులు పయినీర్ల సంఘానికి విరోధులు - చెడుమార్గులు పోవాలి” అని.

దీనితో సమానమైన మరొకసంఘ ఆశయ మేమిటంటే 'దేశాన్ని ప్రేమించాలి. యుగోస్లావ్ ఫెడరేటివ్ రిపబ్లిక్కునూ, దాని ప్రజలందరినీ సమానంగా ప్రేమించాలి అభ్యుదయం వైపు పురోగమించే ఈ పిల్లలు తమ మాతృభూమినీ, తమ వీరనాయకుడు టిటోనూ అమితంగా ప్రేమిస్తారు. మేము కలుసుకున్న ప్రతి పిల్లా, పిల్లాడు టిటో అంటే తనకూ - పిల్లలందరికీ ఆప్తమిత్రుడుగా చూసేవాళ్ళు. 12 ఏళ్ళ ముస్లింబాలుణ్ని 'నువ్వెందుకుటిటోను నీ స్నేహితుడుగా ప్రేమిస్తావు?' అనిఅడిగాను. దురాక్రమణకాలంలో తన జీవితాన్ని గురించి చెప్పి టిటో మాకు నూతన జీవితాన్నిచ్చాడు! పయినీర్లసంఘానికి భలే మంచిస్నేహితుడు అన్నాడు.

బాలింత

వేనేపల్లి ఆంజనేయులు

రోహిణీకార్తె-మిట్టమధ్యాహ్నం-వడమర వడగాడ్పు విసురుగా ఊపివేస్తోంది. చెవులు గింగిరా లెత్తుతున్నాయ్ కాలు క్రింద మోపితే తారకమంటుకొని పోతోంది..

ఉండటానికి కొంపలేని ప్రజలెందరో ఉన్నారాపల్లెలో-ప్రకృతి పుణ్యమా అంటూ చెట్లక్రింద కాపురమున్నారు పసిపిల్లలతో-కొంప లున్నవాడుకూడా, ఆరోజు చెట్లక్రిందే ఉన్నారు. సంఘంలో ఉనార్నని యిళ్ల కుబాళాలు కొట్టింది నైజాం సర్కార్.

కట్టుబట్టలతో చెట్లక్రిందికి చేరారు పల్లెలోని ప్రజలంతా.

మాల లచ్చిమికూడ దూరాన ఉంది ఓ చెట్టుక్రింద-మూల్గుతుంటూ - వీపుమీది కొరడా దెబ్బల రక్తం. ఒక్కొక్క-బొట్టు నేలమీద పడ్తూంది. పదిమంది స్త్రీలు చుట్టూచేరి వేడితో కాపుతున్నారు...

నిండుగర్భిణి - కూడులేక మున్నాళ్ళయింది ఇద్దరుబిడ్డలు, నైజాంసర్కార్‌ను చీకొట్టి తన తోవచ్చిన దొక్క-లంటుకున్న కుక్క - అలవ టిస్తున్నారు కూడులేక—లచ్చిమికి ధైర్యం చెబుతున్నార, అమ్మలక్క లంతా.

లచ్చిమికి మరపురావడంలా - ఆ దృశ్యం మరుద్దామన్నా. ఆ - పోలీసులు, ఆ నైజాం అధికార్లు. తుపాకీలతో కాల్చడం. ఆ గుంపు. ఆ జేజేలు, అన్నీ

లచ్చిమికి దుఃఖం ఆగటంలేదు తన భర్త రెక్కల కష్టంమీద ఇన్ని ప్రాణాలు ఆధార పడ్డాయ్.

ఇప్పుడో పోలీసులు పొట్టనబెట్టుకొన్నారు- మా గతీ—

ఊళ్ళో అడుగుపెట్టిన ఉద్యోగికల్లా బండ చాకిరి చేశాడు. పదికుంటల మాన్యం ఉన్నదని పైగా దెబ్బలు, అతడొక్కడై తేకొంతమంచిదే నేను మాత్రమో....

వెట్టిచేయించుకోవడ మొకటేనా, పొగ రెక్కిన అధికారోళ్ల కనుసైగలు . ఛీ.... మీరు నాశనంగానూ ఇదంతా అనుభవిస్తే ఊరుకుంటారు. లేకపోతే మా కొంప అయి నట్టు కావలసిందేనా....అందరోలె సుఖపడే రాత లేదే.. .మా మరదలు ఊరులో ఇదంతా లేదేం. ఆ(అది సోరాజ్జదేశం. కాబట్టి వాండ్లకు, బానిసచాకిరి లేదు. మేం మాత్రం అట్లాకావద్దూ లచ్చిమి ఇక నిలుపుకొనలేక పోయింది దుఃఖాన్ని-కంటినీరు ధారలు కడ్తున్నాయ్ ....భర్త చుక్కడు సొరాజ్జెం అంటూనే ప్రాణాలిచ్చాడు - వెట్టిచేయనని తన తోటోళ్ళను పదిమందిని కూడగొట్టి సంగం పెట్టుకున్నారు సర్కారుకు మంచినీళ్ళిచ్చే గతిలేకుండా పోయింది అది వాళ్ళను పట్టనదెయ్యం సంఘమంటే మన ఆటలు సాగవనుకొని యీ పన్నాగమంతా పోలీసుల కాల్పులు దెబ్బలు. అబ్బ ఎన్నిహింసలు. మొదటిదెబ్బకే కూలాడు తన భర్త స్వతంత్ర భారత్‌కు జై అంటూ ఇంకాకాల్చారు .. మొత్తం ఆర్గురుని నైజాం రాజు పొట్టన పెట్టుకున్నాడు. ఆడవాండ్లం ధైర్యంగా అడిగాం ఎందుకు చంపారని అడిగి నందుకే యీకొరడా దెబ్బలు . మరీమరీ కొట్టింపల్లా దఫేదారు మస్తానయ్యే వాడు కొట్టిన కారణం లచ్చిమికి తెలుసు అన్నీ బుర్రలో ఉరుకులాడు తున్నాయ్. అయిదు, ఆరేండ్ల క్రిందిసంగతి. తాను ఒంటరిగా వెట్టికి పోవడం ఆ దుర్మార్గుడు మీదికివచ్చి పట్టు కోవడం తాను చేతిలో ఉన్న కొడవలితోకొట్టి పరుగెత్తడం ఇందుకే వానికింతకోపం .. అయితే ఏం తాను బలే మంచిపని చేసింది ఒంటికి లేని బలం వచ్చింది వానికి చేసిన ప్రాయశ్చిత్తానికి యింతలో పోలీసు గుంపు చెట్లక్రింద కూడా ఉండనివ్వకుండా మీదపడి కొడ్తున్నారు. చుట్టూవున్న పదిమందీ తలోదారీ పడ్డారు. లచ్చిమి తన పిల్లల నెత్తుకొంది. అడవి దారి పట్టింది ఏడ్చుకుంటూ నడిచి నడిచి ఓ చెట్టుక్రిందికి చేరింది.

సాయం సమయం పిట్టలన్నీ తమ గూళ్లకు చేర్తున్నాయ్ నక్కలన్నీ సంతోషంతో ఉలలు పెడుతున్నాయ్. చెట్టుక్రింద తలవాల్చింది పిల్లలతో. ..

కుక్క బెదిరి బెదిరి చూస్తూంది

నిండు చూలాలు ఆ పోలీసు కుక్కలు తరుమడం . వీపుపైదెబ్బలు ...

అన్నీ పసకూడాయ్ గర్భ ఆవేదన ...

నొప్పులెక్కువైనాయ్ తల్లి బాధచూచి పిల్లలు గోలగోలగా దుఃఖిస్తున్నారు.

కుక్కచుట్టూ తిర్గుతూంది విచారంగా

అడవి ప్రతిధ్వనిస్తూంది, లచ్చిమి ఏడుస్తుంటే .

కొద్దిసేపు శాంతించాయ్, నొప్పులు .

మళ్ళీ ..... బాధ.. కొంత శాంతి కాళరాత్రి ....నడిరేత్రి గుంటనక్కల కూతలూ పక్షులు బెదిరినఅలజడి—ఇవీ లచ్చిమికి చుట్టాలైనా, స్నేహితులైనా కొంతధైర్య మిస్తున్నాయ్ ఒంటిచీరే చెప్పలేనిబాధ రక్తమయం బాధతోపాటు తనహీనస్థితి ఎందుకొరకీ బాధలు బుర్రలో కెగతట్టాయ్

భర్తప్రాణం పోయింది. ఎందరో నావంటి వాళ్ళు యీరాక్షస నైజాంపరిపాలన క్రింద హింసపడుతున్న స్త్రీలు పండ్లు పటపట లాడు తున్నాయ్ ఎందరో నావంటి ఆడవారిని మానభంగాలు చేయిస్తున్నారు. మీ పరిపాలన మంట గలుస్తుందిలే

ఈ ఉసురు తప్పకుండా తగుల్తుంది. మీ బలం చూచుకొని మురుత్తుండారు సరే .... అవుపడుతుందిలే

తోటోళ్ళను పెట్టినహింసలు మగవాళ్ళకు కొట్టిన కారం గోళ్ళల్లో సూదులు .అబ్బ ఎన్ని హింసలు. నరకలోకం .

లచ్చిమికి బాధఎక్కువైంది ... దాహం

నాలుక పిడచకట్టింది తల్లిగర్భంనుండి నాజీనైజాం నరకపాలనలోపడి కేకలు పెడు తున్నాడు మగశిశువు లచ్చిమి శరీరం రక్త మయం .... మందులేదు. మంచినీళ్ళు లేవు. కండ్లుతిరుగుతున్నాయ్. క్రమేణానాడి మందగించింది. ఏడ్చిఏడ్చి పిల్లలు, శోషతో క్రిందపడి పోయారు . .

ప్రశాంతంగా వుంది ప్రకృతి. తుదిసారి నైజాంపెంచిన పోలీసుకుక్కల చర్యలన్నీ కండ్లల్లో పుటలలాగు తిరుగుతున్నాయ్....తన భర్త తుదిపలుకు పవిత్ర ఆశయం— స్వతంత్ర భారత్‌కీ జై.. నైజాం నిరంకుశత్వం ముర్దాబాద్ ఇది లచ్చిమి తుది ఉజ్వల సందేశం నోటపలికింది. పసికూన కొట్టుకలాడుతూంది భూమాతపైబడి. లచ్చిమి ప్రాణా లెగిరి పోయాయి. తెలగాణా స్వాతంత్ర లక్ష్మికి పూల మాలగా నైజాం పిశాచి అమానుషత్వానికి బలి అయిపోయింది-లచ్మి

లచ్చిమి మరణం, పసిబిడ్డ ఏడ్పు. కుక్క కుయ్‌కుయ్‌మనే ఓదార్పు—తెలంగాణా ప్రజలకు మేల్కొలుపు అయిపోయింది.

తెలంగాణా నైజాంసొత్తా ?

— కోగంటి గోపాలకృష్ణయ్య

తెలుసుకోరా నీదుసత్తా - ఔరౌర
తెలగాణ నైజాముసొత్తా
రోసముంటే, ఉడుకురక్తమే ఉంటే
మూడుకోట్లా తెలుగుజాతి మేల్కొంటే
ముందు ఈ నైజాంగిత్తకే ముగుదాడు
పోసిలాగామంటే పటాపటా బ్రద్దలై
సామ్రాజ్య కుంభస్థలంబు - నేడె
గుభిల్లుమని కూలు చూడు ॥తె॥
అబ్బగానికి యేం అచ్చివుందనుకొని
సిరిసంపదల దోచి మురిసి పోతున్నాడు
కారార్లు కత్తులూ నూరి "రై"యనిలేచి
బరిగీసి మనమంత బడితెలెత్తామంటే
మున్నూరు అతలకుయెంతా ? నైజాం
మూలున్న ముసలమ్మలంతా ॥తె॥
లారీలుదౌడెత్తు, పారిపోదురు బంట్లు
రాత్రె తినగుండె రావుదప్పకపోదు
జాతీయజండాల కట్టగా లేలెండి
గ్రామాలనాక్రమించగముందుకురకండి
భేరీని గొడదాం లెండోయ్ - నైజాం
గోరీని కడదాం రండోయ్ ॥తె॥

లేవోయి యువకుడా

లేవోయి యువకుడా - రావోయి యువకుడా
రణరంగమున దూక రావోయ్॥
సామ్రాజ్యవాదముకు - జాగీరుపద్ధతికి
స్వార్థపెనుభూతముకు - స్వస్తిజెప్పగనీవు ॥లే॥
మానవుల బంధించి - బానిసలగతిజేయు
నైజాము నాజీల - నరికివేయగ నీవు ॥లే॥
కులమతము పేరిట - కలతలను బెంచేటి
సంఘవిద్రోహులను - సాగనంపగ నీవు ॥లే॥
ప్రజల జలగల్లాగ - పట్టి రక్తముబీల్చు
పచ్చి దోపిడిదార్ల - పసబట్టగా నీవు ॥లే॥
కూలిరైతుల ఇండ్లు - కొల్లగొడుతున్నట్టి
పోలీసురాజ్యాన్ని - కూలద్రోయగ నీవు ॥లే॥
మన అక్కచెల్లెండ్ర - మానభంగముజేయు
దనుజులందరి బట్టి - దునుమాడగా నీవు॥లే॥
తెలుగుతలిబంధాల - ద్రెంచు భక్తుల జంపు
దుండగీండ్రను బట్టి - దండించగా నీవు ॥లే॥
హైదరాబాదు ప్రజ - లంద రైక్యంబయ్యి
స్వాతంత్ర్యరాజ్యాన్ని - స్థాపించగా నేడు॥లే॥

— వట్టికొండ రామకోటయ్య

పిలుపు

[లంబాడి డ్యాన్సు]

విద్యార్థులంత జేరి - చదువుకొన బోవుదాం
మంచిమంచి గ్రంథములె-ఎంచుకొనిచదువుదాం
రారే! కత్తికలము చేతబట్టి-కదలిరండిఅందరూ
డిటెన్‌షన్ పద్ధతిని - రూపుమాప వేగమే
బానిస విద్యను - తరిమి పారవైచియూ
జాతీయ విద్యను - చరచర పొందగా
ధైర్యముతో - శౌర్యముతో
మీరలంతా - అరితేరీ
వీరహేమూ - గాధనెరిగి
కదనభూమికె - కదలిరండి
ముందుకే - ముందుకే - ఉరికిరండి అందరూ
కుంరలాగ - చవటలాగ - వెనుకబడియుందురా
కలసిగో మనసువిప్పి నలుగురితో
అహమువీడి - అందరితో
మెరసిపో - పోరులో సాహసంతో
అరితేరి - అన్నిటిలో
చూచినారే - సీట్లు లేకమానే
వేలకొలది పిల్లలాను
లేచిరారే - సీట్లు చూపమంచూ
సీట్లులేవి - పిల్లలాకు
స్వాతంత్ర మిత్తుమా - అధికార మిత్తుమా
వీరికే ఇత్తుమా - వారికే ఇత్తుమా
అందరికి మేమె - పెద్దలామంటూ
చాటుమాటు పాలనాకు - పొంచియుండె తెల్ల
ప్రభువులూ
రారే !
బ్రిటిష్ కుట్రమట్టుబెట్ట - ఐక్యదేశ స్థాపనాకు
కేరుతూ గెంతుతూ - విజయ ఘోషపెట్టుచూ
కులుకుచూ రండయూ
గెలుపుజండ నెగురవేయగా

చలసాని సత్యవతి చలసాని ప్రసాద్

(7 వ పేజీ తరువాయి)

సేవ చేయాలనే ఉద్దేశ్యంతోనే ఆర్ ఎస్ ఎస్ లో చేరారు. వారి ప్రదర్శనాల అట్టహాసం చూసి అందులోకి ఆకర్షించబడ్డారు. కాని ఆర్. యస్ యస్. లో చేరడంవల్ల మీరు కోరే సుఖప్రదమైన భవిష్యత్తులేదని గ్రహించండి మీలో ప్రతివారు ఏదో లాయరుగానో డాక్టరుగానో. ఏదో ఒకవిధంగా అభివృద్ధి కావాలని కోరుకోవటం సహజం. కాని ఈనాడు ఆర్. ఎస్ ఎస్. ను బలపరిచే కాజ శివరామకృష్ణయ్య లాంటివాళ్ళే, ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో చక్కటి పౌరుడు కావాలనే ఆదర్శ విద్యావిధానానికే బద్ధశత్రువులు. మీ తండ్రులు అధికవేతనాల కోసమో, తాము హక్కుగల్గిన భూమికోసమో, పోరాడుతున్నారు, ఈ ఆర్. యస్ యస్ ను పెంచే జమీందారులూ, పెట్టుబడిదారులూ, స్వార్థపరులూ మీ తండ్రుల కోరికల నణచివేస్తున్నారు అలా అణచివేయడానికి సాధనంగా మిమ్మల్ని ఉపయోగించుకొంటున్నారు. ప్రశాంతంగా ఆలోచించండి మీ కోరికలు ఆర్. యస్ యస్ ద్వారా తీర్చుకోగలరేమో !

'హిందువు లంతా ఒకటే' అనేవినాదం మిమ్మల్ని మౌలానా ఆజాద్‌నుంచీ వేరు చేస్తుందనీ, గఫూర్‌ఖాన్‌ను మీకు పరాయివాణ్ణి చేస్తుందనీ ఎప్పుడైనా మీ రాలోచించారా ? ఈ వినాదం ప్రకారం కాశ్మీర్ సింహం షేకు అబ్దుల్లాను విరోధిగా యెంచి కాశ్మీరు రాజుతో ఏకం కావటానికి మీ హృదయం అంగీకరిస్తుందా ? ఎందరో వీరయోధులు రక్తబలిదానం చేసి సాధించిన నెహ్రూ ప్రభుత్వాన్ని పడగొట్టటానికి మీరు స్వార్థపరుల చేతికర్రలౌతారా ? తీవ్రంగా ఆలోచించి మీ కర్తవ్యాన్ని నిర్ణయించుకోండి ! మీ యువశక్తిని సద్వినియోగం చేయుటకు రండి ! మనప్రజల సమస్యలపై కలిసి పనిచేద్దాం। నైజాం ప్రజా పోరాటానికి సాయపడదాం ?

యువకులకు విజ్ఞప్తి

విరమణమైన ఆంధ్ర వాతావరణం కలుషితం కాకుండా చేయాల్సిన బాధ్యత మనదే ! ప్రతి పట్టణంలో శాంతిరక్షణ కమిటీలూ, శాంతిసేనలూ ఏర్పర్చండి. మన వినాదం ఒకటే. 'ఆంధ్రలో హిందూముస్లిం కలహంతో ఒక్క రక్తపుచుక్క కూడా కారరాదు.

★ మతంపేరిట స్వార్థపరుల చెలగాటం ! ఆర్. యస్. యస్. విచ్ఛిన్న

"ప్రత్యేక సైనిక దళాలను నిర్మించే విషయంలో ముస్లిం నేషనల్ గార్డ్సు, రాష్ట్రీయ స్వయం సేవక సంఘం, అకాలీ వాలంటీర్లు సాగిస్తున్న చర్యలను కష్టార్జితమైన స్వాతంత్ర్యానికి ఘోర ప్రమాదాలుగా పరిగణించాలి. ఇటువంటి చర్యలకు స్వస్తి చెప్పవలసిందిగా, ఆయాసంస్థలపై, ఈవిషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అలిండియా కాంగ్రెసుకమిటీ విజ్ఞప్తి చేస్తోంది"

నవంబరు 18 'ఆంధ్రప్రభ'

పైతీర్మానం ఆలిండియా కాంగ్రెసు కమిటీలో పండిట్ పంతు ప్రవేశపెట్టారు అత్యధిక సంఖ్యాకులు ఆమోదించారు తీర్మానంలో పేర్కొన్న మత సంస్థలలో మన ఆంధ్రదేశానికి సంబంధించినంతవరకూ రాష్ట్రీయ స్వయం సేవకసంఘం (ఆర్. యస్ యస్) ఒక ప్రమాదకరమైన శక్తిగా పరిణమించింది మన స్వాతంత్ర్యానికి ఘోరప్రమాదంగా పరిగణించవలెనని పంత్ హెచ్చరించిన ఈ ఆర్. ఎస్. ఎస్. నిజస్వరూపమేమిటి ?

భారత ప్రజా విప్లవధాటి కాగలేని బ్రిటిషు సామ్రాజ్యవాదులు గత్యంతరంలేక ఆగస్టు 15న భారతదేశానికి రాజకీయాధికారం హస్తగతం చేశారు సామ్రాజ్యవాదులపై భారత ప్రజలు సాధించిన విజయం సంస్థాన ప్రజావిప్లవం మహోగ్రస్వరూపంధరించేందుకు తోడ్పడింది. నెహ్రూ ప్రభుత్వ సహకారంతో అభ్యుదయ శక్తుల ఉజ్వల పురోగమనం అప్రతిహతంగా కొనసాగటమంటే తమకు శాశ్వత సమాధి కట్టడమేనని గ్రహించారు స్వదేశ సంస్థానాధిపతులూ, పెట్టుబడిదారులూ, జమీందారులూ. అందుకే ఈ స్వార్థపరులంతా భారతదేశంపై పరోక్షాధికారం నిలబెట్టుకునేందుకు పొంచి కూర్చున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల సహాయంతో నెహ్రూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసి కూలద్రోయాలని కుట్ర పన్నారు.

ఫలితంగా దేశమంతటా మతకలహాల మారణహోమం. తెల్లఆఫీసర్లు మతకలహాలు రెచ్చగొట్టారు స్వదేశ సంస్థానాధిపతులూ, జమీందారులూ, పెట్టుబడిదారులూ తమపై ప్రజ్వలించే ప్రజాశక్తి అంతఃకలహంగామార్చివేయుగల ఈ మహత్తర అవకాశాన్ని చూసి చంకలెగురవేశారు. హిందూ ముస్లిం గూండాలకు కావలసినంత డబ్బు గుప్పారు దేశవ్యాపితంగా ఈ విచ్ఛిన్నకరచర్యలు ఒకప్లాను ప్రకారం సాగించడానికి తమ చెప్పుచేతలలో సాయుధ దళాలుండాలని భావించారు. ఈ స్వార్థపరులు యిందుకు అదివరకే తమ అధీనంలో నడుస్తున్న ఆర్ యస్ యస్ లాంటి సంస్థలను మరింత వ్యాప్తిజేశారు నెహ్రూ ప్రభుత్వాన్ని కూలదోస్తామనీ, హిందూరాజ్యం కావాలనీ బాహాటంగా బాకాలూదారు. ఈ మత



మత దురహంకారుల కుట్రలను భగ్నపర్చే యువజన వాలంటీరు దళం – రాజమండ్రి.

కలహాలు వాటంతటవే రాలేదనీ, స్వార్థపరుల ప్రేరితమనీ, సంస్థానాధిపతుల గుట్టుమట్టులను బట్టబయలుచేస్తూ, పండిట్ నెహ్రూ అక్టోబరు 6 న ఢిల్లీలో ఒకసభలో మాట్లాడుతూ ఇలా చెప్పారు

"ఈ అరాజకచర్యలను కొంతమంది తమ స్వలాభంకోసం రెచ్చగొడుతున్నారు ఈ కలహాలవెనక కొంతమంది సంస్థానాధిపతులుకూడా ఉన్నారు వారు తమ సంస్థానాలలోని ప్రజామండలులను సర్వనాశనం చేయడానికి పూర్తిగా ప్రయత్నించుతూ మరొకవైపున హిందూరాజ్యం స్థాపించడానికి కుట్రలు పన్నుతున్నారు."

ఇంతకంటే యిస్వార్థపరుల దురాగతచేష్టలకు ఋజువు ఇంకేంకావాలి ? నెహ్రూప్రభుత్వాన్ని కూలద్రోయటానికి యీస్వార్థపరులు చేసిన ప్రథమ ప్రయత్నం విఫలమయింది తిరిగి వీలున్నప్పుడల్లా మతకలహాలను రెచ్చగొట్టటానికి వీరు కుట్రపన్నుతున్నారు. ఇందుకు ఒకఆయుధంగా ఆర్. యస్ యస్. ను ఉపయోగిస్తున్నారు. 'హిందువు లందరూ ఒకటి కావాలి' అనే నినాదంతో మనప్రజలలో మత తత్వం రెచ్చగొట్టుతున్నారు. ముస్లిం వ్యతిరేకతను ప్రేరేపిస్తున్నారు అయితే ఈసారి తమనిజమైన రంగులలో రాకుండా ప్లేటు ఫిరాయిస్తున్నారు.

డిసెంబరు 7 వ తేదీ సాయంకాలం ఢిల్లీలో జరిగిన ఆర్ యస్. యస్. ర్యాలీలో 'సంఘచాలక్' యం. యస్ గోల్వాల్కరు మాట్లాడుతూ తాము హిందూరాజ్యం స్థాపించబూనుకున్నట్లు చేసే ప్రచారాన్ని నిరాధారమని త్రోసివేశాడు. "మేము ఒకసైన్యమా కాదా అనే విషయం వివాదగ్రస్తమయిందికాదు సర్దార్ శివాజీ ఉన్నత ఆశయాలకు మా సంఘం కట్టుబడి ఉంటుంది. అది హిందువులకు సేవచేయడానికీ, హిందూసమాజాన్ని, హిందూమతాన్నీ, హిందూవిజ్ఞానాన్నీ, హిందూస్థాన్‌నీ రక్షించటానికి దీక్ష బూనుతుంది" అని చెప్పాడు. తమ ఆశయం హిందూ రాజ్యం కాదని బుకాయించిన గురూజీ గోల్వాల్కరు అదే నోటితో 'హిందూస్తాన్' (??) రక్షణే తమ ఆశయమని సెలవిచ్చాడు. గురూజీ 'హిందూస్తాన్' మనందరం భావించే హిందూస్తాన్

పీడితప్రజల ప్రాణసంకటం!!

రాజకీయాలు

అనుకోలేము. ఎందుచేతనంటే కేవలం ఒక్క హిందువుల 'రక్షణ'కోసం కంకణం గట్టుకున్న తమ 'పవిత్ర' సంస్థచేత హిందూస్తాన్‌లో ఉన్న ముస్లింలనూ క్రైస్తవులనూ రక్షించబూనటం వారి ఆశయాలకే విరుద్ధం కాబట్టి! అయితే గోల్వాల్కరుగారు 'హిందూరాజ్యం' వినా దాన్ని 'హిందూస్తాన్ రక్షణ'గా మార్చటంలో గల అంతరార్థాన్ని మనం తేలికగానే గ్రహించవచ్చు. పండితనెహ్రూ, "ఇండియాలో హిందూరాజ్యం స్థాపించాలనటం మూర్ఖత్వం, అది మధ్యయుగాలనాటి అనాగరిక వాంఛ. అంతే కాదు అదొక ఫాసిస్టు లక్షణం. హిట్లర్ ముస్సోలినీలకు పట్టినగతే హిందూరాజ్యం కావాలనే వారికికూడా పడుతుంది" (అక్టోబరు 2 ఢిల్లీ ఉపన్యాసం) అని ఆ నినాదానికి మొదలంట గొడ్డలిపెట్టు పెట్టినతర్వాత ఈ ఆర్. యస్ యస్. నాయకమ్మన్యులకు తమ నిజస్వరూపం చూపించుకునే దమ్ములు లేకపోయాయి. హిందూమతం పేరిట ముస్లింలపై అత్యాచారాలు చేయటం హిందూస్తాన్ రక్షణకు దారితీస్తుందా? అని గోల్వాల్కరును సూటిప్రశ్న వేస్తున్నాను. ఒకప్రక్కన నైజాంనవాబు ఇండియన్ యూనియన్ నడిబొడ్డులో ఫాసిస్టుకేంద్రం ఏర్పర్చ ప్రయత్నిస్తున్నాడు. ముస్లింమతంపేరిట ముస్లింలను మోసపుచ్చి నైజాం ప్రజాపోరాటాన్ని అణచటానికి ప్రయత్నిస్తున్నాడు. గోల్వాల్కరు 'హిందువులొకటే' అనే సిద్ధాంతం ముస్లింలను నైజాం ఒడిలోకి తోయదా? ఇండియన్ యూనియన్ రక్షణలో ఒకరుగా ఉండాల్సిన ముస్లిం సోదరులను నైజాం 'దక్షిణపాకిస్తాన్' నినాదంలో పడద్రోసి శత్రువులుగా చేసుకోవటం హిందూస్తాన్ రక్షణకు మార్గమో, విచ్ఛిన్నతకు మార్గమో గోల్వాల్కరుకు తెలియదా?

పోనీ, గోల్వాల్కరు అంగీకరించిన 'హిందువులంతా ఒకటే' నినాదం ఎక్కడికి దారితీస్తుందో చూద్దాం. "హిందువులంతా ఒకటే" అని అంగీకరించటం ముస్లింలంతా ఒకటే" అనే నినాదాన్ని అంగీకరించటమే అవుతుందిగా! అంటే జిన్నా చెప్పిన "రెండు జాతుల" సిద్ధాంతం అంగీకరించటమన్న మాట. హైద్రాబాదులో ఇత్తిహాదుల్ ముసల్మీను సంస్థ చేసే దురంతాలు మానవత్వానికి భిన్నమైనవని ప్రతివారూ ఖండించుతారు. కాని ఆర్ యస్. యస్ వాదన ప్రకారం ముస్లింలంతా ఒకటే" అనేది సబబేనని అంగీకరించాల్సివస్తుంది. అయినప్పుడు ముస్లిం నవాబు "రక్షణ"కోసం ముస్లింలను నైజాంతో ఏకం కావాలని ఇత్తెహాదుల్ ముసల్మీన్ చెప్పటం, ఆగకుండా కొందరు ముస్లిం గూండాలను ప్రజలపైకి ఉసిగొల్పటం, సరియైనదేనని ఆర్. యస్. యస్ నాయకమ్మన్యు అంగీకరిస్తారా? లేక తప్పని ఖండిస్తారా? అది తప్పని ఖండించడమంటే ఆర్ యస్. యస్ కూడా హిందువులంతా ఒకటే అని చెప్పటం తప్పనటానికి అదే ఋజువు. ఆర్. ఎస్ ఎస్. వాదన నింకా తరచి చూద్దాం! చల్లపల్లి జమీందారు హిందువేగాబట్టి, అక్కడి రైతులు

కొల్లి ప్రత్యగాత్మ

సహాయకార్యదర్శి, ఆంధ్ర యువజన ఫెడరేషన్

నూటికి తొంభైతొమ్మిదిమంది హిందువులే కాబట్టి, జమీందారెన్ని కష్టాలు పెట్టినా, హిందువులలో ఐక్యత చెడకుండా ఉండటంకోసం అక్కడి రైతులు జమీందారుతో పోరాటం మానేయాలా? చుండూరి వెంకటరెడ్డి హిందువు గనుక, ఆయన ఫ్యాక్టరీలో పనిచేసే హిందూ కార్మికులు, ముస్లిం కార్మికులతో ఏకమై తమహక్కులు సాధించుకోటానికి బదులు చుండూరి వెంకటరెడ్డిని కౌగలించుకుంటే వారికష్టాలీడేరుతాయా? కాజ శివరామ కృష్ణారావు (బందరు ప్రిన్సిపాల్) విద్యార్థులనెన్ని కష్టాలు పెట్టినా, హిందు విద్యార్థులంతా ఈ 'హిందూ ప్రిన్సిపాల్' నభిమానించాలన్నమాట. భేష్! ఏమిసిద్ధాంతం! అసలు 'హిందువులంతా ఒకటి కావాలనే' వాదనకు ఆధారమేమిటి? ఏ ప్రాతిపదికపై ఏకంకావాలి? ఈ ప్రకారం, 'మతం' కాబట్టి ఏకంకావాలనిఒకరంటే 'కులం' గ బట్టి ఏకంకావాలి అని ఇంకొకరు లేవదీస్తారు. ఈ సిద్ధాతంవల్ల హిందూ ప్రజా సామాన్యానికిగాని, ముస్లిం ప్రజా సామాన్యానికిగాని ఉపయోగంలేదనీ, స్వార్థపరులకు మాత్రమే లాభదాయకమనీ హిందూ-ముస్లిం మతకలహాలే ఋజువు చేశాయి.

పైగా సిగ్గువిడిచి 'శివాజీ ఉన్నతాశయాలకే కృషిచేయటం మాఆశయం'అని చెప్తున్నాడు గోల్వాల్కరు. ఏమిటి శివాజీ ఉన్నతాశయం? పరమతాన్ని ద్వేషించటమా? ముస్లిం శీలవతులను మానభంగం చేయటమా? మహమ్మదీయు డైనంతమాత్రాన కత్తితో నరకటమా? ఈ ఆచరణగల ఆర్ యస్. యస్. నాయకుడు శివాజీపేరు తలవటం ఆ మహావీరుని కెంతో ద్రోహం చేయటంతప్ప మరేమీకాదు. శివాజీ, ఔరంగజేబు దురాక్రమణదారు కాబట్టి ఎదిర్చాడుగాని ముస్లింకాబట్టి కాదు ఖురాన్‌ను గౌరవించాడు ముస్లింస్త్రీలను మాతృభక్తితో చూశాడు. ఇకనైనా పదేపదే శివాజీపేరెత్తి ఆ పవిత్రనామానికే కళకంతేవద్దని విజ్ఞప్తి

గూడూరు మైకా యజమానులు ఆర్. ఎస్. ఎస్ కు పూర్తిమద్దతు నిస్తున్నారు. మరొకప్రక్క సంఘటిత కార్మికోద్యమాన్ని చీల్చటానికి, ముస్లిం కార్మికులను పనుల్లోనుండి తొలగించారు. ఈ మైకాయజమానుల ఆధిపత్యం క్రిందనే గూడూరు పెత్తందార్లు ముస్లింలపై ఆంక్షవిధించారు.

విద్యార్థి ఉద్యమమంటే గిట్టని కాజ శివరామకృష్ణయ్య తన కాలేజీ గ్రౌండ్స్ ఆర్. యస్. యస్ ర్యాలీకిచ్చి అభిమానించాడంటే ఆ సంస్థ అభివృద్ధి నిరోధకమని చెప్పటానికి అదే ఋజువు

ఇదే రకంగా ఫ్యాక్టరీ యజమాని చుండూరి వెంకటరెడ్డి, వుయ్యూరు జమీందారు తమ అధీనంలోని కాలేజీని ఆర్. యస్. క్యాంపుకు ఇచ్చారంటే కారణం వేరే చెప్పనవసరంలేదు.

మచ్చుకు కొందరు పెద్దమనుష్యులను మాత్రం పైన చూపాను, ఇక నిత్యం కొన్ని ప్రదేశాలలో ఆర్, యస్ యస్. వాలంటీర్ల దురాగతాలకు అంతేలేదు అవనిగడ్డలో తమకు చెందని విద్యార్థులను కొట్టుతున్నారని వార్త వస్తే, నూజివీడులో ఒకరి ఇంటికే నిప్పు పెట్టారని వార్త! మరొకచోట బహిరంగసభ చెడగొట్టారనీ, ఇంకా ఇలాంటివే అనేక విచ్ఛిన్నకర చర్యలు.

ఆర్. యస్. యస్. యువకులకు హెచ్చరిక

మీలో చాలామంది ఏదో ఒకరకంగా దేశ

(మిగతా 5 వ పేజీలో)

గుంటూరుతాలూకా సుద్దపల్లి సెంటరు ఆటలపోటీలు డిశంబరు 6, 7 తేదీలలో సుద్దపల్లిలో జరిగాయి. 6 టీములు చెడుగుడుపోటీలలో పాల్గొన్నాయి. చుట్టూ గ్రామాలలోని యువకులు యువజనసంఘ అధ్వర్యాన ముందుకు వెళ్లటచూచి, సుద్దపల్లి యువకులు రాజకీయభేదాలుమాని ఐక్యయువజనసంఘాన్ని ఏర్పరచి పై కార్యక్రమాన్ని నడిపారు. 7 వ తేదీ జరిగిన బహిరంగసభకు 800 మంది ప్రజలువచ్చారు. తాలూకాకమ్యూనిస్టునాయకులు బెల్లంకొండ వీరయ్య, రైతునాయకులు పి. కోటేశ్వరరావు, గ్రామ కాంగ్రెసునాయకులు డి. పూర్ణానందంగార్లు ఉపన్యసించారు. సభానంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు యిచ్చారు.

యువకుల అభివృద్ధికి రాజకీయాలు అడ్డురావు

గన్నవరం తాలూకా గండిగుంట గ్రామ యువజనసంఘ వార్షికోత్సవం నవంబరు 23 వ తేదీన జరిగింది. రాజకీయ విభేదాలు పాటించక కాంగ్రెసు కమ్యూనిస్టుయువకులు ఐక్యంగా విరాళాలు వసూలుచేసి, చుట్టూ గ్రామాల యువకులను కూడా ఆటలపోటీల కాహ్వానించారు. 14 చెడుగుడు టీములు పాల్గొన్నాయి. ఆటల అనంతరం 23 తేదీరాత్రి నాదెళ్ళపాపారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. తాలూకా యువజనసంఘ అధ్యక్షులు యస్. మధుసూధనరావుగారు "దేశాన్ని పునర్నిర్మించుటకు యువకులంతా ఐక్యతతో నెహ్రూ ప్రభుత్వాన్ని బలపర్చాలని ఉపన్యసించారు. సభానంతరం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు యిచ్చారు.

కోవూరులో హైస్కూలు పెట్టాలి ! పట్టణ యువకుల ఆందోళన

కొవ్వూరు పట్టణ యువకుల సమావేశం పి. రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన కోవూరు మిడిల్ స్కూలులో జరిగింది. "తాలూకాకు ముఖ్యపట్టణమై 15000 జనాభా గలిగిన కోవూరులో వెంటనే హైస్కూలు పెట్టాలని; నైజాం నవాబు గోరీకట్టి నైజాంలో ప్రజా రాజ్యాన్ని స్థాపించుటకు స్టేట్ ప్రజలు జరిపే పోరాటాన్ని బలపర్చుతూ విరివిగా విరాళాలు వసూలుచేసి పంపాలని తీర్మానించారు. నూతన సంవత్సరానికి యం. గోపాలక్రిష్ణారెడ్డి అధ్యక్షులుగను, టి. పట్టాభిరామయ్యను ప్రధాన కార్యదర్శిగను మరి 11 మందిని కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా యెన్నుకున్నారు.

సంక్రాంతికి ఆటల పోటీలు జరపండి

తూర్పు గోదావరి జిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం రాజమండ్రిలో డిసెంబరు 3 వ తారీఖున ఎ. సోమసుందర్‌గారి అధ్యక్షతన జరిగింది. జిల్లా యువజనోద్యమ స్థాపకులలో ఒకరయిన అర్. గంగరాజుగారి మరణానికి సానుభూతి తెలియచేస్తూ తీర్మానించారు. 1948 జనవరిలో వచ్చు సంక్రాంతికి అన్ని తాలూకాలలోను పెద్ద యెత్తున ఆటల పోటీలు జరుపాలని, జనవరికి 10 వేలు సభ్యత్వాన్ని చేర్పించాలనియు తీర్మానించారు.

నవయుగ అమ్మితే అరెస్టు
నైజాం పోలీసుల వికృత చేష్టలు

సూర్యాపేటలో డిసెంబరు నవయుగలు అమ్ముతున్న సీతారామారావుగారిని స్థానిక పోలీసులు అరెస్టుచేసి వారి యొద్దనున్న నవయుగలనుతీసుకొన్నారు. వారిని జామీను పై విడుదల చేశారు.

★ యువకోలాహలం

వై. యస్. ఆర్.

తిరుణాళ్ళలో యువకుల నూతన సాంప్రదాయం

అనకాపల్లి తాలూకాలక్ష్మీదేవిపేటగ్రామంలో నవంబరు 29 న గౌరీపరమేశ్వరీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు ప్రతిసంవత్సరము పెద్దపులి మొదలగు వేషాలు వేసుకుని బండ్ల మీద ఊరేగేవారు. ఈ సంవత్సరం గ్రామ యువజనసంఘంవారు చొరవతీసుకొని ఒక నూతన సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టారు. (1) నెహ్రూదగ్గరవుండి పోలీసుచేత బ్లాకుమార్కెట్టు దారుని ఉరితీయించుట (2) నైజాం నవాబు సింహాసనంఎదుట పోలీసులు స్త్రీలను లాక్కువచ్చి చెరుస్తుంటే ప్రజలు వారికి బుద్ధిచెప్పుట. మొదలగు చిత్రాల్ని బండ్లపై ఊరేగించారు.

యువజనసంఘ నిధికి వరికోత

లక్ష్మీదేవిపేట యువకులు 25 మంది 1½ ఎకరము వరికోతకోసి కుప్పవేయగా వచ్చిన రు8-8-0 లు యువజనసంఘ నిధికి యిచ్చారు.

ఖబడ్దార్ ! నైజాం నాజీ !

బాపట్లతాలూకా పచ్చలతాడిపర్రు యువకులు దీపావళిరోజున నైజాం నవాబు బొమ్మను కట్టి 200 మంది యువకులు గ్రామవీధులగుండా త్రిప్పుచు "నైజాం నిరంకుశత్వం నశించాలని, ప్రజాపోరాటాన్ని బలపర్చాలనే నినాదాలతో తీసుకవచ్చి సత్రవ వద్ద తగలేశారు.

'బాలసంఘం' నాటకప్రదర్శనం

పచ్చలతాడిపర్రు గ్రామ బాలసంఘంవారు నవంబరు 26న"అల్లరిసూర్యం, గొడ్డకాడ" అను నాటకాలు ప్రదర్శించారు. 500 మంది ప్రజలు ప్రదర్శనకు వచ్చి బాలుర నటనా కౌశల్యమునకు మెచ్చుకున్నారు.

యువజన సంఘాలు యువకుల పురోభివృద్ధికి అనేక సంవత్సరాలనుండి కృషిచేయడం చూస్తున్నాం. ఇంతకుముందు తీరికగా ఉన్న మాగాణిప్రాంతాలలోనే యువజనోద్యమం ఎక్కువ అభివృద్ధిలోవుంది. మెట్టప్రాంతాల యువకులకు తీరికతక్కువయినా, వారిలో అణగారిని యువశక్తిని సంఘబలం ద్వారా ప్రజ్వలింపజేస్తే సమాజాన్ని ఎంత ముందుకు తీసుకుపోవచ్చో చూద్దాం !

---

1 వ పేజీ తరువాయి

దృష్టినుండి దాచుకొనుటకు యీఅభివృద్ధి నిరోధకులు జూస్తున్నారు.

పత్రికా స్వాతంత్ర్యానికి, మతకలహాల నివారణకు కంకణం కట్టుకొన్న కాంగ్రెసు సంస్థయొక్క ముఖ్యనాయకులచే రాష్ట్ర పరిపాలనా బాధ్యతలు నిర్వహింపబడుచున్న కాలంలో యిట్టినిరంకుశ ఆజ్ఞ జారీజేయబడటం విచారకరం. ఈ చర్య కాంగ్రెసు మహాసంస్థకే తలవంపులు తెస్తుంది. మంత్రివర్గం ముఖ్యంగా హోంశాఖ మంత్రి యీ ఆజ్ఞకు-తద్వారా ప్రభుత్వ ప్రతిష్ఠను ప్రజలలో మలినపర్చుటకు ఎవరు కారకులో విచారించి.బాధ్యులను శిక్షించ కోరుతున్నాం. దేశంలోమతకలహాలకు వ్యతిరేకంగా తనశక్తివంచనలేక కృషిసల్పి జయించిన పండిట్ నెహ్రూ-మత సామరస్యతకు యే యితర పత్రికకన్న హెచ్చు కృషిజేసిన 'పీపుల్స్ ఏజ్' పత్రికపై విధింపబడిన యీ నిరంకుశ ఆంక్షను తొలగించుటకు కృషిసల్పుతారని విశ్వసిస్తాం.

డీటెన్షన్ వ్యతిరేక దినోత్సవం

కాకినాడ విద్యార్థుల కార్యాచరణసంఘ ఆధ్వర్యాన డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా సమ్మె చేశారు ఆ సాయంత్రం సంతచెరువు పార్కులో బహిరంగసభ జరిగింది దానిలో విద్యార్థిఫెడరేషన్ నాయకులు శ్రీ తల్లాప్రగడ సత్యనారాయణ, మాధవరావుగార్లు, విద్యార్థి కాంగ్రెసు నాయకులు వెంకటేశ్వరరావు సి యస్ ఆర్ ఆంజనేయులుగార్లు మాట్లాడారు. ఏ. సి. కాలేజీ విద్యార్థులకు సానుభూతిగా తీర్మానం చేస్తూ పోలీసు అత్యాచారాలను ఖండించారు ఈ విధంగానే కంకిపాడు, అవనిగడ్డ, రామచంద్రపురం, ఉండి, గన్నవరం, చల్లపల్లి, వినుకొండ, తురుమెళ్ళ, తెనాలి, బాపట్ల, నిడదవోలు, నరసాపూరు, చిట్టిగూడూరు, పచ్చలతాడిపర్రు, ఉరవకొండ, కొల్లూరు, రేపల్లె, పెదకూరపాడు, ఏలూరు, రాజమండ్రి, అనంతపురం, పెదనందిపాడు కడప, పులివెందుల, విజయనగరం, ఒంగోలు, పిఠాపురం, నరసరావుపేట, మంచికలపూడి, తణుకు మొదలగు పలుప్రదేశాలలో సభలు జరిగాయి.

* * *

అమాయక విద్యార్థులపై పోలీసు దౌర్జన్యం

అనంతపురంలో 6, 7, 8 తేదీలలో పుట్‌బాల్ టోర్నమెంట్లు, జరుగునపుడు మద్రాసు టీము, స్థానిక కాలేజీ టీము ఆటలో రిఫరీ అన్యాయం చేశాడు విద్యార్థులు, న్యాయం కలుగచేయవలసిందని కోరగా పెడచెవినిబెట్టి, డిమాన్‌స్ట్రేటరయిన కె వి. రెడ్డి పోలీసులను పిలిపించి దారుణంగా కొట్టించాడు దీనికంతకూ అక్కడున్న కాలేజి ఫిజికల్ డైరెక్టరు కారకుడు. అగ్నికి వాయువు తోడన్నట్లు వీరికి ఎథెలిటిక్‌క్లబ్ కార్యదర్శి తోడయ్యాడు. వీరిద్దరూ ఈ హింసాకాండను సాగించారు విద్యార్థులు ఐక్యకార్యాచరణసంఘం ఎన్నుకొని దాని ఆధ్వర్యానసమావేశమై వారిద్దరినీవెంటనే తొలగించాలనీ, పోలీసులపై చర్యతీసుకోవాలనీ, తీర్మానాలుచేసి ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వము యిప్పటికైనా గుర్తించి ఈ హింసాకాండను ఆపుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం

* * *

ఉపాధ్యాయులకు పౌరసత్వహక్కులు కలిగించాలి

పశ్చిమగోదావరిజిల్లా టీచర్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శికి జిల్లా అధికారులు ఒక ఆర్డరుజారీచేశారు. దానిలోఆయన ఉపాధ్యాయసంఘాన్ని నిర్మించటంతప్పని, అదిప్రజాశిక్షకు వ్యతిరేకమని, ఉపాధ్యాయుల వద్దనుండి నిధిని వసూలు చేయరాదని, అదిఒక గుర్తింపబడని సంఘమని ఆరోపణలుచేశారు. పైగా గ్రాంటులు యివ్వమని బెదరింపులు. ఈ విషయం ప్రభుత్వానికితెలియపర్చారు. కాని యింతవరకు ప్రభుత్వానికి చీమకుట్టినట్లులేదు. ఇకనైనా ఆ సమస్యా పరిష్కారానికి పూనుకొని ఈ స్వతంత్ర భారతావనిలో ప్రతిపౌరునికీ, విద్యార్థికి, ఉపాధ్యాయునికి, వాక్, సభా స్వాతంత్ర్యాలు కలుగచేస్తారనిఆశించుతున్నాము. ఈవిషయమై శ్రద్ధ వహించమని హెచ్చరిస్తున్నాం

విద్యాలయవార్తలు

డి. సి. ఆర్.

* * *

'కాజ'వారి కసాయి చర్యలు

శ్రీవారి కాలేజీలో నాగుళ్ళ శ్రీరాములు అనే రెండవ సంవత్సర విద్యార్థిని "ఫిజిక్సు రికార్డు"లో తప్పు రాశాడనే నేరానికి, డిమాన్‌స్ట్రేటరు అసభ్యంగా మాట్లాడి, క్లాసుకు రానియ్యలేదు. ఇది అక్రమమని అడుగగా ప్రిన్సిపాల్‌కు రిపోర్టు చేసిరి. అప్పుడు శ్రీవారు అతనిని తప్పును అంగీకరింపమనిరి దానికి అతడు నిరాకరించగా టి. సి. తీసికెళ్ళమని హుకుం జారీ చేసిరి దానికి అంగీకరించకపోతే, వాళ్ళ తలిదండ్రులకు. అతని ప్రవర్తననుగూర్చి "బెమ్మని తిమ్మి" చేసినట్లుగా వుత్తరమువ్రాసి, టి. సి. ని తీసుకుపొమ్మని నోటీసుజారీ చేశారు. ఈవిధంగా ఆ విద్యార్థిని తమ నిరంకుశత్వానికి బలిచేశారు

ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆ విద్యార్థి జీవితాన్ని కాపాడుటకు, నేటికైనా ప్రభుత్వం కదులుతుందా?

* * *

ఉపాధ్యాయుడు లేని నేరానికి విద్యార్థులను డిటెయిన్ చేయబూనుట

రాజంపేట (కడపజిల్లా) హైస్కూలులో టైపురైటింగు ఆప్షనలు పెట్టినారు. కానివారిచ్చే 50 రూపాయలు చాలక ఉపాధ్యాయుడు వేరే త్రోవ చూచుకొన్నాడు. విద్యార్థులు, కలెక్టరు వద్దకు, స్థానికాధికారులవద్దకు ఎన్నిసార్లు వెళ్ళినను వారికి చీమకుట్టినట్లులేదు. ఈ విషయమై ఇంతవరకు ఎట్టిచర్యా తీసుకోలేదు. దీనికి హెడ్మాష్టరుగారు మాష్టరులేని నేరానికి విద్యార్థులను డిటెయన్ చేస్తానని బెదరిస్తున్నాడు. విద్యార్థుల బాగునుకోరి స్థానికాధికారులు చదువునాశనం కాకుండా శ్రద్ధ తీసికోవాలి.

సైన్సు పరికరములు లేవు

వినుకొండ (గుంటూరుజిల్లా)లో వున్న స్కూలును ఈ సంవత్సరం హైస్కూలు చేశారు కాని గత సంవత్సరంనుండికూడ సైన్సు పరికరములులేవు, కాని ఈ సంవత్సరమైనా పరికరములు వస్తాయని విద్యార్థులు ఆశించారు స్థానికాధికారులతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ వినిపించుకోలేదు. దానిమీద 28 వ తేదీన సమ్మెచేశారు. అప్పుడు స్పెషల్ ఆఫీసరుగారు పరికరములు వస్తున్నాయి అని చెప్పారు. కాని యింతవరకు రాలేదు ఈ విషయమై బోర్డువారు తక్షణమే కదలాలి.

* * *

ఐక్యతాకృషికి బాపట్లతాలూకా విద్యార్థిమహాసభ సందేశం

నవంబరు 14, 15 తేదీలలో బాపట్ల తాలూకా విద్యార్థిమహాసభ జరిగింది. మహాసభకు వివిధ ప్రాంతాలనుండి 70 మంది ప్రతినిధులు వచ్చారు, ఆ రెండురోజుల ప్రతినిధుల సమావేశానికి గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి మండే పిచ్చయ్యగారు అధ్యక్షత వహించారు తరువాత ఆర్. యస్ యస్., విచ్ఛిన్నచర్యల్ని నిరసిస్తూ, విద్యార్థిఐక్యత, మొదలగు తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదించ బడినవి. బహిరంగసభకు శ్రీ మండె పిచ్చయ్యగారు అధ్యక్షత వహించారు సభకు 2000 మందిహాజరైనారు. తరువాత హైదరాబాదు విద్యార్థి నాయకులు శ్రీ రఫీఅహమ్మద్‌గారు రాజకీయపరిస్థితులనుగురించి వివరించారు. శ్రీ మల్లవరపు రామకృష్ణారావు (ఆంధ్రవిద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి) విద్యార్థి ఐక్యత, ఆర్. యస్ యస్. పై మాట్లాడారు. తెలంగాణా నాయకురాలు శ్రీమతి స్వరాజ్యంగారు తెలంగాణా పోరాటాన్నిగూర్చి వివరించారు. తెలంగాణానిధి 28 రూపాయలు వసూలైంది. వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలంగాణా ఛాయానాటికను ప్రదర్శించారు.

* * * *

రాష్ట్రంలో 20000 మంది విద్యార్థులు, ప్రజలు బహిరంగసభల్లోనూ, 17000 మంది విద్యార్థులు సమ్మెలలోను, నిర్బంధ, డిటెన్షన్ వ్యతిరేక పోరాటసందర్భంలో పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానం విద్యాభి
ఆచార్య వెంకట రంగయ్యగారి

బ్రిటిష్‌వాళ్ళు మనదేశంపై రాజ్యాధికారం సాధించగనే తమ పరిపాలనకు తోడ్పడు విద్యా విధానాన్ని దేశంలో ప్రవేశపెట్టారు. ఈ విద్యా విధానమునకు సృష్టికర్తయైనమెకాలే తాను హిందూదేశములో ప్రవేశపెట్టబోవువిద్యా పద్ధతులతో మాతృదేశ శాస్త్రాలను, భాషలను నాశనం జేయుగల్గుతానని: భారతీయులను ఇంగ్లీషు సాంప్రదాయవ్యామోహులుగా జేయ గల్గుతానని గప్పాలు కొట్టాడు ఉన్నతవిద్యను పొందటానికేగాక కనీసం సెకండరీ విద్యను పొందుటకుగూడ ఎన్నో అడ్డుగోడలను ఏర్పరచారు. విద్యా విధానంలో పరీక్షలకు లేనిపోని ప్రాముఖ్యతనిచ్చి విద్యార్థులను విజ్ఞానవంతులుగా గాక, బట్టీయపట్టుగాజేసి భారతీయులలోని విజ్ఞాన వికాసాలు విలసిల్లకుండా అడ్డంకులుపెట్టారు స్కూలుఫైనలు పరీక్షలో కృత్రిమంగా డిటెన్షనులను ఏర్పరచి పరీక్షకు హాజరవు విద్యార్థుల సంఖ్యను తగ్గించ పూనుకొన్నారు విద్యాపరిమితిని అనవసరంగా పొడిగించి విద్యార్థిని చికాకుపర్చి, నిరుత్సాహపర్చు పద్ధతులను నెలకొల్పారు. ప్రముఖవిద్యావేత్త డి యాన్ ముఖర్జీలయొక్క యీవాక్యాలే యీసత్యాన్ని రుజువుపర్చుతాయి నాగరికతా దేశాలలో ఎన్నింటిలో మెట్రిక్యులేషన్-బియ్యే తరగతులమధ్య ఇంటర్మీడియట్ పేరుతో ప్రత్యేకపరీక్ష ఉన్నది నాకుతెలియదు. కాని ఇండియాలో యీ ఇంటర్మీడియేట్ పరీక్షలు అనేకమందివిద్యార్థులకు ఉన్నతవిద్యల (బియ్యే పైతరగతుల) యొక్క ఫలితాలను తిరస్కరించుటకుమాత్రమే ఏర్పరుపబడినదని చెప్పుటకు సందేహంలేదు,

డిటెన్షన్లు - నేటివిద్యాపద్ధతిలోని అవకతవకలను కప్పిపుచ్చుటకు మార్గం

ఇంతేగాదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు మనవిద్యావిధానంలో ఏర్పరచిన యిట్టివడపోత సూత్రాలను అనేకమంది విద్యావేత్తలు నేటి విద్యావిధాన లోపాలను, విద్యాలయనిర్వహణలోని అవకతవకలను కప్పిపుచ్చుకొనుటకు ఉపయోగిస్తున్నారు. ఇంతతోనైనా ఆగక, నేటివిద్యావిధానంలోని యీ లోపాలను సవరించి జాతీయ ప్రజాతంత్ర విద్యావిధానం కొరకు కృషిసల్పుశక్తులను, ఉద్యమ కార్యకర్తలను విద్యాలయాలనుండి బయటికి పంపుటకు అభివృద్ధివిరోధకులైన విద్యాలయాధికారులు యీ వడపోత పద్ధతులను ఉపయోగించుకొంటున్నారు. విద్యాలయాలలో సరియైన విద్యా వసతులు లేకపోవుటచే కలుగు దుష్ఫలితాలను గూడ యీ డిటెన్షన్ ముసుగు వడపోత పద్ధతుల నాధారంగా తీసుకొని విద్యార్థులను హెచ్చుమందిని తప్పించి తద్వారా విద్యాలయాల బలహీనతలను కప్పిపుచ్చుటకు నేటి విద్యాలయాధికారులు కృషిసల్పుతున్నారు.

విద్యార్థి ఉద్యమ విజయం

నేడు విద్యాలయాలలో డిటెన్షన్ల పేరుతో జరుపబడుతున్న యీకృత్రిమ పద్ధతుల నన్నింటినీ తుదముట్టించుటకు పుట్టుకనుంచీ విద్యార్థి ఉద్యమం కృషిసల్పుతూంది. మన రాష్ట్రంలో డిటెన్షన్ విధాన నిర్మూలనకు అనేకవిద్యార్థి పోరాటాలు నడపబడ్డాయి. రాష్ట్రకాంగ్రెస్ మొదలు ప్రతిముఖ్యమైన ప్రజాసంస్థ యీవడపోత పద్ధతిని నిరశించాయి ఈ ఆందోళన ఫలితంగానే నేటికి ఆంధ్ర విశ్వ విద్యాలయ సిండికేటుచే కళాశాలలలో డిటెన్షన్ పద్ధతిని నిరుత్సాహపర్చాలని తీర్మానము జేయించ గల్గింది ఈఆందోళనద్వారానే ఈ విద్యార్థులు జరుపు పోరాటాలను గురించి విచారణ జరుపుటకు ఒక ప్రత్యేక కమిటీని నియమించునట్లు జేయగల్గాం అట్లే సెకండరీ పాఠశాలలలో వెనుక హద్దూపద్దూ లేకుండా జరిగే డిటెన్షన్లను విద్యార్థి ఉద్యమబలంతో అనేకవిద్యాలయాలలో తుడిచిపెట్టగల్గాం ఇంతేగాక రాష్ట్రప్రభుత్వంగూడ విద్యార్థుల యీ ఆందోళనలోని న్యాయాన్ని గుర్తించక తప్పలేదు. ఏ స్కూలులోను నూటికి 10 మందిని మించి డిటెయిన్ చేయరాదని ఉత్తరువులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రిచే అన్ని విద్యాలయాలకు పంపబడినాయి విద్యా విధానం నుండి డిటెన్షన్ పద్ధతిని పూర్తిగా రద్దుచేయ వలయుననెడి విద్యార్థి వుద్యమఆశయం యీ ప్రభుత్వ ఆజ్ఞతో పూర్తిగా నెరవేరక పోయినా—నూటికి 10 మందికి మించి డిటెయిన్ చేయరాదని పంపిన ఉత్తర్వు విద్యార్థిఉద్యమానికొక గొప్ప విజయం.

విద్యార్థి ఉద్యమం పొందిన యీ విజయం అభివృద్ధిని కోరే ప్రతి విద్యావేత్తను సంతోషపర్చక మానదు కాని రాష్ట్రంలో పేరుమోగిన విద్యావేత్తలలో ఒకరు "ఎడ్యుకేషనల్ ఇండియా" పత్రిక సంపాదకులయిన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారిని యీ ప్రభుత్వ ఉత్తర్వు అలజడి పెట్టింది డిశంబరు "ఎడ్యుకేషనల్ ఇండియా" పత్రిక సంపాదకీయంలో శ్రీ రంగయ్యగారు డిటెన్షన్లను 10% నిర్ణయించడాన్ని గూర్చి ఏం వ్రాశారో చూడండి:

శ్రీ రంగయ్యగారి సిద్ధాంత పరిశీలన

ప్రభుత్వం నిర్ణీతమైయున్న సూత్రాలకు విరుద్ధంగా 10% కన్న మించి డిటెయిన్ చేయరాదని నిర్ణయించడం, విద్యార్థులలో విద్య ఎడ నిర్లక్ష్యతను ప్రోత్సహించుటకు; యిప్పటికే చాలవరకు పతనమైయున్న నైతిక ప్రవర్తనను మరింత దిగజార్చుటకుమాత్రం తోడ్పడగలదు. "రాష్ట్రంలో అనేక విద్యాలయాలలో విద్యార్థులు తమ చదువుసంధ్యల యెడ శ్రద్ధను తగ్గించి, విద్యార్థి కాంగ్రెసు, విద్యార్థి ఫెడరేషన్ సంస్థల సభ్యులుగా తమ విధులను నిర్వర్తించుటకు హెచ్చుశ్రద్ధను జూపుతున్నారు. విద్యపై చూపబడు యీఅశ్రద్ధఫలితంగా హెచ్చుమందివిద్యార్థులలో విద్యాస్థాయి రోజురోజుకు క్షీణించుచూ అనేకమంది పబ్లికు పరీక్షలకు కూర్చొనుటకు అనర్హులవుతున్నారు. హెచ్చుమందిని డిటెయిన్ చేయుటద్వారా ప్రధానోపాధ్యాయులు వారిన్యాయసమ్మతమైన కర్తవ్యాన్ని, బాధ్యతను నెరవేర్చిన వారవుతున్నారు. "

"విద్యార్థులలో పైతరగతికి ప్రవేశము పొందుటకు తమ కర్తవ్యమును శిక్షణతో నిర్వర్తించుట అవసరమనే భావాన్ని గాక, ఆందోళనద్వారా ప్రధానోపాధ్యాయుడ్ని · ఉపాధ్యాయులను వ్యతిరేకించుటయే సరియైన పంధాయనే భావాన్ని బలపర్చుటకు యీ ప్రభుత్వపు ఆజ్ఞ తోడ్పడుతుంది " తర్వాత ఈ పరిస్థితులను వెంటనే సరిదిద్దుటకు ప్రభుత్వం నిర్ణయించిన 10% ఉత్తర్వును రద్దుజేసి, ఉపాధ్యా

వృద్ధికి తోడ్పడుతుందా? సిద్ధాంత పరిశీలన

—యస్. వి. నరసయ్య

యులకు డిటెయిన్ చేయుటకు స్వతంత్ర్య మీయమని ప్రభుత్వానికి శ్రీ రంగయ్యగారు సూచించారు విద్యాలయాల ఆంతరంగిక పరిస్థితుల లోను, శిక్షణ మున్నగు షయాలలో ప్రభుత్వము కలుగజేసుకొన గూడదని చెప్పుచూ, నిరంకుశ అధికారులకు పూర్తి స్వాతంత్రాన్ని గ్యారంటీ జేయమన్నారు. ఈ విద్యార్థి ఉద్యమ వ్యతిరేక దృక్పథంతోనే యిదేపత్రికలో వేరొకచోట మద్రాసు విద్యాలయంపై పెత్తనము చేయుచున్న వర్గము, విద్యార్థిఉద్యమాన్ని నాశనము జేయుటకు విద్యార్థులు తమ సంస్థలను నిర్మించుకొనరాదని నిర్ణయించ ఆసిద్ధాంతాన్ని గూడ రంగయ్యగారు బలపర్చారు అంతతోనైనా ఆగక "బయట శక్తుల ప్రోద్బలంతో యీ విద్యార్థిసంస్థలు విద్యాలయాలలో కొన్నిచోట్ల జరిగిన శిక్షణా రహితమైన చర్యలకు బాధ్యుల"ని నిందమోపారు.

డిటెన్‌షన్లు ఎవరి లాభానికి ?

సామ్రాజ్యవాద పద్ధతులపై ఏర్పరుపబడ్డ పరీక్షా విధానంలో ఒక భాగమైన డిటెన్‌షన్లను గూర్చి శ్రీ రంగయ్యగారి సిద్ధాంతం పైన వివరించాను, అందులోని నిజానిజాలను కొంత లోతుగా పరిశీలిద్దాం, రాష్ట్ర విద్యా సలహాసంఘ సమావేశాన్ని ఉద్దేశించి విద్యాశాఖా మంత్రి నేటి పరీక్షా విధానమునుగూర్చి యిట్లు వివరించారు "నేటి పరీక్షా పద్ధతి ప్రతిఒక్కరిచేతను నిరశించబడింది. ఈ పద్ధతి మన బాలబాలికలను నిర్వీర్యులను జేసింది. ఈ పరీక్షా పద్ధతి యీ విద్యార్థులను పుస్తకములకు అంటిపెట్టుకొనేవారినిగా జేసింది. ఈ పరీక్షా పద్ధతి ఫలితంగానే వారి వయస్సుకు మించిన కాఠిన్యత అలవర్చబడుతుంది." నేటి పరీక్షా విధానాన్ని (నేటి డిటెన్‌షన్ విధానం నేటి పరీక్షా విధానంలో ఒకభాగం మాత్రమే) బలపర్చుతూ అట్టి విధానాన్ని మార్చుటకు విద్యార్థులు జరుపు ఆందోళనకు అనేక పేర్లుపెట్టి నిందించిన శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారే నవంబరు "ఎడ్యుకేషనల్ ఇండియా"లో పరీక్షా విధానంపై సంపాదకీయంవ్రాస్తూ పైన ఉదహరించిన విద్యాశాఖమంత్రి ప్రకటననుగూర్చి ఏం వ్రాశారో చూడండి "ఈ అభిప్రాయాలు (పై విద్యాశాఖమంత్రి అభిప్రాయాలు) అన్నీ నిజమైనప్పటికి, ఇవి నేటిపరీక్షా విధానంలోని కొన్నిలోపాలను మాత్రమే వివరించుచున్నవి. నేటిపరీక్షా విధానం విద్యార్థులలోను, ఉపాధ్యాయులలోను నిర్వీర్యతను ప్రవేశపెట్టింది. ఇది నేటిపరీక్షావిధానం కల్గించిన దుష్ఫలితాలలోకెల్ల తీవ్రమైనది" నేటిపరీక్షావిధానాన్ని యింతనిశితంగా విమర్శించిన శ్రీ రంగయ్యగారే యీపద్ధతి నిర్మూలనకై కృషిసల్పే విద్యార్థి ఉద్యమాన్నినిందించుటలోగాని. అనేక అభాండాలు యీ ఉద్యమంపై రుద్దప్రయత్నించుటలో గాని ఏమిన్యాయమున్నది ? ఈసిద్ధాంతీకరణ ఆచార్య రంగయ్యగారి సూత్రాలలోని బలహీనతను ప్రదర్శించుటలేదా ?

ఇంతేగాదు. శ్రీ రంగయ్యగారు పరీక్షలు-అవి నెరవేర్చవలసిన కర్తవ్యములగూర్చి ఇదే సంచికలో (నవంబరు) చర్చించుతూ "పరీక్షలు విద్యార్థి ఏభాగంలో వెనుకబడియున్నాడో కనుగొనుటకు తోడ్పడాలి అప్పుడే ఆలోపమును సరిదిద్దుటకు కృషిజేయగలం." పరీక్షలు ఉపాధ్యాయునికిగూడా చాలతోడ్పడతాయి. ఉపాధ్యాయుడు తనబోధనలో ఎచ్చటమార్చుకోవలయునో, ఆయన బోధనాపద్ధతు లెంతవరకు సక్రమంగా యున్నవో తెలుసుకొనుటకు గూడ తోడ్పడుతవి"

నేటిపరీక్షా పద్ధతి యిందుకు తోడ్పడుటలేదని - అందులోని ప్రధానలోపాలనుగుర్తించి గూడ శ్రీరంగయ్యగారు డిటెన్‌షన్ విధానమును ఎట్లు బలపర్చుతున్నారో. దురూహ్యముగానున్నది, నేటి డిటెన్‌షన్ విధానమును ఉపయోగించుకొని స్కూలుయొక్క బలహీనతలకు, ఉపాధ్యాయుని లోపాలను కప్పిపుచ్చుతూ విద్యార్థి జీవితంతో చెలగాటమాడటం జరుగుతోంది ఇప్పుడున్న విద్యావిధానం విద్యార్థిలో విద్యయెడ శ్రద్ధను హెచ్చుజేయుటకు తోడ్పడదు. పైపెచ్చు విరక్తిని పుట్టిస్తుంది, ఏఒక్కస్కూలులోను సరియైన బోధనాసదుపాయాలు లేవు, "ఉపాధ్యాయులలోని నైపుణ్యం యీ కాలంలో చాల క్షీణించినదని" శ్రీరంగయ్యగారే అంగీకరించుచూ—యీలోపాలనెల్ల కప్పిపుచ్చుకొని పబ్లిక్ పరీక్షలో మాత్రం కృత్రిమంగా (హెచ్చుమందిని సెలక్షన్సులో డిటెయిన్ చేయుటద్వారా) హెచ్చుమంది ప్యాసయినట్లు జూపుటకు తోడ్పడు డిటెన్‌షన్ పద్ధతిని బలపర్చుట ఎట్లు సరియైన విద్యా సూత్రం కాగలదు ? ఈపద్ధతి విద్యార్థికి విద్యపై విరక్తి పుట్టించుటకు: ఒక సంవత్సరకాలం యితరుల తప్పిదములకని విద్యార్థిజీవితమును నాశనం జేయుటకు మాత్రం తోడ్పడగలదు. చివరకు కేంద్రప్రభుత్వముచే నియమింపబడ్డ కేంద్ర విద్యాసలహాసంఘంగూడ సెలక్షను పరీక్షలను గూర్చియిట్లు తనఅభిప్రాయాన్ని తెలియపర్చింది. "సెలక్షను పరీక్షలు శాఖాలలోగాని, స్కూల్సులోగాని చెర్చుకొనునప్పుడు మంచిపనికి తోడ్పడుతవి. సెలక్షను పరీక్షలు మిడిల్‌స్కూలు; హైస్కూలు పదలు సంవత్సరాలలో చెడుఫలితాలను కల్గిస్తాయి. నేడు హైస్కూళ్ళలో జరిగే డిటెన్‌షన్లన్నీ పబ్లిక్ పరీక్షలకు ముందు మూడునెలలుండగా జరుగు సెలక్షనులనుండేనని గుర్తించిన నేటి డిటెన్‌షన్‌లను బలపర్చుటకు ఏ విద్యావేత్తా సాహసించడు.

శ్రీ రంగయ్యగారికి మా విజ్ఞప్తి

పై విషయాలు ఒక దానిని స్పష్టపర్చుతున్నాయి. శ్రీ రంగయ్యగారి సిద్ధాంతరీత్యా నేటి పరీక్షా విధానాన్ని ఖండిస్తున్నారు. కాని ఆచరణలో నేటి పరీక్షా విధానమును మార్పుజేయ కృషిజేయు ఉద్యమాలను విమర్శించుటయేగాక వాటిపై లేనిపోని నిందలుమోపారు అది ఆచరణలో నేటి విధానాన్ని అట్టిపెట్టుటకే తోడ్పడుతుంది కాని, సూత్రప్రాయంగా ఐనా తాము కోరే మార్పులను విద్యావిధానంలో అమలుపర్చుటకు తోడ్పడదు తమ వాదనలోని ఈబలహీనతను, పైవిధ్యాన్ని శ్రీరంగయ్యగారు గుర్తిస్తారని ఆశిస్తాం. "రేపటినుండి సెలక్షను పరీక్షలలో 10% కూడ డిటెయిన్ జేయకుండ అందరూ పై పరీక్షకు కూర్చొను వీలు కలిగించాలని విద్యార్థులు ఆందోళనము బయలుదేరదీసినా విచిత్రంలేదు. అప్పుడు ప్రభుత్వం విద్యార్థుల యీ ఆందోళనకు లొంగుట తప్ప వేరు గత్యంతరం లే"దంటూ నేటి ప్రభుత్వ ప్రకటన ద్వారా విద్యార్థుల కోర్కెలను పూర్తిగా కాక పోయినా కొంతవరకయినా

(మిగతా 28 వ పేజీలో)

ఆంధ్రనాటకరంగం బాగుపడాలంటే?

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

ప్రపంచంలో ఏదేశ చరిత్రచూచినా ఆ దేశంయొక్క అభివృద్ధి అంతా ముఖ్యంగా లలిత కళలమీద ఆధారపడివుంది. అభినయం సంగీతం, సాహిత్యం, శిల్పం,చిత్రకళ, వీటినే మనం లలితకళలంటాం. ప్రతిదేశం. ప్రతి జాతియొక్క అభివృద్ధి అంతా యీ లలిత కళలను అంటి పెట్టుకునే వుంటుంది, యివిఅన్నీ కూడ ఒకే తల్లిబిడ్డలు, యీ కళలు అనాది సమాజంనుండీ అభివృద్ధి పొందుతూ ప్రజలను విజ్ఞానవంతులుగాచేస్తూ దేశకళ్యాణానికి పట్టుగొమ్మలై వున్నాయి.

నాటకరంగానికి హంగులు

ప్రాచీన అనాగరిక జాతులనుండి వుద్భవించి రాను రాను ప్రత్యేకవ్యక్తుల చేతుల్లోపడి తుదకు రాజప్రాసాదముల్లో వున్నాయి యీ లలిత కళలు. ఆ విధంగా కొంతకాలం ఆస్థానాల్లోనే వున్నాయి. అనాడు కవిత్వం రాజుల కొరకు వ్రాసేవారు. శిల్పం రాజులకొరకు చెక్కేవారు. గానం రాజులను గురించి పాడేవారు. ఆ విధంగా ఆనాటి రాజులు, సామంత రాజులు కళలనుపోషిస్తూ ఆదరించారు. క్రమేపీ రాజులు పోయారు. రాజ్యాలు పోయినాయి వాటితోపాటు కళలుకూడ జీర్ణించి పోయాయి. కాని ఆనాటి రాజులు కళలను ఎంతో అభివృద్ధిలోకి తెచ్చారు, ఆస్థానాల్లో కళాకారుల్ని పోషించారు. పండితుల్ని పోషించారు. శిల్పకారుల్ని పోషించారు. అందువల్ల ఆనాటి కళాకారుల దృష్టి అంతా, రాజుల ఆశయం కొరకు కేంద్రీకరించారు అందువల్లనే కళలు ఆ నాలుగు గోడల్లోనే వుండి పోయాయి. ప్రజల కందుబాటులో లేక పోయాయి. రాజుల మెప్పు కొరకు కళాకారులలో ఒకరి కొకరు పోటీపడి ఎక్కువ పారితోషికాలు పొందటానికి వారివారి నిపుణత్వాన్ని చూపించేవారు. మొత్తం మీద కళలయొక్క శిఖరాన్ని అందుకున్నాయి. అంతవరకు బాగానే వుంది కాని దేశంలో సర్వకాల సర్వావస్థలయందు నూటికి 95 మంది కష్టజీవులయిన అజ్ఞాత ప్రజాసామాన్యం మాత్రం యీ కళలకు దూరంగానే వున్నారు. అవి ప్రజాభిప్రాయాన్ని చూరగొనలేక పోయినాయి. ప్రజల నుత్తేజ పరచ లేక పోయాయి. అంతా ప్రేమతోనూ, శృంగారంతోను, ఆధ్యాత్మికంగానే వుండి పోయాయి ప్రజాజీవితాలను ప్రతిబింబించే విధంగా లలిత కళలు అభివృద్ధి పొందలేదు పేద ప్రజలనుత్తేజపర్చింది వుపకళలయిన తోలుబొమ్మలు, యక్షగానాలు, వీధిభాగవతాలు,బుర్రకథలు, సుద్దులు, పిచ్చిగుంటకథలు యీలాంటిపాటలే యీనాటికి పల్లె ప్రజల హృదయాలలో నాటుకొని వున్నాయి కళ అనేది కళకోసమేకాదు, అది మానవ జీవితాలను తీర్చి దిద్ది నపుడే నిజమైన కళ. నూటికి నూరుమంది ఆనందించ గలిగినపుడే దాని పరమార్థం వుంటుంది. కళ అనేది ప్రజలకు చెందిన ఆస్తి. అది ప్రజల ప్రేమాతిశయాన్ని పొంది. వారి హృదయకుహరాల్లో నాటుకుపోయి వారి యొక్క అభ్యుదయానికి మార్గదర్శకంగా వుండాలి, అదే నిజమైన కళ. అందుకు అందరూ పూనుకోవాలి ముఖ్యంగా మన ఆంధ్రనాటకరంగాన్ని విశాలాంధ్ర ప్రజావిజ్ఞాన వికాసానికి తోడ్పడేటట్లు వినియోగించుకోవాలి. అందుకు ముఖ్యమైన బాధ్యులు రచయితలు.

ఈలోపాలు సవరించుకుంటే ?

పైన చెప్పబడిన లలితకళల్లో రచనవుంది. రచనలో వుత్తమదశను పొందినది నాటకము అల్లాగే కళలలో నాటకంముఖ్యమైంది తక్కిన లలితకళలన్నియు నాటకరంగాలం కొరమునకు ఎంతగానో తోడ్పడతాయి. నాటకాన్ని వ్రాయటానికి ఒకరచయిత వ్రాయగలడు. దానిని ప్రదర్శించడానికి కొంతమంది నటకులుకావాలి. యీ నటకులకు కావలసినంత విజ్ఞానం సంస్కారము వుండాలి. యీ నటకులయొక్క సమిష్టి పరిశ్రమతో నాటక నిర్మాణానికి కావలసిన హంగుల నన్నిటిని సమకూర్చాలి. దీనితోనే నాటకం పూర్తికాదు, అందుకు కావలసిన సంగీతము, వాయిద్యాలు వుండాలి. రాళ్ళనుకరిగించే మధుర గానాలు, ప్రేక్షకుల నుజ్జీతలూగించే పాటలు, అక్కడక్కడపెట్టి ప్రేక్షకులను రంజింపజేయాలి, యింతటితో నాటకం పూర్తికాదు యీనాటకంయొక్క ఇతివృత్తాన్ననుసరించి, రంగస్థలం ఉండాలి (స్టేజి) విశాలవంతమైనదిగా వుండాలి, అందుకు తగినశిల్పం, చిత్రం, సహాయకంగా తెరలు అవివుండాలి. అంతటితో చాలదు నాటకాన్ని నడుపుటకు సరియైన సూత్రదారుడు- అతనే స్టేజీకి డైరక్టరు-వుండాలి. స్టేజీలోకి కావలసిన పరికరాలు లైట్లు తగినతెరలు వుండాలి ఇక నటకులకు సరియైన వేషధారణకు కావలసిన దుస్తులు వగైరాలన్నీ సమకూర్చాలి, ఇన్నిహంగులు సరిగా సమకూడినా నాటకంలోని ఇతివృత్తం, భాష ప్రజల హృదయాలను చూరగొనేటట్లు లేకపోతే ప్రయోజనంలేదు. పైన సూచించిన హంగుల నన్నిటినీ మనం ఏనాడు పూర్తిచేయ గలుగుతామో ఆనాడు ఆంధ్ర నాటకరంగం బాగుపడుతుంది చూచేప్రజలు తప్పక వుత్సాహాన్నిస్తారు కళను ముందుకు తీసుకుపోతారు. ఇన్నిహంగులు కూడినప్పుడే నాటకముఆడినా పాడినా అభినయించినా రాణించుతుంది. అది నాటకమనిపించుకుంటుంది. అప్పుడు నాటకం రచించిన రచయితయొక్క వుద్దేశ్యం ఆదర్శం నటకులద్వారా ఆచరణలోకి వస్తాయి.

అప్పుడే కళయొక్క ప్రయోజనం

పై హంగులన్నిటినీ పూర్తిజేసుకున్న నటకులు వున్నది వున్నట్లుగా ప్రజల హృదయాల్లోకి తీసుకుపోగలుగుతారు. వారి నానందపర్చగలుగుతారు, ఒకకార్యక్రమాన్ని ప్రజలకివ్వగల్గుతారు. కార్యోన్ముఖులుగా చేస్తారు. ఆనాడు మనం దేశ కళ్యాణంకోసం మానవ జీవిత సర్వ సౌఖ్యాలకోసం ప్రజా సామాన్యన్నంతా ఏకబాటను నడవటానికి అవకాశం వుంటుంది. ఆనాడే లలితకళలకు పోషణవుంటుంది. ఆనాడే కళాకారుల్ని పోషిస్తారు. యీ పరిస్థితి వున్ననాడే ఆంధ్ర నాటకరంగం బాగుపడుతుంది. ఇందుకు ముఖ్యంగా ఆంధ్ర దేశంలోవున్న నటీనటకులు, రచయితలు, చిత్రకారులు, డైరెక్టర్లు మొదలైన కళాకారులంతా కలిస్తేనే మన నాటకరంగం బాగుపడుతుంది.

ఇందుకు రచయితలు పూనుకోవాలి

ముఖ్యంగా నాటకరంగాన్ని ముందుకు తీసుకుపోవాలంటే చేయి తిరిగిన రచయితలుండాలి నేటి నాటక రంగహీనస్థితికి ముఖ్యకారణం రచయిత, తరువాత నటకులు మనకు

మచ్చుతునకలు ★ ★ చిచ్చురవ్వలు

ఏలూరులో నవంబరు 29వ తేదీన ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధకళాశాలలో పని చేసే లెక్చెరర్లు సమావేశమయ్యారు. ప్రస్తుత విద్యావిధానాన్ని ప్రశంసిస్తూ అది యేభాషలో (ఇంగ్లీషు) చెప్పబడుచున్నదో అదేభాషలోనే యికముందు కూడ విద్యాబోధన జరగాలని తీర్మానించారు ప్రస్తుత 'బానిస విద్యావిధానం సామ్రాజ్యవాదుల బంటు మెకాలే నిర్మించిన చట్టాలపై నడుస్తున్నదని, విజ్ఞానాభివృద్ధికిగాక గుమాస్తాలను తయారుచేసేందుకే ఉపయోగ పడుతున్నదని, యింగితజ్ఞానమున్న ప్రతివారు అంగీకరిస్తున్నారు. బానిసవిద్య నార్జించిన మన పండితులకు పాశ్చాత్య భాషావ్యామోహ మింకా వదలలేదు. పై తీర్మానాన్ని బలపర్చిన శ్రీ రామారావుగారు భాషా ప్రయుక్తరాష్ట్రాలుగా దేశం విభజించబడితే దేశమంతా 'పాకిస్థాన్‌ల' మయంగా మారిపోతుందని మొసలికన్నీళ్ళు కార్చారు అలా కాకుండా ఇంగ్లీషులో విద్య బోధ చేస్తే "విశాల దృక్పథం" యేర్పడుతుందని వితండవాదన చేశారు బానిస విద్యావాతావరణంలో పెరిగిన మన లెక్చరర్ల విజ్ఞానం వెర్రితలలు వేసింది ఇకనైనా బానిస విద్యావిధానాన్ని బలపర్చే సంకుచిత దృక్పథాన్ని వదలుకుని, మాతృభాషాబోధనకు దోహదమిస్తారని ఆశిస్తాం.

* * *

వ్యక్తులవద్దనున్న ఆయుధాలన్నిటినీ అధికారుల కిచ్చివేయాలని కృష్ణాజిల్లా మేజిస్ట్రేటుగారు ప్రకటించారు. బందరు ప్రిన్సిపాలు కాజ శివరామకృష్ణయ్యగారివద్దనున్న పిస్టలునుకూడ వశపర్చుకున్నారా? లేక "ఆత్మరక్షణకై" పిస్టలు తెచ్చుకున్న శ్రీ 'కాజ' వారిమీద ప్రభుత్వము కరుణవహించుతుందా? కృష్ణాజిల్లా సర్యటనలో మాత్రం జేబులోదాచి ప్రయోగించకుండాను, జిల్లా దాటిన తరువాత పిస్టలుతీసి "దుష్టశిక్షణ" కొరకు ప్రయోగించుటకు 'కాజ' వా రనుమతి పొందుతారేమో? 'కాజ'వారు పిస్టలునుకోరితే సైప్పుదొరగారు రైఫులును కోరవచ్చు. సర్ రెడ్డిగారు తేలిగ్గా రికమెండు చేస్తారు.

మంచి రచయితలుగాని, మంచి నటకులుగాని లేక, ఇటువంటి హీనస్థితి సంభవించిందా? కాదు అందుకు శ్రద్ధ వహించకపోవటం, కళాదృష్టి లోపించటమే. సామాజిక జీవితాన్ని మార్పు చేసే సంఘర్షణలో రచయిత ప్రధాన బాధ్యత వహించాలి పాతకొత్తల మేలుకలయికతో ప్రతి రచయితా సంఘ అభ్యుదయాన్ని కాంక్షించే రచనలు వ్రాయాలి సంఘ జీవనంలో వున్నకుళ్లునుపోగొట్టటానికిరచయితలుతోడ్పడితేనే సమాజం బాగుపడుతుంది. కవిత్వంకోసం కవిత్వం వ్రాయగూడదు. దానిని ప్రజా జీవితాలతో మేళవించినప్పుడే దాని ఆదర్శం నెరవేరుతుంది. ఈ సత్యాన్ని రచయితలు గుర్తించాలి రచయితలు వారియొక్క విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అజ్ఞానంలో వున్న ప్రజానీకాన్ని, విజ్ఞానవంతులుగా చేయడమే తనపనిగా చూడాలి ప్రపంచ మానవ అభ్యుదయంకోసం తనకళాన్నినడపాలి తన శక్తినంతా వుపయోగించాలి, ప్రజలలోవున్న బానిసభావాలను దూరంచేయాలి. మానవుల యొక్క వాస్తవికమైన జీవితాన్ని సృష్టించాలి

మనం ఎప్పుడూ మనలోవున్న లోపాలను ఆత్మపరిశీలన చేసుకున్నప్పుడే ముందుకు పోగలుగుతాం అందువల్ల మనం ఏమి చేయలేకపోయామో తెలుసుకుందాం. ఇంతవరకు వచ్చిన నాటకములు చూస్తే కళ్ళవెంట నీళ్లొస్తాయి. ఒక సత్యాన్ని విరూపించటానికి దేవుడు, దయ్యాన్ని సృష్టించి, మానవునియొక్క శక్తిసామర్థ్యాలను మరుగుపర్చి, యితివృత్తంలో వున్న సత్యాన్ని విరూపించలేక, భగవంతుని ప్రత్యక్షంచేసి పరిష్కారాలు చేయించారు. ఇందువల్ల కళ అభివృద్ధి పొందవచ్చు కవితా శక్తి అభివృద్ధి పొందవచ్చుకాని అది ప్రజల యొక్క శక్తిసామర్థ్యాలను విరూపించలేదు వాళ్ళకొక నూతన మార్గాన్ని చూపించలేదు. పైపెచ్చు అసహనానికి, పిరికితనానికి, విస్పృహకు దారి చూపించారు. అవే మన పురాణ నాటకాలు ఈ నాటకాలు జూచిచూచి ప్రజలు విసుగెత్తిపోయారు, ఒకేరకమైన ఒకేభావాలుగల నాటకాలను ప్రజలు ఎంతవరకు చూడగలుగుతారు? మానవుడు ప్రకృతిని జయిస్తూ రోజురోజూ అభివృద్ధి పొందుతున్నాడు. సంస్కృతి వేష, భాష, నాగరికతల్లో అభివృద్ధిలోకి వస్తున్నాడు. మానవుడు చేయలేని పనిలేదని విరూపించే యీ యంత్రయుగంలో, ఒక పూజచేస్తే ఒకవరం లభిస్తుందని, ఒక కొబ్బరికాయ కొడితే కుమారుడు పుడతాడని, సత్యాన్ని విరూపించటానికి హరిశ్చంద్రుడు భార్యను అమ్మినాడని, కుష్టు రోగి వేశ్య నడిగితే పరమపతివ్రత సుమతి వేశ్య దగ్గరకు తీసుకువెళ్ళి తన పతివ్రతా ధర్మాన్ని కాపాడిందనీ యిట్లా అనేకవిధాలుగా మన నాటకాల్లో ప్రతిబింబించివున్నాయి. ఇవి ప్రజల నుద్ధరించకపోగా, అవినీతిలోకి దారి తీస్తున్నాయి.

చారిత్రకనాటకాలు

పురాణనాటకాలు విసుగుపుట్టి, చరిత్రనాటకాలు కావాలన్నారు. అందుకు రచయితలలో కూడమార్పురాసాగింది కారణంనానాటికి అభివృద్ధిపొందే ప్రజాచైతన్యాన్ని అనుసరించటం. జాతీయవుద్యమ ప్రభావం పడటం, బానిసత్వంతో వున్న జాతిని వుత్తేజపర్చాలనే ఆ కాంక్షయే చారిత్రకనాటకాలు వ్రాయటానికి దారితీసింది. ఇందుకు భారతవీరుల్ని, భారతీయ పౌరుషాన్ని చిత్రించాలనుకున్నారు ఇంతవరకు బాగానేవుంది. అందుకు వారిని అభినందించాల్సిందే. కాని యీనాటకాలను వ్రాయడంలో ప్రభుత్వానికి జంకి, చరిత్రను విరూపించక కలందాటవేయడం సరిగా చరిత్రను అర్థంచేసుకుని వ్రాయలేకపోవడం. జరిగింది. పైపెచ్చు కొన్నినాటకాలలోకులమతద్వేషాలను రేకెత్తించటంవల్ల ప్రభుత్వనిర్బంధానికి గురి అవడం తటస్థించింది అందువల్ల చరిత్రనాటకాలుకూడ రాణించలేదు తరువాత అనేక సాంఘికనాటకాలు వచ్చాయి.

సాంఘిక నాటకయుగానికి గురజాడ అప్పారావుగారు నూతనజీవం పోశారు. వారు రచించిన 'కన్యాశుల్కం' గద్యనాటిక శాశ్వత కావ్యంగా నిలచిపోయింది ఆయన తర్వాత చాలాకాలంవరకూ జాతీయోద్యమ ప్రోత్సాహం లేకపోవుటచేత ఎక్కడో చెదురుగాతప్ప (అవి కూడారాణించలేదు) సాంఘికనాటకాలురాలేదు. ఇటీవల నార్లవారు ఏకాంకనాటికలద్వారా, కొండముదిగోపాలరాయశర్మ, ఆచార్యఆత్రేయ సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావుగారిలాంటి అభ్యుదయ రచయితలు ఈ లోటును కొంతవరకూ తీర్చారు అయితే తెలుగునాట ఉన్న నాటకతృష్ణను ఈ కృషి మాత్రమే తీర్చలేదు ఇంకా రచయితలు రావాలి మనప్రజల సమస్యలపై తమదృష్టిని కేంద్రీకరించాలి. తెలుగు నాటకరంగానికి నూతనశోభ తేవాలి.

గుంటూరు పోరాట విచ్ఛిన్నకులెవరు?

ఎ. యస్. ఆర్. నిజస్వరూపం

—మల్లవరపు రామకృష్ణారావు

అక్టోబరు 29 న మూసివేయబడ్డిన గుంటూరు ఏ సి కాలేజి నవంబరు 25 న తిరిగి తెరవబడింది. కాలేజి తెరిచే సమయానికి ప్రిన్సిపాల్ శ్రీ నాగభూషణరావుగారిని డిబారు చేయించాడు విరంకుశవాది డాక్టరు సైప్స మరి 30 మందికి సర్టిఫికెటులు యిచ్చి కాలేజినుంచి పంపుతానని రిజిష్టరు నోటీసులు జారీచేశాడు. తిరిగి విద్యార్థిలోకం - తన విరంకుశత్వానికి పుటం వేస్తుందని అమెరికన్ ప్రిన్సిపాల్‌కు తెలుసు కాని యీ అభివృద్ధి విరోధకుల మరానికి అధిపతిగా సి ఆర్ రెడ్డి వున్నంతకాలం తాను భయపడవలసిన అవుసరం లేదనుకున్నాడు. దీనికి పైపెచ్చు యీ విరంకుశవాదులకు ప్రభుత్వం తోడునీడయింది.

మద్రాసులోవున్న అమెరికన్ కాన్సలేటు కూడా డా సైప్సను కాపాడమని మంత్రివర్గాన్ని శరణుజొచ్చినట్లు, మంత్రివర్గం ఉదారంగా అభయహస్తమిచ్చినట్లు తెలుస్తోంది కాని గుంటూరు విద్యార్థులు చలించలేదు. 'విజయమో, వీరస్వర్గమో' అన్నట్లు విద్యార్థుల పౌరసత్వహక్కుల రక్షణకొరకు జరుగు పోరాటానికి నడుంబిగించారు. పట్టణవిద్యార్థి కార్యాచరణ కమిటీ ఈ పోరాటానికి సారధ్యం వహించింది.

కాని 'పానకంలో పుడకలాగా' విద్యార్థి కాంగ్రెసు కార్యాచరణ సంఘం పేరుతో విద్యార్థి కాంగ్రెసు రంగావర్గపు నాయకులు శ్రీ సుంకర. ఎ. ఏస్. ఆర్. మొదలయినవారు 25 వ తేది 9 గం. లకు కాలేజిముందు నిలబడి మేగఫోనులలో ఉపన్యాసాలు యిస్తున్నారు. మరొకప్రక్క విద్యార్థి కార్యాచరణ నాయకుల ఉపన్యాసాలు, పోలీసువాన్లు ఒకటి తర్వాత ఒకటికాలేజీకి వచ్చినాయి. జిల్లా కలెక్టరు నుంచి పోలీసువరకు అరంగంమీద వున్నారు ఈ ఉపన్యాసాలకు పరమానంద భరితులవుతున్నారు. కాని విద్యార్థుల, పట్టణ ప్రజల హృదయాలు ఆదృశ్యాన్నిచూచి క్షోభించిపోతున్నాయి క్రోధావేశ పూరితులవుతున్నారు. ఎందుకో తెలుసా? పోలీసురాజ్యం సాగించబడే సమయంలో, రోడ్డుకు యిరుప్రక్కలా "సమ్మెచేయాలనీ", "యిది కమ్యూనిస్టుల కుట్ర. అంతా కాలేజికి వెళ్ళండి" అని పరస్పర వైరుధ్యభావాలు కలిగిన ఉపన్యాసాలు వినబడుతున్నందుకు ప్రజలు ఆవేదన పడ్డారు "కాలేజికి వెళ్ళమని" ఉపన్యాసం యిచ్చేవారు డా. సైప్స ఏజంట్లు కాదు! పోలీసుల ఏజెంట్లు కాదు!! విద్యార్థి కాంగ్రెసు రంగాపక్షపు నాయకులైన పసుపులేటి కోటేశ్వరరావు, ఏ ఎస్. ఆర్ గార్లు విద్యార్థి సేవకులమని చెప్పుకుంటున్న ఈ నాయకమ్మన్యులు విద్యార్థి ఉద్యమ ద్రోహానికి తలపడ్డారు. ఈవిచ్ఛిన్నకర కుట్రలను చీల్చి చెండాడుతామని విద్యార్థిలోకం సవాలుచేసింది. విద్యార్థుల త్యాగదీక్ష మరింత ఎక్కువైంది అరెస్టులు జరిగాయి. లాఠీచార్జీ జరిగింది. ఇంతలో ఏ ఎస్ ఆర్. మొదలైనవారు "మేము వీరులం మమ్ములను అరెస్టు చెయ్యండి" అని, విద్యార్థులను "సమ్మె చెయ్యమని" పిలుపు యిచ్చి, ప్లేటు మార్చారు. అరెస్టుఅయ్యారు వీరి శిష్యులలో ఒకరు దశరధరామయ్యగారు సమ్మెకు కారణమైన "కమ్యూనిస్టుకుట్ర" (15మంది విద్యార్థులను కాలేజీనుంచి వెళ్ళగొట్టడం సమ్మెకు కారణం)ను బలపరుచుతూ విరశనదీక్ష బూనారు.

ఈ పోరాటంలో రాష్ట్రకాంగ్రెసు ఉపాధ్యక్షుని ప్రవేశం

విద్యార్థుల పోరాటం అచంచలదీక్షతో సాగుతోంది. రాష్ట్రంలోని ప్రజాసంఘాలు. విద్యార్థులు గుంటూరు విద్యార్థులకు అండగా నిలబడ్డారు. రాష్ట్ర కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డిగారు 26 వ తేదీరాత్రి గుంటూరు వస్తారని విద్యార్థులకు తెలిసింది విద్యార్థి కార్యాచరణ సంఘం, పోటీసంఘం (సుంకర వర్గంవారిది) వారు శ్రీ తిమ్మారెడ్డిగారికి రైల్వే స్టేషనులో ఘనమైన స్వాగత మిచ్చారు. 27 వ తేదీన పట్టణ విద్యార్థి కార్యాచరణ నాయకులు శ్రీ తిమ్మారెడ్డిగారి దగ్గరకు వెళ్ళి పరిస్థితులను వివరించి సహాయాన్ని అర్థించారు. కాని వీరు విద్యార్థుల పోరాటాన్ని సానుభూతితో చూచుటకు బదులుగా మీరు సమ్మె నోటీసు యిచ్చారా? మీ సమ్మె రికార్డు చూపండి? అని లాయరు ప్రశ్నలు అడిగారు విద్యార్థి కార్యాచరణ సంఘ నాయకులు సమ్మె రిపోర్టులు, కరపత్రాలు చూపి, సమ్మెనోటీసులివ్వటానికి విద్యార్థుల పోరాటం ట్రేడ్‌యూనియన్ పోరాటంకాదని సమాధానం చెప్పారు. పోటీసంఘంవారి రిపోర్టు చూపమన్నారు. పోరాటంలో వుంటేగా, రిపోర్టుకు సమ్మె నోటీసు యివ్వలేదు కనుక సమ్మె అక్రమమైనదని, సమ్మె విరమించమని తిమ్మారెడ్డిగారు సెలవిచ్చారు అది అసాధ్యం అన్నారు విద్యార్థులు

తిమ్మారెడ్డిగారి విచ్ఛిన్నచర్యలు

ఇకలాభంలేదని, సమ్మెను విచ్ఛిన్నం చేయటానికి పూనుకొన్నారు. కాళ్ళు అరిగేటట్లుగా ప్రిన్సిపాల్ చుట్టూ రెండురోజులు తిరిగారు, పోలీసుచుట్టూ ప్రదక్షణాలు చేశారు 29 వ తేదీ వుదయం పోటీ సంఘంవారు, సమ్మెను విరమించామని ప్రకటించారు. కాలేజి నుంచి పోలీసులు వెళ్ళిపోతారని, అరెస్టు అయిన విద్యార్థులను బేషరతుగా విడుదలచేస్తారని, 15 మంది విద్యార్థుల జీవితాన్ని మధ్యవర్తుల కమిటీకి వదిలామని ప్రకటించారు. విశ్చల దీక్షతో పోరాడే విద్యార్థులలో విభ్రాంతికలిగేటట్లు, విద్యార్థి ఐక్యతకు గండి కొట్టారు. విద్యార్థులలో చీలికలను కల్పించారు. 30 సాయంకాలం జైలులో వున్న ఖైదీలలో పోటీ సంఘంవారిని తిమ్మారెడ్డిగారు కలుసుకొని, వారిని జామీను మీద వదిలించారు. ఇతర విద్యార్థివీరులను కనీసం పలకరించనయినా లేదు. ఒకే ఆశయంకొరకు పనిచేసిన విద్యార్థి ఖైదీలను చీలదీశారు, విద్యార్థులలో గందరగోళాన్ని చొప్పించారు. కాని 30 వ తేదీ సాయంకాలం విద్యార్థి కార్యాచరణ సంఘం బహిరంగసభ జరిపింది. "సమ్మె ఎందుకు విరమింపజేశారో సమాధానం చెప్పుకోమని తిమ్మారెడ్డిగారిని తీసుకురమ్మని పోటీసంఘంవారిని నిలదీశారు, సమ్మె కొనసాగించాలని విద్యార్థులు నిర్ణయించారు.

ప్రభుత్వం కదలిక - ఉద్యోగులకుట్ర

ప్రజల, విద్యార్థుల ఆందోళనకు ప్రభుత్వం దిగివచ్చింది. గుంటూరు యం ఎల్. ఎ లతో కూడిన విచారణకమిటీని 30 వ తేదీకి ప్రభుత్వము గుంటూరు పంపింది. వారువచ్చి,

జామీనుమీద మిగిలిన 50 మంది విద్యార్థిఖైదీలను విడుదల చేయించారు. ఇంతలో ఒక కుంభకోణం జరిగింది. 29 వ తేదీ రాత్రి 8 గంటలకు కలెక్టరు ఉత్తర్వుప్రకారం విద్యార్థి ఖైదీలను ముందుగా ఎవరికి తెలియచేయకుండా, మేజస్ట్రేటు విచారణ ప్రారంభించాడు. ఏదో విధంగా కేసునుపూర్తిచేయాలని సబ్ మేజస్ట్రేటు ఆశించాడు. కానివిద్యార్థి కార్యాచరణ సంఘం వారువిద్యార్థులఅభిమానులైనశ్రీ ఎస్. వి. ఎల్ నరసింహం ఎ. వి. జె. కృష్ణమూర్తిగార్లు (ప్లీడర్లు) ప్రత్యక్షమయ్యారు. కేసును విచారణకు పెట్టాలన్నారు. వాయిదావేయించి, సబ్ మేజస్ట్రేటు ఆటలను కట్టించారు.

రాయబార సభ్యులకృషి

పోటీసంఘంవారు నిర్ణయించిన మధ్యవర్తి కమిటీలో, కార్యాచరణ సంఘంవారు సూచించిన యింకొక సభ్యుని చేర్చుకోమని కోరారు. కాని పోటీసంఘంవారు ససేమిరా అన్నారు. వెళ్ళగొట్టబడిన 15 మంది విద్యార్థులు, కార్యాచరణసంఘం విద్యార్థులు, ఆకమిటీని త్రోసివేశారు. ప్రభుత్వం నియమించిన మధ్యవర్తి కమిటీయందు పూర్తివిశ్వాసం వుంచుతూ, వారి నిర్ణయానికి బద్ధులయి వుంటామని విద్యార్థులు తెలియచేశారు. కాని యీ యం. యల్. ఎ.ల కమిటీ విద్యార్థుల పోరాటాన్ని బలపర్చుటకు బదులు (ఇదివరలో యీ సభ్యులు వ్యక్తిగతముగా జరిపిన రాయబారాలు విఫలమైనాయి.) రెండురోజులు సమ్మెఆపమని కోరారు. ఆ విధంగానే విద్యార్థులు వారి నిర్ణయానికి బద్ధులయ్యారు. కాని రాయబారాలు విఫలమయినాయి.


పోటీసంఘం మీటింగు ఎత్తివేసుకున్నారు

30 వ తేదీన పోటీసంఘంవారు మీటింగు పెట్టారు. శ్రీ తిమ్మారెడ్డిగారు తాము చేసిన ద్రోహానికి విద్యార్థులను క్షమాపణ కోరుటకు బదులు, సమర్థించుకుంటూ, సైప్పును పొగడుతూ. సమ్మెకు కారణం కమ్యూనిస్టులకు అంటగట్ట ప్రయత్నించాడు. ఇది విద్యార్థులు సహించలేక పోయారు. విద్యార్థి కాంగ్రెసు సభ్యులు కొంతమంది లేచి ఆ మీటింగులో మాట్లాడుటకు అవకాశం ఇవ్వమన్నారు. అందుకు అధ్యక్షులుగా వున్న సుంకరవారు తిరస్కరించారు. విద్యార్థులలో అసంతృప్తి జ్వాలలు మిన్ను ముట్టినాయి. కార్యాచరణసంఘనాయకులైన జి. వి. కృష్ణయ్యగారిని (విద్యార్థి కాంగ్రెసు సభ్యులు) మాట్లాడాలని పట్టుబట్టారు. శ్రీ తిమ్మారెడ్డిగారు మీటింగునుంచి జారుకున్నారు. మీటింగు ఎత్తి వేయబడింది. ఆ స్థలంలోనే వెంటనే కార్యాచరణసంఘంవారు మీటింగుపెట్టి తిమ్మారెడ్డి గారి చర్యలను ఖండించుతూ మాట్లాడారు.

పోలీసులు - కేసులు

ప్రభుత్వ అసమర్థత

సమ్మె తాత్కాలికంగా విరమి... చినా కాలేజీకి పోలీసులు పహరా యి... స్తూనేవున్నారు. కేసులు నడుస్తూనే వున్నా... శ్రీ తిమ్మారెడ్డిగారి బూటకపు పరి... ష్కారం విద్యార్థులకు కళ్ళకు కట్టినట్లయింది... యం. ఎల్. ఏ. లు కూడా కేసులు ఎ... త్తివేయించుతామని వాగ్దానం చేశారు. వీరి ... వాగ్దానాలు శుష్కవాగ్దానాలయి



గుంటూరు సమ్మె సందర్భంలో కాలేజీ ఆవరణలోనే బహిరంగసభ

నాయి. డా॥ సైప్పు వీరి మధ్యవర్తిత్వం కాలదన్నాడు. ప్రభుత్వ ఉద్యోగస్తులు కేసులు ఎత్తివేయం అని వీరి మాటలను పెడచెవిని పెట్టారు. ఈ విషయాలు విద్యాశాఖామంత్రికి తెలియచేయబడినవి. "మీరు శాంతియుత పరిష్కారానికి సిద్ధంగా వున్నారు. సైప్పు చాలా నిరంకుశంగా వున్నాడు. నేను ఏమి చేయగలను" అని తన అసమర్థతను వెల్లడిచేశాడు. తమ చేతిలోవున్న పోలీసు కేసులను మాత్రం ఎత్తివేయలేదు. వెళ్ళగొట్టబడిన 15 మందికి చదువులు పోకుండా చేస్తానని వాగ్దానం చేశాడు, సమ్మెను విరమించమని మధ్యవర్తులకమిటీద్వారా సలహా యిచ్చాడు.

సమ్మె ముగింపు

...గ్రెసు పోటీ సంఘంవారు, రాష్ట్ర కాంగ్రెసు నాయకులు శ్రీ తిమ్మారెడ్డిగారు విద్యార్థులలో చీలికలు తీసుకువచ్చారు. సైప్పును బలపర్చారు. ఢిల్లీనుంచి రంగాగారు సుంకర సత్యనారాయణగారు విద్యార్థుల ప్రతినిధి అని వారితో సంప్రతించమని సైప్పుకు వుత్తరం వ్రాశారు. ఇంకేమి? సైప్పు కోరుతున్న చీలిక వచ్చింది. ఒక వర్గం తన ఏజంట్లు అయ్యారు. మధ్యవర్తి పరిష్కారం పేరుతో ఉధృతంగా సాగుచున్న పోరాటంలో యం. ఎల్. ఏ. లు చన్నీళ్ళు పోశారు. ప్రభుత్వంసైప్పుకుఅండగాచేరింది. ఈ పరిస్థితులలో విద్యార్థులలో అనైక్యత, గందరగోళం ప్రవేశించాయి. వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థి శక్తినితిరిగి కేంద్రీకరించి అభేద్యమైన శక్తితో నిరంకుశత్వాన్ని తుదముట్టించాలనే దృఢ సంకల్పంతో డిసెంబరు 9 న విద్యార్థులు సమావేశమై పోరాటాన్ని తాత్కాలికంగా విరమించ నిర్ణయించారు.

ఆంధ్ర విద్యార్థులను మేల్కొల్పారు


డిసెంబరు 7 వ తేదీన జరిగిన గుంటూరు విద్యార్థుల బహిరంగసభలో వివిధ జిల్లాల విద్యార్థి ఫెడరేషన్ నాయకులు ఉపన్యాసాలు యిచ్చారు.

ఐక్యతతో పోరాడిన గుంటూరు విద్యార్థుల నభినందించారు. పోరాట పాఠాలు జాగ్రత్తగా గమనించి విచ్ఛిన్న శక్తులను నిరంకుశ వాదులను తిరుగుదెబ్బతీయ నడుము కట్టవలెనని హెచ్చరించారు.

ఆటలపోటీలలో గెలుచుటెట్లు?

[అంతర్జాతీయ ఆటల పోటీలలో భారతదేశం వెనకపడటానికి కారణం కొంతవరకూ మన దేశంనుంచి వెళ్లేవారికి ఒక విధంగా మనోనిబ్బరం, మనోస్థయిర్యం లోపించడమే ఈ వ్యాసంలో మన దేశపు ప్రఖ్యాత సైక్లిస్టు జానకీదాస్ శారీరక ప్రాముఖ్యతతోపాటు మనోధైర్యం, స్థయిర్యంకూడా అంత అవసరమేనవి అంటాడు,

జానకీదాస్
(ప్రపం..చ విఖ్యాత సైక్లిస్టు)



ఒలింపిక్ పోటీలు మళ్ళీ కొద్దికాలంలోనే జరుగబోతున్నాయి. అంటే పన్నెండేళ్ళక్రితం లండన్‌లో జరిగేకమళ్లీ ఇదే జరగటం. అంతర్జాతీయ పోటీలలో భారతదేశం ఇంకా ఒక్క-ఫీల్డుహాకీలోతప్ప బలహీనంగానే వుంది. 1936 బెర్లిన్‌లో జరిగిన పోటీలలో మనదేశం అన్నిటికన్న వెనక్కొచ్చింది, 1932 లో లాస్ ఏంజల్స్‌లోనూ మనకిదేగతి పట్టింది. 1928లో ఆమ్‌స్టర్‌డామ్‌లోనూ 1924 లో పారిస్‌లో జరిగినప్పుడు మనదేశం మొదటిసారిగా పాల్గొని ఓడిపోయింది.

మనదేశం ఇంత వెనకపడి ఉండడానికి ముఖ్యకారణం సరియైన శిక్షణ లేకపోవడమే- శారీరకంగా మాత్రమేకాదు మానసికంగానూ మనస్తత్వరీత్యాకూడా మనం యింకా తయారు కాలేదు. అసలు పోటీలలో పాల్గొనేవారికి ముఖ్యంగా కావలసినవి ఇవే. ప్రయత్నించడానికి సమర్థతా, ఓడిపోయినా మళ్ళీ మళ్ళీ ప్రయత్నిస్తూండడం- ఎన్నిసార్లు ఓడిపోయినా నిరాశ చెందకుండా ప్రయత్నిస్తూనే వుండడం- ఇవేకావాలి. పోటీలలో పాల్గొనేవారికిఏపందెమూ, పోటీకూడా ఈ ఓపికా ధైర్యమూ లేకపోతే ఎవరూ గెలవలేరు ఎంతోమంది పిరికితనం వల్ల పోటీలలో ఓడిపోవడం జరిగింది. ఆ మనోనిబ్బరంతోనే ఎంతోమంది విజయాన్ని సాధించగలిగారు.

మనోనిబ్బరం (Grit) అన్నది చాలావరకూ మానసికంగానో లేకపోతే విపరీతమైన శరీర బలంమీదనో ఆధారపడివుంటుంది. అసలు అది మన విశ్వాసాలమీద ఆధారపడివుంటుంది. ఎంత ఓర్పూ సాహసమూ ఉన్నా ఉత్సాహం, ఆతురత లేకపోతే అది మనోనిబ్బరం కానే కాదు. మనోనిబ్బరమన్నది (Grit) ఓర్పూ, సాహసమూమాత్రమే అయితే, అది ప్రతీరాయికి రప్పకీకూడ ఉందన్నమాట. మర్రిచెట్టు ఎన్నో తుపానుల నెదిరించినా దానికి మనోనిబ్బరముంది అనం. ధైర్యం, స్థయిర్యము ఉన్న ప్రతి మానవుడుకీ వుండే ప్రత్యేక లక్షణం, అతను విపరీతంగా బాధపడతాడు. ... ...

బాధను సహించడం, సహిస్తూనే ముందుకు పోవడం - ఇదీ దీనికి కావలసిన ముఖ్య అవసరం. బాధ అన్నది ఎక్కడ పుడుతుందీ అనే విషయంలో విజ్ఞానవేత్తలకు ఏకాభిప్రాయం లేదు కొందరంటారు, అది మెదడులో పుడుతుంది అని, కొందరనేది బాధ అన్నది శరీరంలో ఏప్రాంతంలో పడుతుంటామో అక్కడే పుడుతుందని. ఇంతకీ ఏది నిజమైనా మన నరాలకీ, మెదడుకూ సంబంధంవుంది. గనుక బాధను గుర్తించగలగడం మెదడుకి ముఖ్యమైన పనులలో ఒకటి కొబట్టి బాధను కాని, సంతోషాన్నికాని వెంటనే అనుభవించగలిగేది చురుకైన మెదడూనూ, చురుకైన నరాలూనూ. అందుకే ఒకే రకమైన బాధ కొందరిని విపరీతంగా కదిపిస్తుంది మరికొందరిని అంత కష్టపెట్టలేదు

పట్టుదల దాని ప్రాముఖ్యత

ఒకే పట్టుదలఉన్న ఇద్దరు వ్యక్తులలో శారీరకంగా దారుఢ్యంగా ఉన్నవాడు శ్రమను ఎక్కువగా భరించగలుగుతాడు పట్టుదల (Stamina) మెదడుకు ఎంత ముఖ్యమో, శిక్షణ శరీరానికి అంత ముఖ్యం. పోటీలలో చాలాదూరం పరిగెడుతూన్న మనిషి ఒంటిమీద స్పృహతప్పిపోయి - గమ్యస్థానం చేరుకున్నప్పుడు-కాళ్లువణికి కిందపడిపోతాడు. అయినా తాడుని పట్టుకునేందుకు చెయ్యిచాచుతాడు. దీనికి కారణం అతని శరీరం ఇంకా వెనకటి శిక్షణా అలవాటు మూలాన్ని స్పృహ తప్పిపోయినా పనిచేస్తూనే వుంటుంది. శిక్షణే అతన్ని అలా తయారు చెయ్యగలిగింది ఏదో ఉద్రేకంలో, బలహీనుడు ఒక విపరీతమైన ఫీట్ చెయ్య గలిగాడంటే దానికి కారణం అతని మానసిక స్థయిర్యమే.

మానసిక స్థయిర్యంకోసం శిక్షణ పొందుతూన్న వ్యక్తులకు సాధారణం ... సలహా యిస్తూంటారు. ఏమనంటే ... గురించి ఆలోచించవద్దు ... సహాయ

పడుతుందనడానికైతే సందేహంలేదు. మనో బాధను కొంతవరకూ ఈ విధానం తగ్గించగలుగుతుంది. కాని పోటీ సమయాల్లోమాత్రం ఇది లక్ష్యాన్ని చెదరగొట్టడానికే దోహదమివ్వొచ్చు. గమ్యస్థానం చేరబోతున్నప్పుడు పోటీచేస్తున్న వ్యక్తి తన కదలికను మరింత జాగ్రత్తగా మనసులో పెట్టుకోవాలి. అస్తమానం తను చేరాల్సిన లక్ష్యాన్నే మనసులో పెట్టుకొని బాధపడడం మంచిది కాదని కొంతమంది వాదించినప్పటికీ నిర్లక్ష్యమూ, గురిమీద మనస్సు లేకపోవమూ కూడా అంతే తప్పు యీ ప్రమాదమునూ తన లక్ష్యాన్ని చేరడానికి విపరీతంగా ప్రయత్నిస్తూన్న వ్యక్తికి మెదడు పనిచెయ్యకపోవడం ఏవిధంగానూ తోడుపడదు.

శరీరాన్ని బలపరిచి మనస్సుకి నిబ్బరాన్ని ఇచ్చే గుణాలే ధైర్యస్థయిర్యాలంటే. బలమైన కండరాలు — నిజమే — బాగా ఉపకరిస్తాయి కాని వాటి బలాన్ని ఒకడు గుర్తించినపుడు, ఆ బలంమీద తనకి నమ్మకం ఉన్నప్పుడు మనోస్థయిర్యం ఏర్పడుతుంది మరింతగా విజయానికి సహకరిస్తుంది శారీరకంగా తగినవాడిని అన్న ధైర్యం ఉన్నప్పుడు విజయం పూర్తిగా మనోనమ్మకంమీదనే ఆధారపడి ఉంటుంది, అంటే విజయానికి కావలసింది తనమీద తనకి నమ్మకమున్నమాట. శరీర బలం, మనోనిబ్బరం ఇవే పోటీలలో పాల్గొనేవారికి కావాలి. వాటిని మనం తప్పక సంపాదించగలగాలని వేరే చెప్పనక్కర్లేదు.

ఈదృక్పథాన్ని అమలులో పెట్టండి గెలవడానికి వీలుతప్పకుండా వుంటుంది. పట్టుదల వదలను, గెలిచి తీరాలి అని మీరు విశ్వయం చేసుకుంటే మీ వ్యతిరేకి ఓడి తీరాల్సొస్తుంది. ఈవిషయం మట్టుకు జాగ్రత్తగా మనసులో వుంచుకోండి. ఎదటివాడు ఎంత డాబుగా పైకి అగుపిస్తున్నా లొంగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి అని తోచగానే మీ పట్టుదలకి మరింత

(మిగతా 19 వ పేజీలో)



ఆంధ్ర విద్యార్థుల విజయం
కళాశాలలో డిటెన్షను రద్దు
విద్యాలయ సెనేటు నిర్ణయాలు

డిసెంబరు 12 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాల్తేరు యూనివర్సిటీ ఆవరణ లోనూ, బయటా విద్యార్థుల చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఎకడమిక్ కౌన్సిల్ నిర్ణయాలు ఒకదాని తరువాత ఒకటి బయటకు వస్తున్నాయి "డిటెన్షన్లు రద్దుచేయబడినాయి" అని, "బందరు కాలేజీ ప్రిన్సిపాల్‌కు ఘోర పరాజయం సంభవించింది" అని విద్యార్థులు ఆనందంతో చెప్పుకుంటున్నారు. ఈ నిర్ణయాలపైన వాల్తేరు విద్యార్థులు మీటింగులు పెట్టుకోవాలని సన్నాహాలు చేసుకుంటున్నారు. రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్. విద్యార్థి కాంగ్రెసుల మెమొరాండములపై చర్చలు జరుగుతున్నాయి.

ఎకడమిక్ కౌన్సిల్ నిర్ణయాలు

వాస్తవ విషయాలను సేకరించుదామని బయలుదేరాను ఎకడమిక్ కౌన్సిల్‌లో వి ఎస్ క్రిష్ణాగారు నేటి విద్యావిధానంలోని సెలక్షన్ పరీక్షలు, డిటెన్షన్ పద్ధతిని నిరుత్సాహ పర్చాలని డా॥ సి ఆర్. రెడ్డిగారు సెలక్షన్‌ల పైన చేసిన పరిశీలనను ఆమోదించాలని తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ పరిశీలక నివేదికలో యీ విధంగావుంది (ఇది 1938లో తయారు చేయబడింది) రెడ్డిగారు మైసూరు విశ్వవిద్యాలయంలో యీ డిటెన్షన్ పద్ధతిపైన తమ అనుభవాలను క్రోడీకరించుతూ (ఎ) సంవత్సర కాలం కాలేజిలో వుండే అర్హతకల్గిన ప్రతి విద్యార్థి పంపబడాలి (బి) ఏ విద్యార్థి అయినా సోమరితనంతో విద్యయందు అభిరుచి చూపనిచో రెండు, మూడు పర్యాయాలు మందలించి విద్యాలయమునుంచి బయటకు పంపివేయవచ్చు (సి) డిటెన్ చేయుటవలన విద్యార్థి 6 మాసాలు నిరుత్సాహంతో వుంటున్నాడు ఆ ప్రభావమే తిరిగి విద్యాలయ లో చేరిన తరువాత యితర విద్యార్థులపై పడుతుంది ఈ పరిస్థితులలో ఎక్కువమందిని డిటెయిన్ చేసినందున వచ్చే చెడుపుకన్న అందరిని పరీక్షకు పంపి తక్కువమంది ప్యాసవటమే తక్కువ చెరుపు అని వాదించి డిటెన్షనులు రద్దు చేయాలన్నారు

ఈ తీర్మానంపై బందరు, రాజమండ్రి, కాకినాడ, కాలేజీల ప్రిన్సిపాళ్ళు తమ సహజ పురాతన భావాలతో వాదించి ఓటమి పొందారు.

అశాంతికి కారణాలేమిటి ?

విద్యాలయాలలో సమ్మెలకు, అశాంతికి కారణాల పరిశీలనార్థం శ్రీ వి యస్ కృష్ణ పార్థసారధినాయుడు, ఎ ఎల్. నారాయణ గార్లతో కూడిన ఒక ఉపసంఘాన్ని నియమించారు. కాని కొంతమంది తమ కాలేజీలలో నిరంకుశత్వం బయటపడుతూందని భయపడి "సమ్మెలకు డిటెన్షన్‌లు మూలం ఆ విషయం

మా యూనివర్సిటీ విలేఖరి

తేలింది గాన ఉపసంఘం అవుసరం లేద"ని వాదించి పరాజయాన్ని పొందారు

సిండికేటు ఎన్నికలు

పోలీసు పహారాలతో వాల్తేరు విద్యార్థులపైనిర్బంధాలతో 12వతేదిసాయంత్రంసెనెటు సమావేశం జరిగింది 3 గంటల కాలంలో అనేక తీర్మానాలు ప్యాసయిపోయినాయి అఫిషియల్ తీర్మానాలు అన్నీ అంగీకరించబడ్డాయి, అఫిషియల్ తీర్మానాలు కానివి చాలాభాగం త్రోసివేయబడినాయి ఉదాహరణకు ఒకటి తెలియజేస్తాను "విశ్వవిద్యాలయ సమస్త కార్యకలాపాలు తెలుగులో జరగాల"ని జి వెంకటరెడ్డిగారు ప్రవేశపెట్టారు. దానికి వైస్‌ఛాన్సలరుగారు కుంటిసమాధానాలుచెబుతూ ప్రతిపాదకుని ఉపసంహరించుకోమన్నారు కాని ప్రతిపాదకులు ఆ తీర్మానాన్ని వాయిదా వేయవీలులేదని చెప్పారు అని సి ఆర్ రెడ్డిగారు వినిపించుకుంటారా ! తీర్మానం ఉపసంహరించుకొన్నట్లు ప్రకటించారు, చూచారా ! రెడ్డిగారి నిరంకుశత్వం ! ఎదురు మాటాడితే వోటింగు పెట్టి త్రోయించి వేస్తారుగా ! ఎకడమిక్ కౌన్సిల్‌లో శ్రీ కాజవారిని ఓడించారు. యీ ఓటమి ప్రతి విద్యార్థిని, దేశభక్తుని ఆనంద పర్చింది. ఓడించిన వారికి అభినందనాలు అర్పించారు కాని విచారకరమైన విషయం ఏమంటే, సిండికేటుకు ఎన్నుకోబడ్డ వ్యక్తులు రెడ్డిగారి అనుయాయులు, అభివృద్ధినిరోధకులు. ఉదాహరణకు వుయ్యూరు, కపిలేశ్వరపురం జమీందారులు, పచ్చి కులతత్వవాది అయిన రమణయ్య నాయుడుగారు (బందరు) మొదలయిన ప్రభృతులున్నారు. 14 వ తేదీన కాన్వకేషన్ జరిగింది

విద్యార్థుల త్యాగఫలితం

నేడు విశ్వవిద్యాలయంలో జరిగిన సంస్కరణలు, అధికారుల హృదయ పరివర్తనతో జరిగినవికావు. 10 సం॥ నుంచి ఆంధ్ర విద్యార్థులు నిరంతరం జరిపిన పోరాటాల ఫలితమే. మనం బ్రహ్మాండమైన విజయంపొందాం. నిరంకుశ అధికారులు తలఒగ్గారు హైస్కూళ్ళలో ఆవరణలో డిటెన్షన్లు లేకుండా చేసుకోగల్గాం. ఈ సం॥ గుంటూరు విద్యార్థులు వీరోచిత పోరాటం, పై నిర్ణయాలను ఆచరణలోకి తేగల్గింది ఆంధ్రవిద్యార్థిశక్తి అజేయమైంది. కాని పై నిర్ణయాలను ఆచరణలో తూట్లుపొడవాలని, నిరంకుశ ప్రిన్సిపాళ్ళు ఆలోచించుతున్నారు. రాజమండ్రి కాలేజీ ప్రిన్సిపాల్ డిటెన్షన్ తీర్మానంపై "పేర్లు మార్చబడినాయి ప్రోగ్రస్ అనే ఆయుధం మా చేతిలోవుంది. మోసపోకండి " అని విద్యార్థి ప్రతినిధులతో అన్నారు. కాని యిటువంటి ప్రిన్సిపాళ్ళ చర్యలను ఆంధ్ర విద్యార్థులుసాగనివ్వరు.

అనేక విద్యార్థుల త్యాగఫలితంగా మనం పొందిన పై సంస్కరణలు మనంకోరే విద్యావిధానంకు నాందిమాత్రమే మనబలాన్ని వేయిరెట్లు పెంపొందించుకొని, పై సంస్కరణలు ఆచరణలో పెట్టించుకొని, ముందడుగు వేయాలి

బాలప్రపంచం

బాలదీక్ష

(బాలసంఘ నాటిక)

యల్. కోటేశ్వరరావు ❦ వి. వి. శేషాచార్యులు



3వ రంగం

(రాత్రి 8 గంటలు - బాల దీపం వెలుతురున చదువుకుంటుంటుంది-కమల ప్రవేశించి మంచంపై పక్క వేస్తూ)

కమల. బాలా పొద్దుపోయింది పండుకో రాదటే.

బాల: నాన్నగారింకా బజారునుండి రాలేదా అమ్మా?

కమల: ఎందువల్లనో ఇంకా రాలేదమ్మా. నాన్నతో ఏం పని. నీవు పోయి పండుకోక.

బాల: నిదర రాలేదమ్మా.

కమల: వస్తుందిలే, పోయి పండుకో. (అంటూ లోనికి వెళ్లును.)

బాల. (దీపం తీసుకొని కొట్టంలోకి వస్తూ) సుబ్బయ్యా! సుబ్బయ్యా!

సుబ్బ: (పండుకున్న వాడు లేచి)ఆ. ఆ.

బాల: ఎక్కడ సుబ్బయ్యా. (చూచి) ఓ! ఇక్కడ పండుకునేనా పలకవు. దొంగ.

సుబ్బ: లేదమ్మా, కొంచెంతలనొప్పిగా వుంటేను అట్లా వాలేను.

బాల: నిన్న చెప్పినవన్నీ చదివావా?

సుబ్బ: లేదు బాలా. బాలా మీనాన్న ఇంకా రాలేదు గామాలనే. ఈ సమయానికి వస్తే వూరుకుంటాడా?

బాల. ఏం చేస్తాడు? తిడతాడు. లేకుంటే కొడతాడు. ఇంకేమన్నా చేస్తాడా. రోజూ మామూలేగా భయమెందుకు? సరే. కాసేపు చదువుకుందాం.

సుబ్బ. ఎందుకమ్మా, నావల్ల నీవు దెబ్బలు తినటం. ఎప్పుడో ఒకప్పుడు మీ నాన్న లేని రోజున చదువు చెప్పుదుగానిలే.

బాల: కాదు సుబ్బయ్యా, మా బాల సంఘంలో ఎవరెన్నిఅన్నా పట్టుదలగా చదువు నేర్పాలి అన్నారు తెలిసిందా?

సుబ్బ ఏమోనమ్మా; మీ నాన్న భయంలేకుంటే హాయిగా చదువుకో వచ్చు.

బాల ఏంఫరవాలేదు. చదువుకుందాం కానియ్యి. [అంటూ ఎవరి పాఠాలు వాళ్లు చదవటం ప్రారంభిస్తారు.]

రామా: [ప్రవేశించి]అరెరె! ఇల్లంతా మయలపరిచి మాలకొంప చేస్తున్నావుగదే. నీ వెక్కడ పుట్టావు? వాడెక్కడ దొరికాడు? రాత్రనక పగలనక-ఈ చదువేంటి? ఈ చట్టుబండలేంటి? [పండ్లు కొరుకుతుంటాడు.]

సుబ్బ [గడగడలాడుతూ వణుకుతుంటాడు.]

బాల. ఇదిగో సుబ్బయ్యా. పలక, [అంటూ చేతికివ్వబోగా]

రామా [చేతిలోని పలక లాక్కొని] తప్పుడుముండా. పలక తీసుకెళ్ళి చేతికివ్వటమేనా? వాడెవడనుకున్నావ్ [సుబ్బయ్యవైపు తిరిగి] ఒరేయ్ మాలవెధవ్వా-కూటికిలేక ఏడుస్తున్నావని కొంపలో పెట్టుకుంటే గొర్రె కొవ్వినట్లు కొవ్వి-వళ్ళు తెగబలిసింది. పో గాడ్దె కొడక - ఫో - మా ఇంటి ఛాయల వచ్చేవు [అనిమెడమీదకొట్టి]ఊఁ.

సుబ్బ [ఏడుస్తూ పోతూ వుంటాడు]

బాల. నాన్నా నాన్నా. సుబ్బయ్యనుండమనవూ? వుండమనవూ?

రామా. [వాడితట్టు చూస్తూనే పలకడు.]

బాల సుబ్బయ్యా, సుబ్బయ్యా. వుండవూ? వుండవూ? [అంటూ ముందుకు పోగా.]

రామా [కోపంతో రెక్కపట్టుకలాగి] సుబ్బయ్యా గిబ్బయ్యా, ఎక్కడికి పొయ్యేది? పో ఇంట్లోకి. మాదిగముండ [అని కొట్టును]

బాల. అమ్మా. అమ్మా. [అనిపోతుండగా]

రామా: గాడ్దెకొడిక్కి. ఎంత మేపితే ఏముంది. ఆ వెధవకు విశ్వాసం వుంటేగా? వద్దన్నపనే చెయ్యటం.

కమల [ప్రవేశించి] ఏమిటండీ మరీని. పిల్లను యిలా చావబాదుకుంటారటండీ. [అని వీపున పొంగిన వాతలను చూపిస్తూ] ఏంతప్పు చేశారని ఇంతదెబ్బ కొట్టినట్లు?

బాల. [ఎక్కి ఎక్కి ఏడుస్తూ] అది

గా దే, సుబ్బయ్యా, నేనూ, చదువుకుంటుంటే సుబ్బయ్యనుగూడా కొట్టి ఎల్లగొట్టాడే. [అని ఏడుస్తుంది]

కమల: వాడు చదువుకుంటే మీ కేం? ఎల్లగొట్టడం గూడా అయిందీ – ఈ కొంపలో ఎవడొచ్చి ఎన్నాళ్ళున్నాడు? చిక్కక చిక్కక చిక్కిన ఆ మెతకొడ్ని కాస్తా తరిమేశావ్. ఇంకెవడొచ్చి ఈకొంపలో బ్రతుకుతాడు?

రామా ఎవడొచ్చి మనల్నేమన్నా ఉద్ధరిస్తున్నాడా? ఎవడి కూటికి జరక్కపోతే వాడే వస్తాడు. పద పద – పెద్ద ఉపన్యాసం ప్రారంభించావ్. ఇంతకీ దానికిన్ని కాళ్ళు నీవు తీసుకొచ్చావ్.

కమల. అంతేలెండి. ఎంత చెడ్డా అందరికీ ఆడది లోకువ. రావే. [అని బాలను తీసుకెళ్తుంది] [తెర]

4 వ రంగం

(బాలకుజ్వరం తగిలి మంచంమీద పండుకొని మూల్గుతుంటుంది – తల్లి ప్రక్కనకూర్చొని విసురుతుంటుంది – డాక్టరు, రామారావు ప్రవేశం)

రామా [కుర్చీని చూపిస్తూ] కూర్చోండిడాక్టరుగారూకూర్చోండి

డాక్టరు. ఆఁ ఆఁ. కూర్చుంటా, [కుర్చీపై కూర్చొని చెయ్యి చూస్తూంటాడు]

రామా: ఇదుగో. ఏయ్, విసరవే.

కమల. [విసురుతుంటుంది]

రామా. [చెయ్యి నలుపుకుంటూ] డాక్టరుగారూ! ఏమిటండీ ఈజబ్బు? ఫర్వాలేదంటారా? ఆఁ.....

డాక్టరు. చేతిలో ఏమీ కనుపించటం లేదండీ. వ్యాధి నిర్ణయం .... ..

రామా. ఏమిటీ అంటారు? ప్రాణమోసం ఏమన్నా?

డాక్టరు అబ్బే అదికాదు. వ్యాధిని ఫలానా అని చెప్పటానికి సరైన కారణాలు కనుపించటం లేదండీ.

బాల. [కలవరిస్తూ] సుబ్బయ్యా, సుబ్బయ్యా, వుండవూ? వుండవూ?

డాక్టరు రామారావుగారూ? ఆ అమ్మాయి కలవరిస్తున్నదే – సుబ్బయ్యా – సుబ్బయ్యా – అని. ఆయన ఎవరండీ?

రామా: వాడొక వెధవలెండి–వాడిది చాలా చరిత్ర వుంది. చెప్తుకుంటే. కొంప కెసరుపెట్టి వెళ్ళాడు, వెధవ.

డాక్టరు: ఓహో, (ఆలోచించి) అదా సంగతి, ఇది వేరే జబ్బుగాదండీ. ఇది మనోవ్యాధి – దీనికి మందూ గిందూ పారదు. ఆమనిషిని చూపించండీ, మనశ్శాంతి కలుగుతుంది.

రామా: అంతేనంటారా?

డాక్టరు అంతే, అంతే.

రామా. మరేమన్నా?

డాక్టరు. ఊహుఁ. (అంటూపోతాడు)

కమల. మరింకేమన్నా ఏండండి. తొందరగా పోయి తీసుకరాక.

రామా: ఆ మాలముండా కొడుకు దగ్గరకు నన్నుపోయి తీసుకరమ్మంటావటే, "చేసుకున్నవారికి చేసుకున్నంత మహాదేవ" అన్నట్లు.

కమల: అన్నట్లులేదు – తమ్ముడట్లు లేదు. "పిల్లవాడు బావిలో పడితే చద్దిబువ్వతిని వస్తా నుండమన్న" సామెతగా తొందరగా కదలరేం?

రామా. పోవలసిందేనా? నాజీవితంలో ఇంతవరకు ఒకమాట అన్నవాళ్లు లేరు. ఏదొచ్చినా నాదగ్గరకు రావాలి, నేటికి వకరికాళ్ళు పట్టవలసి వచ్చెగదా? ఖర్మ. సరే కానియ్యి (వెళ్తాడు)

కమల: బాలా, బాలా, ఇటుచూడమ్మా అదుగో నాన్న – ఇదుగో సుబయ్యా

బాల: [లేవబోవును]

కమల. [కళ్లనీళ్లు తుడుచుకుంటూ] మంచినీళ్లు తాగుతావా అమ్మా?

(రామారావు సుబ్బయ్యతో ప్రవేశిస్తాడు – రామారావు లోపలికి వస్తాడు – సుబ్బయ్య బయటనే వుంటాడు)

కమల. ఏడండి సుబ్బయ్య?

రామా. అదుగో, అక్కడే వున్నావేంరా? లోపలికిరా.

సుబ్బ. మాలోణ్ణికదండి. మరి లోనికెట్టా వచ్చేది?

రామా. రావోయ్, అయిందేదో అయింది. దాని నెందుకు ఇంకా తవ్వుకోవడం – మాలాలేదు – మయలాలేదు. ఇదెప్పుడుపుట్టిందో– అప్పుడే పోయిందనుకున్నా, ఇంకా ఏంమాల? రా లోపలికి.

సుబ్బ [లోపలికి వస్తాడు]

కమల. బాలా, బాలా, సుబ్బయ్య అదుగోనమ్మా వచ్చాడు. అటు చూడు.

బాల: ఏడీ – ఏడీ – సుబ్బయ్యా.

సుబ్బ. బాలా, బాలా, పండుకో.

బాల. పాఠం వచ్చిందా? చదివావా?

సుబ్బ. వచ్చింది – నీచలవవల్ల ఇంకా వచ్చింది.

రామా. ఓసి, రాక్షసిముండా ఎంత పట్టుదలే. [కమల వైపు చూచి] చూచావటే దీని దీక్ష –

కమల: సుబ్బయ్యా, ఇక్కడేవుండు. ఇక్కడే తింటూ – మాతోపాటు వుంటుండు.

రామా: అంతే...అంతే......

(అందరూ నవ్వుకుంటారు)

సంపూర్ణం.

(8 వ పేజీ తరువాయి)

బలం చేకూరుతుంది. ఎదుటి వాడిలో అటువంటి సూచనలు మీరు గ్రహించినట్లు మాత్రం కనపడకండి విజయం తప్ప కుండా మనదే. మనస్సు నిబ్బరంగా వుందని స్థిరపరచుకోండి. శరీర బలంకూడా దానితో సమాన స్థాయిలో వుందని నిర్ణయానికి వచ్చాక ఎదుటి వాడికి ఎంతమాత్రం లొంగకండి—అలాగే ప్రయత్నించండి. గెలిచి తీరడానికి కావలసింది ఈ గట్టిపట్టుదలే! అనువాదం: "మాస్టు"

(స్పోర్ట్సు అండ్ పాస్ట్ టైమునుండి)

విజ్ఞాన విజయాలు



ఇనుము తయారుచేయుటెట్లు?

రచన - ఫోటోలు :
—కొండేపూడి శ్రీనివాసరావు

దక్షిణ భారతదేశంలో మైసూరుసంస్థానం పారిశ్రామికంగా ముందడుగు వేసింది. అందులో భద్రావతి భారీపరిశ్రమలకునిలయం. ఇక్కడే సిమెంటుమిల్లు, పేపరుమిల్లు, దక్షిణావనిలోకెల్లా పెద్దదయిన యినుపకర్మాగారం ఉన్నాయి. ఈ ఇనుప కర్మాగారాన్ని కేవలం చూడటానికి ఒక పూర్తిరోజు పట్టిందంటే అది ఎంత పెద్ద ఆవరణలో నిర్మింపబడిందో ఊహించుకోవచ్చు.

యుద్ధంరోజుల్లో ప్రపంచంలో దేనికీ లేనంత విలువ ఈ మాయ యినుముకు వచ్చిపడింది. నిత్యావసరాలకు దొరక్క ప్రజానీకం అల్లల్లాడి పోయింది, అయితే ఈ యినుమెల్లా తయారవుతోందో చూద్దాం.


ఇనుము స్వతస్సిద్ధంగా ప్రకృతిలో కొన్ని రసాయనికపదార్థాలతోను, మట్టితోనుమిళితమై ముడిలోహంగా లభ్యమవుతోంది. ఈ ముతక ఖనిజం నాల్గయిదు రూపాలలో దొరుకుతోంది. వాటిలో ముఖ్యమైనవి : మేగ్నటైట్ (నూటికి 62 పాళ్ళు యినుము); రెడ్‌హేమటైట్ (నూటికి 60 పాళ్లు యినుము) బ్రౌన్ హేమటైట్ (నూటికి 42 పాళ్ళు యినుము).

భద్రావతికి బీరూర్, హేనాన్‌గుడి కొండల (రెండూ మైసూర్ సంస్థానంలోనివే!) నుండి రెడ్‌హేమ్‌టైట్ తరగతికి చెందిన ముడిలోహం వస్తుంది. ఇది ఎర్రకంకర మాదిరిగా ఉంటుంది. మొదటి ఫోటోలో మనకీ ముడి ఖనిజపు గుట్టలు, యినుప యంత్రాగారం కనబడతాయి.

అన్య పదార్థాలను పారద్రోలి యినుమును రాబట్టాలంటే ముందుగా ఈ ముడి ఖనిజాన్ని "వాయు బట్టీ" (Blast furnace) లో వేసి విపరీత ఉష్ణోగ్రతలో కరగబెట్టుతారు. ఈ బట్టీ సుమారు 60 లేక 70 అడుగుల యెత్తు ఉంటుంది. దీని పై భాగాన్ని రెండవఫోటోలో చూడవచ్చు. ఈ వాయుబట్టీలో క్రిందిబొమ్మలో చూపబడిన ప్రధాన భాగాలుంటాయి.

వాయుబట్టీ (Blast Furnace)


ఉపరిభాగ ద్వారంగుండా ముడి ఖనిజాన్ని సున్నపు రాయిని, "కోక్" అని పిలవబడే బొగ్గును నిష్పత్తిప్రకారం పాళ్లుపాళుగా పైనుంచి బకెట్లద్వారా వాయు బట్టీలోనికి



వదలుతారు. బట్టీకి అడుగుభాగాన రెండు గాలి తిత్తులు ఉన్నాయి. ఇవి ఎప్పుడూ బట్టీకి కావలసిన గాలి (అంటే మండడానికి ప్రాణవాయువన్నమాట) ని సరఫరా చేస్తూంటాయి నిమిషానికి సుమారు 20 నుండి 30 వేల ఘనపు టడుగుల గాలిని లోనికి పంపిస్తాయి 1200°C ఉష్ణోగ్రతలో కాలుతూంటుంది ఆ బట్టీ. అంత వేడికి ఆగడానికి ప్రత్యేకంగా తయారుచేయబడిన నిప్పు యిటుకలతో ఆ బట్టీని కడతారు. పైన యినుప తొడుగుంటుంది. ఇక, యీ సున్నపురాయ "కోక్" ల పనిఏమిటోఆలోచిద్దాం. సున్నపురాయ ఖనిజంతోగలసి వున్నమట్టిని వేరుచేసి తెట్టుక్రింద గెంటివేస్తుంది. ఈ తెట్టును దీనిపై ప్రత్యేకంగా పెట్టిన ద్వారంగుండా తీసివేస్తారు.


ముడి ఖనిజంతో కలిసున్న యితర రసాయనిక పదార్థాలు, ఆ విపరీతోష్ణోగ్రతకువాయువులుగా మారి పై ద్వారంగుండా పోతాయి. ప్రాణవాయువు "కోక్" తో కలసి బొగ్గుపులుసు గాలిగా మారి పైకిపోతుంది. ఈ విధంగా ఖనిజమందలి ప్రాణవాయువునుకూడ వేరుచేస్తారు. ఇనుముమాత్రం ద్రవరూపంలో బట్టీ అడుగుభాగానికి దిగుతుంది. ఈ ఇనుమును టాప్‌హోల్ top hole అని పిల్వబడేద్వారంగుండా బైటకువదలుతారు. ఈమార్పులన్నీ జరిగి యినుము ద్రవరూపంలో బయటకు రావడానికి 6 గంటలు పడుతుంది. ఈ రకంగా వచ్చిన యినుమును పిగ్‌ఐరన్ (Pigiron) అని పిలుస్తారు. ఇది రోజుకు 60 టన్నులు అంటే పట్టుకు 15 టన్నుల చొప్పున ఉత్పత్తి చేయబడుతోంది.

ద్రవరూపంలోనున్న యినుమును బయటకు వదలుట చాల విచిత్రంగా ఉంటుంది. ఆ టాప్‌హోల్‌నుండి యిసుకతో బోదెనొకటి చేస్తారు. ఆ బోదె కిరుప్రక్కలా చిన్న చిన్న యిసుక మళ్లుంటాయి. ఆ మళ్ళల్లో పోత పాత్ర లుంటాయి. ఆ పోతపాత్రల చుట్టూ



వాయుబట్టీ

యిసుక ఉంటుంది. ఆ ద్రవరూపంలో వచ్చే యినుమును ఆ బోదెగుండా ప్రవహింపచేసి ఒక్కొక్క మడిలోని పోతపాత్రలలోనికి వదలి యిసుకలో యినుమును చల్లారుస్తారు. ఆ యినుము బయటకు వస్తుంటే పెద్ద అగ్నిజ్వాలలు వస్తున్నట్లుంటుంది. ఈదృశ్యం మూడవఫోటోలో కనపడుతుంది. ఇనుమును బయటకు వదిలేముందు టాప్‌హోల్ పై భాగములోనున్న తెట్టుపోయేద్వారాన్ని తెరచి తెట్టును పూర్తిగా తీసివేస్తారు. ఈతెట్టు చిట్లం కట్టి ఉంటుంది. ఈ చిట్లాన్ని మెటల్‌రోడ్ వేయడానికి ఉపయోగిస్తారు. ఇనుమును పూర్తిగా బయటకు తీసివేసిన తర్వాత ఆ టాప్‌హోల్ మూసి బురదతోచుట్టూ మెత్తుతారు. ఈ మాదిరిగా వచ్చిన పిగ్‌ఐరన్ (Pigiron) లో బొగ్గు



కలిసిఉంటుంది. ఈబొగ్గుపాలునుబట్టే ఇనుము మూడు ప్రధానభాగాలుగా విభజింపబడింది.

1. పోత యినుము (Cast iron); 2. చేత యినుము (Wrought iron); 3. ఉక్కు (Steel).

బొగ్గుపాలు, పోతయినుములో ఎక్కువగాను, ఉక్కులో పోత యినుముకంటె తక్కువగాను, చేతయినుముకంటె ఎక్కువగాను ఉంటుంది. చేతయినుములో బొగ్గు మరీ తక్కువగా ఉంటుంది. బొగ్గు కలియడంవల్ల యినుముకు కొంత పెళుసుతనం వస్తుంది. చేతయినుములో బొగ్గుపాలు మరీ తక్కువ కాబట్టి చేతయినుము మెత్తగా ఉంటుంది. దీనినుండే, రేకులు, మేకులు, తీగలు, ఊచలు తయారు చేస్తారు. ఇనుముకు తుప్పు రావాలంటే కాల్చి చల్లారుస్తుండాలి. ఈ విధంగానే ఉక్కును తయారు చేస్తారు. ఉక్కును వివిధ ప్రయోజనాల ననుసరించి వివిధధాతువులతో సమ్మేళనంచేసి ఆ యా ధాతు సంబంధమైన ఉక్కును తయారు చేస్తారు.

నిజానికి, ఈ చేతయినుము, ఉక్కుకూడ పిగ్‌ఐరన్ (Pig iron) నుండి ఉద్భవించినవే. అచ్చులు అచ్చులుగా వచ్చిన పిగ్‌ఐరన్ (Pig iron)ను మరల వేరు వేరు బట్టీలలో వేడిచేసి బొగ్గుపాలును తగ్గించి ఉక్కును, చేత యినుమును తయారు చేస్తారు.

విజ్ఞానం-వికాసం ★

గరుకయిసుకనుండి నునుపయినగాజు

★

మంతెన రామరాజు

గాజు వస్తువులను మనం ఎప్పుడూ చూస్తూ వుంటాం. ప్రతిదినం మనం వాడుకునే వస్తువులలో గాజువస్తువులే ఎక్కువగా కనుపిస్తాయి. ఇవి కంచు, యిత్తడి, రాగి, అల్యూమినియం మొదలయిన వస్తువులకంటె అందంగావుండటమే కాకుండా ధరలోకూడా తక్కువ, అయితే గాజువస్తువులు ఎలాతయారు చేస్తారు? గాజును దేనినుండి తీస్తారు?

గరుకుగావుండే యిసుకనుండి అతిసున్నితంగా వుండే అందమైన గాజుతయారవుతుంది అంటే మనలో చాలామంది ఆశ్చర్యపోతారు. పైగా నమ్మరుకూడా. కాని యీక్రిందివ్యాసం చదివితే గాజుయొక్క పుట్టు పూర్వోత్తరాలు తెలుస్తాయి.

ఇసుక సహజంగా మట్టితోను, రాళ్ళతోను కలిసివుంటుంది. దీన్ని నీటిలోకడిగి మట్టిని రాళ్ళను తీసివేసి శుభ్రపరుస్తారు. ఆవిధంగా శుభ్రపరచబడిన యిసుక 6 పాళ్ళు, సున్నం లేక సున్నపురాయి 1 పాలు, చాకలిసోడా 2 పాళ్ళు కలిపి కొలిమితొట్టిలోవేసి వేడిచేస్తారు. ఇది మామూలువేడికి కరగదు ఎక్కువవేడి కావాలి (నీరు $100^{\circ}C$ లకు మరుగుతుంది.) ఇసుక, చాకలిసోడా, సున్నపురాయి వేడికి కరిగి ద్రవంగా మారుతుంది. ద్రవాన్ని చల్లారిస్తే గడ్డకడుతుంది. ఇదేగాజు. దీనికి ఆకారము వుండదు. వెలుతురు మాత్రం ఒక ప్రక్క నుండి మరొక ప్రక్కకు వెళ్తుంది (పారదర్శకము గలది). ఈ గాజుతోనే మన స్త్రీలు వేసుకునే గాజులు తయారు చేస్తారు. అయితే యీ గాజుతోనే గ్లాసులు, కళ్ళద్దాలు, రసాయనిక పరికరాలు తయారు చేయటానికి వీలు పడదు. వీటిని తయారుచేయటానికి సున్నితమయిన గట్టిగా వుండేగాజు మాత్రమే కావాలి,

గాజులో మూడు రకాలుంటాయి. (1)సోడా గాజు (2) బొహీమియన్ గాజు (3) ఫ్లింట్ గాజు. ఈ మూడు రకాలు వేర్వేరు పరికరాలు తయారు చేయటానికి వుపయోగపడతాయి.

పైన తయారయిన గాజుకు సోడియమ్ సిలికేటు, కాల్షియమ్ సిలికేటు అనే రసాయనిక పదార్థాలు కలిపితే సోడాగాజు వస్తుంది.

లేక పొటాసియమ్ కార్బనేటు కలిపిన బొహీమియన్ గాజు వస్తుంది. ఇదిగట్టిగా వుంటుంది. దీనితో రసాయనిక పరికరాలు తయారు చేస్తారు, మూడవరకం ఫ్లింట్‌గాజు. ఇది తక్కిన రకాల గాజుకంటె ఖరీదు ఎక్కువ. రెడ్‌లెడ్ పొటాషియమ్ కార్బనేటు స్వచ్ఛమయిన యిసుక కలిపి వేడిచేయుటద్వారా యీ గాజు తయారవుతుంది. దీనితో కళ్ళద్దాలు, కటకములు, కోతగాజు తయారు చేస్తారు.

పైన మనం గట్టిపడిన గాజుకు ఆకారం వుండదని విన్నాం. అయితే గాజువస్తువులన్నీ ఎలా తయారవుతాయి? మనకు అల్యూమినియం పాత్ర కావాలంటే ఎలా తయారు చేస్తాం. ముడి అల్యూమినియాన్ని కరిగించి అచ్చులో పోతపోస్తాం ఆ అచ్చువల్ల మనకు ఆ రకమైన వస్తువు వస్తుంది, అలాగే కరిగిన గాజును చల్లారకుండా ద్రావకంగా వుండగానే పోతపోయడంద్వారా మనకు కావలసిన వస్తువును తయారు చేయవచ్చును. కరిగిన గాజులో ఏ రంగు కలిపితే ఆ రంగుగల గాజువస్తువు తయారవుతుంది. ఇదే గాజు చరిత్ర.

చూచారా! ఎందుకూ పనికిరాదనుకునే యిసుకనుండి తళతళ్లాడే గాజును తయారు చేయగల్గుతున్నాం. ఇదంతా రసాయనిక శాస్త్రజ్ఞుల కృషి ఫలితమే. మనం, వారి యీ కృషికి ధన్యవాదాలర్పించాల్సి వుంటుంది.

సవరణ

గతసంచికలో విద్యాలయవార్తల శీర్షికలో రేవేంద్రపాడు హైస్కూలులో నెహ్రూ జన్మదినోత్సవ సందర్భంలో జరిగిన సమ్మెకుగాను హెడ్మాష్టరుగారు ఇద్దరు విద్యార్థులను వెళ్ళగొట్టినట్లు పడింది. ఈస్కూలులో సమ్మె జరిగింది. కాని విద్యార్థులను వెళ్ళగొట్టినట్లు ప్రకటించినవార్త అసత్యమని తెలిసింది. ఈ పొరపాటుకు క్షమించ ప్రార్థన.

ఆగ్నేయాసియా యువజన మహాసభ

ప్రథమసారిగా ఆగ్నేయ ఆశియా యువజన మహాసభ ప్రపంచయువజన సమాఖ్య ఆధ్వర్యాన ఫిబ్రవరి 15నుండి 20వరకు కలకత్తాలో జరుగనున్నది ఇండియా, పాకిస్తాన్, బర్మా, మలయా, సయాం, వియట్నాం, ఇండోనేషియా, సిలోన్ మున్నగు దేశాలనుండి ప్రతినిధులు హాజరవుతారు చైనా విముక్తి ప్రాంతాలనుండి, సోవియట్, ఆశియానుండి, బ్రిటన్, అమెరికా, యుగోస్లావేకియా, జకోస్లావేకియా, మున్నగాగల ప్రపంచంలోని వివిధదేశ యువజన సంస్థలనుండి ప్రేక్షకులు ప్రత్యేక ఆహ్వానముపై హాజరవుతారు

ఆంధ్రయువజన ఫెడరేషన్ ఆంధ్రయువకుల ప్రాతినిధ్య సంస్థగా యీ అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన నిశ్చయించింది అంతేగాదు. మహాసభ నాటికి ఆంధ్రయువజనోద్యమాన్నిగూర్చిన చిత్రప్రదర్శన, యువజనోద్యమ కార్యకలాపాల రిపోర్టు, ఆంధ్రయువకుల స్థితిగతులను వివరించు వివేచనను తయారుజేసి ఆంధ్రయువకుల ఉద్యమాన్ని ప్రపంచ యువజన ప్రతినిధులకు వివరించి ప్రపంచ యువజన కుటుంబంలో మన ఉద్యమం గౌరవప్రదమయిన స్థానాన్ని పొందుటకు కృషి సల్పుతున్నాం.

ప్రత్యేకంగా తర్ఫీదు యిచ్చి ఆంధ్ర వైజ్ఞానిక కళారూపాలను ప్రదర్శించుటకు ఒక యువజన, బాలసంఘ దళాన్ని నిర్మించ ప్రయత్నిస్తున్నాం ఆంధ్ర యువజనులలో ప్రముఖ ఆటగాండ్రను సమీకరించి మహాసభ సమయంలో మన జాతీయ క్రీడలైన చెడుగుడు, వైరు మొదలగు ఆటల ప్రదర్శనల ఏర్పాటుచుటకు కృషి సల్పుతున్నాం

పై ఆశయాలను జయప్రదం జేయుటకు మీ సహాయ మత్యవసరం ఈ ప్రయత్నాలను జయప్రదంజేయుటకు 5 వేల రూపాయలు అత్యవసరం. ఈ సహాయంతో ఆంధ్ర యువజన ఫెడరేషన్ తన విద్యుక్త కర్తవ్యాన్ని నిర్వర్తించగలదు యువజన ఫెడరేషన్ తన కర్తవ్య నిర్వహణకు మీ తోడ్పాటును సూచిస్తూ, మీ శక్తికి తగిన విరాళమును వెంటనే పంపండి.

విరాళాలు – కార్యదర్శి, ఆంధ్ర యువజన ఫెడరేషన్, కొత్తపేట గుంటూరుకు పంపండి

ఆంధ్ర యువజన ఫెడరేషన్

ప్రిన్సిపాళ్లకు హాల్ టిక్కెట్ల నిరాకరించే అధికారంలేదు

విద్యాలయాలలో నూతన విద్యావిధానల కొరకు పోరాడు విద్యార్థులను అనేక పేర్లుపెట్టి నిరంకుశ ప్రిన్సిపాళ్ళు బాధిస్తున్నారు. మార్కులు తక్కువపేరుతో డిటెయిన్ జేయుచూస్తారు అందుకూ అందకపోతే పబ్లిక్ పరీక్షలకు కూర్చొనుటకు విశ్వవిద్యాలయం నుండి పంపు హాల్టిక్కెట్లను విద్యార్థులకు యివ్వనిరాకరిస్తున్నారు ఈ పద్ధతిద్వారా చివరి నిముషంలో విద్యార్థిజీవితాన్ని నాశనం జేస్తున్నారు

ఈ నిరంకుశ పద్ధతి ననుసరించే నిరుడు సంవత్సరం ఎ సి కాలేజి ప్రిన్సిపాలు వైపు, బందరు ప్రిన్సిపాలు రాజ శివరామకృష్ణయ్యలు కొందరు విద్యార్థుల జీవితాలను బలిగొన్నారు

ఈ సమస్య, సిండికేటు సభ్యులు శ్రీ గిగుమర్తి రామస్వామిగారిచే సిండికేటు దృష్టికి తేబడినది శ్రీ రామస్వామిగారికి జవాబుగా మార్చి నెల సిండికేటులో చర్చించి యీ క్రింది నిర్ణయం తెల్పబడింది

“విశ్వవిద్యాలయంచే ఒక పర్యాయము హాలుటిక్కెట్టు విద్యార్థికి పంపినా పరీక్షలను నడుపుటకు సామాన్యంగా సూపరింటెండెంటుగా పనిచేయు ఆ కాలేజి ప్రిన్సిపాలుకు హాలుటిక్కెట్టు ఇవ్వ తిరస్కరించుటకు ఎట్టి అధికారంలేదు

“ఇటు హాలుటిక్కెట్టు ఇవ్వ నిరాకరించిన విషయాలను గూర్చిన ఫిర్యాదులు రాలేదు గనుక ఎట్టిచర్యా ఎవరిపైన తీసుకొనబడలేదు భవిష్యత్తులో యిట్టి సమస్యలు ఉద్భవించిన సిండికేటు అనువగు చర్యలు తీసుకొనగలదు ”

వైపు రాజ శివరామకృష్ణయ్యల వంటి నిరంకుశులు తమకు లేని అధికారాలనుగూడ ఉన్నవన్నట్లు బూకరించి విద్యార్థులను హింసిస్తున్నారు ఈ సమస్యపై ప్రిన్సిపాళ్ళ అధికారాలను ప్రపంచానికి చాటుటకు తోడ్పడిన శ్రీ రామస్వామిగారికి మా అభివందనలు భవిష్యత్తులో ఏ కళాశాలలోను తన చిత్తంవచ్చినట్లు హాల్టిక్కెట్లను యివ్వ నిరాకరించటాన్ని విద్యార్థులు ఎదిర్చి, నిరంకుశాధికారుల చర్యలకు కట్టిపెట్టిస్తారని నమ్ముతాం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్

చెడుగుడు పితామహుని ఆదరించండి

యువజన సోదరులారా!

ఆంధ్ర జాతీయ క్రీడలలో చెడుగుడు ప్రముఖస్థాన మాక్రమించింది. పూర్వం కుప్పలచెడుగుడు, బిర్రెచెడుగుడు ఆడుతూ యుండేవారు రానురాను ఆటలో మార్పువచ్చి పాయింట్సు చెడుగుడు ప్రారంభమైంది కొల్లూరు, తెనాలి, బాపట్ల మొదలగుచోట్ల హైస్కూలు విద్యార్థులు పాయింట్సు చెడుగుడు ప్రాక్టీసు చేస్తూ యుండేవారు. కొల్లూరు హైస్కూలులో సూర్యదేవర అంకినీడుగారు 1928 లో 8 వ తరగతి చదువుతూ ఆటల్లో పాల్గొంటూ చెడుగుడులో ప్రావీణ్యత సంపాదించారు చదువుకు స్వస్తి చెప్పి చెడుగుడు ఆటను ప్రోత్సహించటానికి పూనుకున్నారు అంకినీడుగారి కుటుంబం చాలబీదది అందువల్ల చెడుగుడు ఆటమీద యున్న అభిమానంకొద్దీ కొల్లూరు గ్రామస్థులు ఆర్థిక సహాయంచేస్తూ వుండేవారు

1932 సం రము f o w (ఫ్రెండ్సు ఆఫ్ది వర్ల్డ్) టీమును ఏర్పరచి గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలో పర్యటన సాగించారు. గ్రామ గ్రామాన, పట్టణ, పట్టణాన ఆటపోటీల్లో పాల్గొంటూ అఖండవిజయాలు సాధించి ఆంధ్ర ప్రజల మన్ననలను అంకినీడుగారు పొందారు ఆంధ్ర దేశంలో గ్రామ గ్రామాన యువకుల్లో చెడుగుడు వ్యాప్తికి కారకులై ఆంధ్ర చెడుగుడు పితామహులని పేరు గాంచారు

దాదాపు 25 సంవత్సరములు చెడుగుడు ఆటను ప్రోత్సహించి ఉన్నతస్థాయికి తెచ్చిన అంకినీడుగారు ముసలి తల్లితండ్రులను పిల్లలను పోషించుకోలేకపోయారు ఈమధ్యనే తండ్రిచనిపోయాడు అంకినీడుగారికి కండ్లు కనపించటంలేదు కుటుంబాన్ని పోషించేవారు లేక యమయాతనలు అనుభవిస్తూ యున్నారు

కాబట్టి ఆంధ్ర యువకులంతా తమ జాతీయ క్రీడయైన చెడుగుడును ఉన్నతిస్థాయికి తెచ్చిన మిత్రుడు అంకినీడుగార్కి ఎంతో ఋణపడి యున్నారు. ఈక్లిష్టపరిస్థితుల్లో ఆకుటుంబానికి ఆర్థికసహాయం వెంటనే పంపండి ఆంధ్ర దేశంలోయున్న ప్రతిచెడుగుడు టీము కనీసం రు 10 లైనా పంపాలి తమ విరాళమును నవయుగ ఆఫీసుకు పంప గోర్తాము

ఆంధ్ర యువజన ఫెడరేషన్

లేఖలు

కోయ హాస్టలు డబ్బు ఏమైంది?

అర్యా!

భద్రాచలం తాలూకా, నూగూరు తాలూకా లకు కలిపి ఒకే హైస్కూలుంది కోయజాతి అభివృద్ధికి దీన్ని నిర్మించారు ఎంతోకాలం నుండి ఏజన్సీ ప్రజలసంఘం కోయవిద్యార్థులకు హాస్టలు కావాలని మొత్తుకోగా చివరకు 'వెబ్‌స్టర్" అనే కలెక్టరు 1941 లో ఒక కమిటీని ఏర్పరిచారు దానికి పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు కురిచేటి శ్రీరామమూర్తిగారు (కన్వీనర్) సత్తిరాజు రామచంద్రరావు మొదలగువారు సభ్యులుగా ఉండి 16 7 42 నాటికి 646-10-0 వసూలుచేశారు మరల '44'లో రాజమండ్రిలో 'ద్రౌపది' నాటకం వేసినపుడు దానిద్వారా వచ్చినడబ్బును ఈ హాస్టలు నిర్మించడానికి గాను ఉపయోగించదలచి కలెక్టరు మొదలగువారు మొత్తం 5-12-45 నాటికి రూ 4407-14 0 వసూలు చేశారు పైన ప్రోగైన ధనాన్ని ఉపయోగించి ఈ కోయవిద్యార్థులకు, తిండి వసతి కల్పించ ప్రయత్నించారు. దానికి ఒక అనధికార కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. దానికి కురిచేటి శ్రీరామమూర్తి (అధ్యక్షులు). కందుకూరి ఆదినారాయణ (కార్యదర్శి) మొదలగువారితో ఒకకమిటీ ఏర్పాటుచేయడం జరిగింది

కాని డబ్బు ఖర్చుచేయుటకు. చందాలు వసూలు చేయుటకు హాస్టలు కట్టించే బాధ్యతను ఇంకొక కమిటీని నియమించింది. ఈ కమిటీ సహాయంతో అధ్యక్షుడు శ్రీ రామమూర్తిగారు హాస్టలును నిర్మించ పూనుకోలేదు పైగా తన ఇష్టమొచ్చిన రీతిగా ధనాన్ని ఖర్చుచేసి, ఎలాగయితేనేం పునాదులు నిర్మించాడు హాస్టలుకు కొన్నబండిని, ఎడ్లను తన స్వంతపనికి ఉపయోగించుకుంటున్నాడు దీనికి ఈ ప్రముఖుడే గాకుండా కమిటీ మెంబర్లు కూడ బాధ్యులనక తప్పదు పైగా వారిలోవారికి కలతలు ప్రారంభించాయి కాని డబ్బు మాత్రం దిగమింగుతున్నారు రావుసాహెబు కోట్ల సత్యనారయ్య గారు "పేదవిద్యార్థుల నిధి" అని పోగు చేశారు అది ఏమయిందో ఇంతవరకూ తెలియ

ఆంధ్ర యువకులకు
ప్రపంచయువజన ఫెడరేషన్ అభినందనలు

ప్రియసహచరులారా! ప్రేగ్, డిసెంబరు 3

అభివందనాలు. మీరు నవంబరు 20 న వేసినఉత్తరం కొద్దిరోజులక్రితమే అందింది నవంబరు 10 న ప్రపంచ యువజనోత్సవం జరుపమనీ, 17 న అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం జరపమనీ మీరిచ్చిన పిలుపుద్వారా పైదినోత్సవాలను ప్రజాబాహుళ్యంలోకి తీసుకు వెళ్ళినందుకు మేము చాలాసంతోషిస్తున్నాం మీరు యువజనవారం జయప్రదంగా జరిపి ఉంటారని మేము అర్థంచేసుకోగలం, ప్రత్యేకంగా ఇదేవారంలో పండిట్ నెహ్రూ జన్మదినోత్సవం కూడా జరపటంవల్లమరింత జయప్రదమైయుంటుంది,

ప్రపంచ యువజన రాయబారవర్గం భారత దేశ పర్యటనచేసినప్పుడు మీసంఘమే (కృష్ణా జిల్లా యువజన మహాసభ) అన్నిప్రదేశాలకంటె పెద్దఎత్తున ప్రజాసమీకరణ చేసిందని విన్నాం. ప్రపంచ యువజన ఫెడరేషన్‌కు మీసంస్థను అనుబంధంగా చేయాలని మీరుతీసుకున్న నిర్ణయం, మీఆంధ్రయువజన ఫెడరేషన్ వెనుక ప్రపంచ ప్రజాస్వామిక శక్తులను సమీకరించి బలంచేకూరుస్తుంది

మీరుపంపిన వార్తాసంగ్రహాన్ని మా రేడియో ప్రసారానికి వినియోగించాం సాధ్యమైనంత తొందరలో అది ప్రచురిస్తాంకూడా మీసంఘ కార్యకలాపాలు ఎప్పటికప్పుడు మీరుపంపుతూంటే వాటిని మా ప్రచురణల కుపయోగించుకుటానికి చాలాసంతోషిస్తాం

ప్రపంచయువజన ఫెడరేషన్ కార్యదర్శి

లెక్కా చూపి విద్యార్థుల హాస్టలు వినియోగ పర్చవలసిందని, కోయ విద్యార్థులకు సహాయం చేయమని కోరుతున్నాము

ఆర్. చంద్

(11 వ పేజీ తరువాయి)

గుర్తించిన ప్రభుత్వ పంథాను శ్రీ రంగయ్యగారు నిరసించారు విద్యార్థి ఉద్యమం నేటి డిటెన్షన్ విధానం పూర్తిగా నిర్మూలింపబడేవరకు - దానిస్థానే జాతీయ విద్యావిధానం ఏర్పరుప బడేవరకు తమ పోరాటాన్ని విరమించదని శ్రీరంగయ్యగారు గుర్తించకోరుతాం ఇదే ఆశయంతో యీ రోజునుండి గాక పది సంవత్సరాలక్రితంనుండి విద్యార్థులు కృషి సల్పుతున్నారని గుర్తి తురు గాక!

శ్రీ రంగయ్యగారికి విద్యావిషయాలలో ఉన్న అనుభవం . ప్రవేశం సామ్రాజ్యవాద విద్యా విధానంలోని విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలను, చట్టాలను బలపర్చుటకు ఉపయోగపడుట విచారకరం శ్రీ రంగయ్యగారికి విద్యా విషయంలో వున్న ప్రవేశంతో జాతీయ విద్యా విధానానికి పోరాడే విద్యార్థి ఉద్యమాన్ని,ఇతర అభివృద్ధికర శక్తులను బలపర్చితే వారిసిద్ధాంతాలనుకూడా ఆచరణలో పెట్టుటకు తోడ్పడినవారవుతారు. ఆంధ్రప్రజల విజ్ఞానాభివృద్ధికి, విద్యావ్యాప్తికి మరింత దోహదంజేసిన వారవుతారు. ఈ కర్తవ్యమునకు శ్రీ రంగయ్యగారు పూనుకొంటారని ఆశిద్దాం

(విద్యార్థి ఉద్యమాన్నిగూర్చి రంగయ్యగారి భావాలనుగూర్చి వచ్చేసంచికలో)

ఆంధ్రయువజన ఫెడరేషన్
కౌన్సిల్ సమావేశం
జనవరి 9,10,11


ఆంధ్ర యువజన ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం జనవరి 9,10 11 తేదీలలో కృష్ణా జిల్లాలో జరుగుతుంది సమావేశం జరుగుస్థలం కొద్దిరోజులలో ప్రకటించబడును ప్రతికౌన్సిల్ సభ్యుడూ తప్పక హాజరయి సమావేశాన్ని జయప్రదం జేయగోరాం

ఎజెండా

1. మహాసభనుండి ఉద్యమ సమీక్ష
2. ప్రణాళికను అంగీకరించుట
3. వయోజన విద్యా ప్రచారం
4. ఆగ్నేయ ఆశియా యువజన మహాసభ
5. రాష్ట్రీ ఒలెంపిక్సు
6. వాలంటీరు దళనిర్మాణం
7. జిల్లా - స్థానిక మహాసభలు
8. ఆర్థిక రిపోర్టు
9. కార్యదర్శి ప్రవేశపెట్టు యితరవిషయాలు

వేములపల్లి వెంకటదాసు

గ్రంథ సమీక్ష



1. ఏకదేశం 2. న్యాయం

రచన: కొండముది గోపాలరాయశర్మ

వెల 1—0—0

ప్రాప్తిస్థానం: తాళ్లూరి సుబ్బారావుగారు

పవరుపేట :: ఏలూరు

ఏకదేశం

క్రీ॥శ॥ 1600 ప్రాంతాల వ్యాపారనిమిత్తం ఆంగ్లేయులు భారతదేశానికి వచ్చినప్పటి నుండి 1947 ఆగస్టు 15 వ తేదీవరకు గల భారతదేశ చరిత్రలోని ప్రధాన ఘట్టాలను చిత్రించడానికి చేసిన ప్రయత్నమే 'ఏకదేశం' నాటకం.

ఈ నాటకంలోని కథ ఒక అవిభక్త కుటుంబానికి చెందినది. కుటుంబ గాథలోనే చారిత్రక ఘట్టాలుగాని, లేక ఆ పార్టీల, వర్గాల ప్రత్యేకతలు, వారి దృక్పథాలు ప్రస్ఫుటం చేయాలని ప్రయత్నించారు. అందుచేత నాటకమంతా రెండర్థాలనిచ్చే వ్యంగ్య ధోరణిలో నడిచింది. ప్రేక్షకులకు ఈ వ్యంగ్యధోరణి తేలికగా అర్థం కావడంకోసం నాటకంలోని పాత్రల పేర్లను ఆ పాత్రలలో రచయిత మూర్తీభవింపజేయ దలచిన పార్టీలు లేక వర్గాలు ధ్వనించేటట్లు వ్రాశారు ఉదాహరణకు గాంధీజీకి బదులు మోహన్‌దాసునీ, జిన్నాకు బదులు చిన్నానీ, నరేంద్రమండలి ప్రతినిధిగా నరేంద్రనూ, ఇదే రకంగా మరికొన్ని పాత్రలనూ సృష్టించారు.

రచయిత చెప్పినట్లు ఏకదేశం మననాటక సారస్వతంలో కొత్తమార్గాన్ని అనుసరించే సాంఘికచారిత్రకనాటకం. (సోదరులు సుంకర, వాసిరెడ్డి రచించిన ఐక్యత ఏకాంక నాటిక మినహాయించితే) అయితే రచయిత ఆశించిన ఫలితం ఈ నాటకంద్వారా సమకూడుతుందేమో ఆలోచించాల్సియుంది.

మొదటి విషయం: ఇటువంటి వ్యంగ్య రచనలలో గుర్తుంచుకోవలసింది మనం పోల్చే వస్తువు, పోల్చబడే వస్తువుతో సామ్యం కలిగి ఉందో లేదో ఆలోచించాలి. ఈ నాట

అనర్ధదాయకంఅనేభావంఅభ్యుదయకరమైనది. కాని గడ్డాలువచ్చిన బిడ్డలున్నా తండ్రులుకూడా అవిభక్త కుటుంబంలోనే, ఇంటికి పెద్ద అయిన వాడిఅదుపుఆజ్ఞల్లోనే ఉండాలనటం సనాతన అభ్యుదయవిరోధకత్వాన్ని బోధించటమే అవుతుంది, ఫ్యూడల్ సమాజపు ఆచార వ్యవహారాలు ఇంకా ఉండాలని కోరటమౌతుంది. భూస్వామ్య విధానపు బావిస భావాలను కథా వస్తువుగా ఎంచుకుని ఐక్యభారతం కావాలనే స్వతంత్రభావంధ్వనించేట్లు చేయపూనుకోవటం వల్లరచయితఆశయం నెరవేరదనుకుంటాను.

రెండో విషయం: మూడోవాడు (బ్రిటిష సామ్రాజ్యవాదం) ఉన్నంతకాలం మనిద్దర మధ్యా (హిందూ — ముస్లింల మధ్య) వైషమ్యాలు పెంపొందేటట్టు చేస్తాడు అనేసత్యాన్ని శర్మగారుఈనాటకంలో బోధించాలనుకున్నారు. ఏదో ఒక ప్రత్యేక ఘటనను చిత్రించటం ద్వారా, అందులో మూడోవాడి పాత్రను చక్కగా బట్టబయలు చేయటానికి వీలుగా ఉండేది. కాని 300 సంవత్సరాల చరిత్రనూ ఒక కుటుంబ జీవితంలోకి కుదించాలని చేసిన ప్రయత్నం నాటకరంగానికి అనువుగాలేదు, 1 వ అంకం అనంతరం 20 ఏళ్ళు గడిచినట్లు చూపాల్సివస్తుంది ఇది స్టేజీకివిరుద్ధమైనపద్ధతి.

మూడోవిషయం: ఒక భౌతిక పరిస్థితిని నాటకంలోని కథావస్తువుద్వారా ధ్వనింపజేయాలనుకున్నప్పుడు తిరిగి అవే భౌతిక పరిస్థితులు నాటకంలో తీసుకురారాదు. కాని 3 వ అంకం 3 వ రంగంలో రచయిత ఈపనినే జేశారు. చిన్నా,శ్యాంప్రసాదులు అన్నదమ్ముల బిడ్డలుగా కొట్టుకుంటారు. అదే హిందూ ముస్లిం కలహం అని ధ్వనింపజేయాలని రచయిత ఆశయం. కాని తిరిగి హిందూ - ముస్లింకొట్లాటలలో చెరొక పక్షం చేరినట్లుగా భౌతిక పరిస్థితులను చిత్రించటం సరికాదు.

పై ప్రధాన లోపాలున్నా శర్మగారు దేశ విభజనకూ, మతకలహాలకూ, ప్రధానకారణం బ్రిటిష సామ్రాజ్యవాదం అనే సత్యాన్ని, తమ నాటకం ద్వారా తెలియజేయడానికి పూనుకోవడం ముదావహం. నాటకంలోని ఆఖరిరంగం, మతకలహాల ప్రభావం రెండుగా చేస్తున్న హిందూ - ముస్లింలను ఐక్యం కావటానికి ఉత్సాహమిస్తుంది. ఇకముందు పైన వివరించినటువంటి లోపాలు లేకుండా తమ పమనైన కలంతో తెలుగు నాటకరంగానికి

సంక్రాంతి : యువకుల కర్తవ్యం

ఆంధ్ర ప్రజాజీవితంలో సాంఘిక మార్పులు తీసుకురావటానికి మనం యువజన సంఘాల ద్వారా పనిచేస్తున్నాం దుర్వ్యసనాలతో కాలం గడుపుతున్న పండుగదినాలను ఆనందంతో వెళ్ళబుచ్చేటట్లు మార్పుచేశాయి మన యువజన సంఘాలు. అందులో సంక్రాంతికి చాలా ప్రాధాన్యం ఉంది. ఇప్పటికి 4 సంవత్సరాల నుంచీ సంక్రాంతికి కోడిపందాలు, జూదాలు మొదలైన దుర్వ్యసనాల నరికట్టుతూ, ఆరోజులలో ఆటల పోటీలతో, ఎడ్లపోటీలతో, వైజ్ఞానిక వేషాలతో నూతన సాంప్రదాయం ప్రవేశపెట్టాం. ఫలితంగా చాలా ప్రదేశాలలో కోడిపందాల దిబ్బలు 'ఆటల స్థలాలు'గా మారిపోయాయి. ఈ సంవత్సరం ఆ ఉత్తమ సాంప్రదాయాన్ని ఆంధ్రదేశమంతటా పెద్దయెత్తున ముందుకు తీసుకుపోవాలి. ఇందుకు స్థానిక సంఘాలన్నీ ఇప్పటినుంచీ పూనుకోవాలని కోరుతున్నాం.

న్యాయం

మన సంఘంలో త్రిశంకుస్వర్గంలాగ ఉంటున్న మధ్యతతరగతి జీవితాన్ని చిత్రించటానికి ప్రయత్నించారిందులో. రచయితతో పలుకులో చెప్పినట్లు మధ్యతరగతి వ్యక్తిదుర్భ్యమైన దనికునివలె జీవించాలనిఆశపడతాడు తాను రేపోమాపో కలవక తప్పని కాయకష్ట చేసే వారితో కలవటమంటే అతనికి పరమ సహ్యం. ఈ సంఘర్షణలో మధ్యతరగతి కుటుంబాలనుభవించే దుర్భర జీవితంలో ఒక భాగంతీసుకుని శర్మగారీ'న్యాయం' రచించారు.

రామారావుఅనే మధ్యతరగతి కుటుంబీకుడు జబ్బులోవున్న తనభార్యను సరిగ్గాచూడకుండా సరోజఅనే ఒక ధనవంతురాలి మెప్పుపొందటముకోసం, ఆమెచేతి యంత్రంగా ఉపయోగపడతాడు చివరకుఆమె తనను రెండవభార్యాగా స్వీకరించమన్నా కాదనలేని స్థితికివస్తాడు. కాని భార్యబాధ, బావమరిదిబోధ,సంఘంక్రోధం అతనిలో మార్పుతెస్తాయి. తనస్థానం, ధనంకోసం ఆశించి సరోజలాంటి ధనవంతురాలి చరణదారత్వానికి పూనుకోవటం కాదని గుర్తించి ఎప్పటిలాగే భార్యతో సుఖంగా వుంటాడు. క్లుప్తంగా చెప్పాలంటే ఇదీకథ. ధనంమీద మమతకొద్దీ తప్పుదారులు పట్టేవారిది చక్కని గుణపాఠం చెబుతుంది.

Printed and Edited by
S. V. NARASAIAH
at Prajasakti Press, Bezwada
Published by
K. Advita Parabrahma Sastri, B.A.
from Navayuga office.